


# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



FIRST TELUGU MULTIMEDIA E-PAPER


**Voice of the leader**

ఓటర్ లిస్ట్ అక్రమాలపై శ్రేణులు నిరంతరం పోరాడాలి. వైసీపీకి ఓటమి భయంతోనే అక్రమంగా ఓట్ల తొలగింపు చర్యలకు పాల్పడుతుంది. దొంగ ఓట్ల నమోదు, టీడీపీ అనుకూల ఓట్ల తొలగింపు అంశాలను సీరియస్‌గా తీసుకోవాలి. ఓటర్ల జాబితాలో ఎవరైనా ఉద్దేశపూర్వకంగా తప్పులు చేస్తే వదిలేది లేదు. - నారా చంద్రబాబునాయుడు

# జగన్ హామీల అమలు నిగ్గుతేల్చిన తెలుగుదేశం పార్టీ

- పాదయాత్ర హామీల్లో అమలుకానివి 90శాతం- మేనిఫెస్టో వైఫల్యాలు 75 శాతం
- నవరత్నాల 40 హామీల్లో చెప్పిన మేరకు చేయనివి 39
- హామీల అమలుపై 'వాస్తవపత్రం' విడుదల చేసిన అచ్చెన్నాయుడు
- 99 శాతం హామీలు అమలు చేశామంటున్న జగన్ చర్చకు రావాలని సవాల్

10,11





## అధికారంలోకి వచ్చాక విద్యార్థులకు
# ఉచిత బస్సు ప్రయాణం!

- కేజీ టు పీజీ విద్యావ్యవస్థలో సమూల ప్రక్షాళన
- యూనివర్సిటీలను పునరావాస కేంద్రాలుగా మార్చిన జగన్
- రాష్ట్రాన్ని కాపాడుకోవడానికి యువత ముందుకు రావాలి
- యువతతో ముఖాముఖిలో యువనేత నారా లోకేష్

4



## ఓటర్ లిస్ట్‌ల్లో అక్రమాలపై
# నిరంతర పోరాటం

- వైసీపీకి ఓటమి భయంతోనే అక్రమంగా ఓట్ల తొలగింపు
- టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు
- ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమంపై నేతలతో చంద్రబాబునాయుడు సమీక్ష

8



## జగన్ మళ్లీ వస్తే
# రాష్ట్రం మిగలదు

- రాష్ట్రం గెలవాలంటే వైసీపీని చిత్తు చిత్తుగా ఓడించాలి
- పార్టీలు శాశ్వతం కాదు.. రాష్ట్రం శాశ్వతం
- భూ కబ్జాలకు అడ్డాగా రాష్ట్రం
- జగన్ అబద్ధాలు కూడా సుందరంగా చెబుతాడు
- టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు
- టీడీపీలో చేరిన మాజీ ఎమ్మెల్యే ఎస్‌సివి నాయుడు

7

| యువగళం జైత్రయాత్ర | ఇప్పటి వరకు నడిచిన దూరం: 1853 కి.మీ. | 29-6-2023 నడిచిన దూరం: 17.8 కి.మీ. |
|---|---|---|

# గూడూరు నియడజకవర్గంలో ఉత్సాహంగా యువగళం



- ◆ యువనేత ఎదుట సమస్యల వెల్లువ... నేనున్నానని భరోసా
- ◆ నేడు సర్వేపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలోకి పాదయాత్ర

గూడూరు:యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర గూడూరు అసెంబ్లీ నియజకవర్గంలో ఉత్సాహంగా సాగింది. 141వ రోజు యువనేత పాదయాత్రకు అడుగడుగునా మహిళలు నీరాజనాలు పడుతూ ఆత్మీయ స్వాగతం పలికారు. దారిపొడవునా గ్రామాల్లో యువనేత కోసం ఎదురు చూస్తూ తాము ఎదుర్కొంటున్న సమస్యలను లోకేష్ కు విన్నవించారు. సమస్యలను ఓపిగ్గా వింటున్న యువనేత మరో ఏడాదిలో రాబోయే చంద్రన్న ప్రభుత్వం అందరి సమస్యలను పరిష్కరిస్తుందని భరోసా ఇస్తూ ముందుకు సాగారు. తమ భూములను వైసిపి నేతలను ఆక్రమించారంటూ బల్లవోలు దళితులు లోకేష్‌కు మొరపెట్టుకున్నారు. గూడూరు నియోజకవర్గం కాకువారిపాలెం క్యాంప్ సైట్ నుంచి ప్రారంభమైన యువగళం పాదయాత్ర... బల్లవోలు కొత్తపాలెం క్రాస్, చింతవరం, మొగలి కొత్తపాలెం, అల్లీపురం, ఏరూరు, మోమిడి మీదుగా వరగలి విడిది కేంద్రానికి చేరుకుంది. యువనేత లోకేష్ 141వరోజు 17.8కి.మీ. పాదయాత్ర చేశారు. ఇప్పటివరకు యువగళం పాదయాత్ర 1853కి.మీ. పూర్తయింది. యువగళం పాదయాత్ర శుక్రవారం కృష్ణపట్నం పోర్టు దక్షిణం గేటు వద్ద సర్వేపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలోకి ప్రవేశించిచనుంది.

### జగన్ రెడ్డి ధనదాహం... ప్రకృతి వనరుల విధ్వంసం!

గూడూరు నియోజకవర్గంలో అక్రమ సిలికా తవ్వకాలను పరిశీలించిన లోకేష్ సెల్ఫీ దిగుతూ ఆసక్తిమైన వ్యాఖ్యలుచేశారు. ఇది గూడూరు నియోజకవర్గం బల్లవోలు సమీపంలో వైసిపి దొంగల అక్రమ సిలికా శాండ్ తవ్వకాల దృశ్యం. సోనకాల్వలు నాశనం చేసి అక్రమ మైనింగ్ చేస్తూ జగన్ అండ్ కో రూ.5వేల కోట్ల దోపిడీకి తెరలేపింది. పేదల నోటికాడ కూడు లాగేసినా,పర్యావరణ విధ్వంసం జరిగినా డోన్ట్ కేర్... తాడేపల్లి ప్యాలెస్ ఖజానా నిండటమే జగన్‌రెడ్డి ఏకైక టార్గెట్ అని వ్యాఖ్యానించారు.

### అందుకే రైతుబాంధవుడు చంద్రన్న!

పాదయాత్ర దారిలో స్ప్రింకర్ల ద్వారా పండిస్తున్న వేరుశెనగ పంటను పరిశీలించిన లోకేష్ సెల్ఫీ దిగుతూ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. ఎడారి నేలల్లో సైతం బంగారు పంటలు పండించే నేర్పు ఆంధ్రప్రదేశ్‌లోని అన్నదాతలకు మాత్రమే సొంతం. గూడూరు నియోజకవర్గం బల్లవోలు సమీపాన సముద్ర తీర ప్రాంత భూములకు ఎటువంటి సాగునీటి సౌకర్యం అందుబాటులో లేదు.గత టిడిపి ప్రభుత్వ హయాంలో విజనరీ లీడర్ చంద్రబాబుగారి చొరవతో ఇక్కడి రైతులు డ్రిప్ స్ప్రింక్లర్లు ఏర్పాటుచేసుకొని వేరుశనగ పంట పండిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మైక్రో ఇరిగేషన్‌కు 1250 కోట్లు ఖర్చుపెట్టిన రైతు బాంధవుడు చంద్రన్న అంటూ లోకేష్ వ్యాఖ్యానించారు.

## యువనేత ఎదుట వ్యక్తమైన సమస్యలు

### ఇళ్ల బిల్లులు నిలిపేశారు

టీడీపీ పాలనలో నాకు ప్రభుత్వ ఇల్లు మంజూ రైంది. ఇంటి నిర్మాణం సగం వరకు చేశాను. ఎన్నికల కోడ్ వచ్చి ప్రభుత్వం మారింది. ఇంటి బిల్లులు పెండింగ్ ఉన్నాయి. బిల్లులు కోసం ప్రభుత్వ కార్యాలయాలకు వెళితే మీరు టీడీపీ పాలనలో ఇల్లు మొదలుపెట్టారు మీకు బిల్లులు రావు అని చెబుతున్నారు. ఇంటిని సొంత డబ్బుల తో పూర్తిచేసుకునే స్తోమతలేదు. దిక్కులేని పరి స్థితుల్లో తెలిసిన వారి ఇంట్లో అద్దెకు ఉంటున్నాం. ఎమ్మెల్యేని మా బిల్లులు గురించి అడుగుదామంటే కంటికి కనిపించడం లేదు.

-సుబ్బన్న, బల్లవోలు.

### ముళ్లపొదల్లోనే మా బతుకులు

మాది చింతవరం ఎస్.టి కాలనీ. ఎవరైనా ఆగి ఆరాగా చూస్తే తప్ప మేము ఉన్నామని తెలీదు. మేము నివాసం ఉండే ప్రాంతంలో రోడ్డు లేదు, వీధి లైట్లు లేవు, నీటి కుళాయి కనెక్షన్ లేదు. ఓ రైస్ మిల్లు వాళ్ళు మాకు ట్యాప్ ద్వారా రెండు రోజులకు ఒకసారి పావుగంట సేపు నీరు ఇస్తారు. మేము 10కుటుంబాలు నివాసం వుంటున్నాం. ఒక్కో కుటుంబానికి 2 బిందెల నీరు మాత్రమే వస్తుంది. మిగిలిన సమయంలో నీళ్లు కావాలంటే 3కిలోమీటర్లు దూరం వెళ్లి తెచ్చుకోవాలి. రాత్రి పూట బిక్కు బిక్కుమంటూ బతుకుతున్నాం.

- సురేష్,చింతవరం ఎస్.టి కాలనీ.

### వైసీపీ నాయకులు బెదిరించి భూమి లాక్కున్నారు

2001లో అప్పటి ప్రభుత్వం మా భూములకు డీకేటీ పట్టాలు మంజూరు చేసింది. అప్పటి నుండి నా రెండెకరాల భూమిలో వేరుశనగ పంటను సాగుచేసుకుంటూ జీవనం సాగిస్తున్నాం. 2019 వరకు మమ్మల్ని ఎవరూ ఇబ్బందిపెట్టలేదు. 2019లో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లోనే వైసీపీ నేతల నుండి మాకు బెదిరింపులు రావడం ప్రారంభమైంది. నా భూమితో పాటు మరో 100మందికి చెందిన భూములను వైసీపీ నేతలు బెదిరించి లాక్కున్నారు. ప్రొక్లెయినర్లతో అనుమతులు లేకుండానే సిలికా తవ్వి కోట్లు సంపాదిస్తున్నారు.భూములు ఇవ్వం అన్నందుకు మాపై దాడికి దిగారు. తప్పని పరిస్థితుల్లో మా భూములను వదులుకోవాల్సి వచ్చింది. అధికారులకు మా సమస్య చెప్పినా ఎవరూ పట్టించుకోవడం లేదు.

- కొట్టు రాజయ్య, బల్లవోలు గ్రామం దళితుడు.


గంగపుత్రులకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి పులివెందుల పులకేశి ?

157 99% హామీల అమలు అంటే ఇదేనా?






మత్స్యకారులు

- మత్స్యకారుల పడవలకు కొత్తగా అనుమతులు మంజూరు చేస్తాం. మత్స్యకారులకు ఇచ్చే డీజిల్‌పై సబ్సిడిని, డెడికేటెడ్ పెట్రోల్ బంకులద్వారా డీజిల్ పట్టుకునేటప్పుడే చేతికి అందేట్టుగా అమలు చేస్తాం.

నేడు

నాలుగేళ్లలో కొత్తగా ఒక్క పడవ ఇవ్వలేదు... సబ్సిడీపై ఇచ్చే డీజిల్‌ను కూడా వైసీపీ నేతలు బ్లాక్‌లో అమ్ముకుంటున్నారు.

మత్స్యకారుల సంక్షేమం గాలికి... నిధులన్నీ తాడేపల్లి ప్యాలెస్‌కి

చైతన్యరథం

## అధికారంలోకి వచ్చాక...

# విద్యార్థులకు ఉచిత బస్సు ప్రయాణం!



గూడూరు: టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే విద్యార్థులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తాం. కెరియర్ కౌన్సిలింగ్ వ్యవస్థ ఏర్పాటు చేస్తామని టీడీపీ యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. గూడూరు నియోజకవర్గం కాకువారిపాలెం క్యాంప్ సైట్ వద్ద యువతతో నిర్వహించిన ముఖాముఖిలో యువనేత లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా యువనేత మాట్లాడుతూ... టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే స్వయం ఉపాధి, ప్రైవేట్, ప్రభుత్వ రంగాల ద్వారా 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. నిరుద్యోగ యువతకు రూ.3 వేల నిరుద్యోగ భృతి కల్పిస్తాం. టీడీపీ హయాంలో ప్రైవేట్ రంగంలో 6 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించింది అని వైసిపి ప్రభుత్వమే శాసన మండలి సాక్షిగా ప్రకటించింది. మరో రెండు లక్షల ఉద్యోగాలు ప్రభుత్వ, స్వయం ఉపాధి ద్వారా కల్పించాం. టీడీపీ ఐదేళ్ల పాలనలో 8 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించాం. జాతీయ విద్యా విధానం పేరుతో జగన్ స్కూల్స్ ఎత్తేస్తున్నాడు. ఎన్నికల ముందు టీచర్ పోస్టులు భర్తీ చేస్తాం అని మోసం చేసాడు. ఇప్పుడు ఏకంగా ఉన్న టీచర్ పోస్టులు తగ్గిస్తున్నాడు. కేజీ టూ పీజీ విద్య ని ప్రక్షాళన చేస్తాం.

### గంజాయి క్యాపిటల్ గా మార్చేశారు!

చంద్రబాబు హయాంలో ఏపి జాబ్ క్యాపిటల్ ఆఫ్ ఇండియాగా ఉంటే, జగన్ పాలనలో ఏపి గంజాయి క్యాపిటల్ ఆఫ్ ఇండియా మారిపోయింది. ఒక్క గంజాయికి తప్ప ఏపి మరే ఇతర పంటకు గిట్టుబాటు ధర లేదు, వైసిపి నేతలు యువతను గంజాయికి బానిసలుగా మారుస్తున్నారు. యువత కు నేను ఇస్తున్న పిలుపు సే నో టూ గంజాయి... గంజాయి వద్దు బ్రో. ఎన్నికల ముందు మేనమామ అన్న జగన్ ఎన్నికల తరువాత కంసమామ గా మారాడు. యువత లో చైతన్యం రావాలి, రాష్ట్రాన్ని కాపాడుకోవడానికి యువత ముందుకు రావాలి. జగన్ యూనివర్సిటీలను రాజకీయ పునరావాస కేంద్రాలగా మార్చేశాడు. బాబు అంటే బ్రాండ్... జగన్ అంటే జైలు. గత నాలుగేళ్లుగా ఏపి కి ఒక్క పరిశ్రమ కూడా రాలేదు. ఉన్న పరిశ్రమలను పక్క రాష్ట్రాలకు తరిమేశాడు జగన్. అమరరాజా, రిలయన్స్ లాంటి కంపెనీలను ఇతర రాష్ట్రాలకు తరిమేశాడు.

### అభివృద్ధి వికేంద్రీకరణ చేసి చూపించాం!

ఒకే రాజధాని...అభివృద్ధి వికేంద్రీకరణ టీడీపీ విధానం. రాజధాని అమరావతి లో ఏర్పాటు చేసి మిగిలిన జిల్లాల్లో అభివృద్ధి వికేంద్రకరణ చేసి చూపించాం. రాయలసీమను ఆటోమొబైల్, ఎలక్ట్రానిక్స్ హబ్ గా మార్చాం. విశాఖ కి ఐటీ కంపెనీలు తీసుకొచ్చాం. నెల్లూరు జిల్లా కి 73 సంస్థలు తీసుకొచ్చాం. 32 వేల మంది యువత కి ఉద్యోగాలు కల్పించాం. ఫార్మా, రెన్యూవబుల్ ఎనర్జీ కంపెనీలు తీసుకొచ్చాం. జగన్ యువత ను చీట్ చేసాడు. 2.30 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తామని మోసం చేశారు, ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్ అని హ్యాండ్ ఇచ్చాడు, మెగా డీఎస్సీ నిర్వహిస్తానని ఒక్క టీచర్ పోస్ట్ భర్తీ చెయ్యలేదు. ప్రతి ఏడాది 6,500 కానిస్టేబుల్ పోస్టులు భర్తీ చేస్తానని మోసం చేసాడు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి ఏడాది జాబ్ నోటిఫికేషన్ ఇస్తాం. అన్ని పెండింగ్ పోస్టులు భర్తీ చేస్తాం. యూపిపిఎస్సీ తరహాలో ఏపిపిఎస్సీని బలోపేతం చేస్తాం.

### హాస్టళ్లలో మెరుగైన వసతులు కల్పిస్తాం!

సంక్షేమ హాస్టళ్ల లో మెరుగైన మౌలిక వసతులు కల్పిస్తాం. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే అవసరమైన డిగ్రీ, ఇంజినీరింగ్ కళాశాలలు ఏర్పాటు చేస్తాం. జగన్ ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని భ్రష్టు పట్టించింది. వసతి దీవెన, విద్యా దీవెన వలన తల్లిదండ్రులు ఒత్తిడికి లోనవుతున్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన పాత ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని అమలు చేస్తాం. కాలేజీలకు నేరుగా ఫీజు చెల్లిస్తాం. పీజీ ఫీజు రీయింబర్స్మెంట్, విదేశీ విద్య పథకం కూడా ఎత్తేసింది. పీజీ ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని రద్దు చేస్తూ జగన్ తెచ్చిన జీఓ.77 ని టీడీపీ ప్రభుత్వం వచ్చిన మొదటి వంద రోజుల్లోనే రద్దు చేస్తాం. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు సింగిల్ సెటిల్మెంట్ చేసి విద్యార్థులకు సర్టిఫికేట్లు ఇప్పిస్తాం. ఫిజియథెరపీ కోర్సు కి కూడా సరైన గుర్తింపు ఇస్తాం. జగన్ ప్రభుత్వం అశాస్త్రీయంగా జిల్లాల విభజన చేసింది. టీడీపీ అధికారంలోకి వచ్చిన గూడూరు నియోజక వర్గాన్ని నెల్లూరు లో కలుపుతాం.

### గూడూరు ఇంఛార్జ్ సునీల్ మాట్లాడుతూ...

టీడీపీ హయాంలో అనేక పరిశ్రమలు తీసుకొచ్చి ఉద్యోగాలు కల్పించాం. నిరుద్యోగ భృతి ఇచ్చాం. జగన్ ప్రభుత్వం వచ్చిన వెంటనే నిరుద్యోగ భృతి రద్దు చేశారు. జగన్ యువత కడుపు కొట్టాడు. జగన్ పాలనలో ఒక్క పరిశ్రమ రాలేదు. యువత ఇతర ప్రాంతాలకు వలస వెళ్తున్నారు.

### నిరుద్యోగ యువతను మోసం చేశారు!

జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని జగన్ ప్రభుత్వం మోసం చేసింది. సంక్షేమ హాస్టళ్ల లో సౌకర్యాలు లేక విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నాం. అవసరమైనన్ని ప్రభుత్వ ఇంజనీరింగ్, డిగ్రీ కళాశాలలు లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. మెగా డీఎస్సీ నిర్వహిస్తానని జగన్ మోసం చేశాడు. రాష్ట్రంలో ఉద్యోగాలు లేక ఇతర రాష్ట్రాలకు వెళ్లి ఉద్యోగాలు చేసుకుంటున్నాం. గూడూరు ని నెల్లూరు జిల్లాలో కలపాలి. ఫిజియథెరపీ కోర్సుకు ప్రభుత్వం నుండి సరైన గుర్తింపు ఉండటం లేదు. జగన్ ప్రభుత్వం పీజీ ఫీజు రీయింబర్స్మెంట్, విదేశీ విద్య పథకాన్ని నిలిపేశారు. విద్యా దీవెన, వసతి దీవెన డబ్బులు రాక అనేక ఇబ్బందులు పడుతున్నాం. ఫీజు కడితే కానీ సర్టిఫికేట్లు ఇవ్వం అని కాలేజ్ యాజమాన్యాలు అంటున్నాయి.













### అధికారంలోకి వచ్చిన వెంటనే

# అక్రమ సిలికా తవ్వకాలకు అడ్డుకట్ట వేస్తాం



గూడూరు నియోజకవర్గం బల్లవోలు గ్రామస్తులు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. మా గ్రామంలో ప్రభుత్వ భూములు అత్యధికంగా ఉన్నాయి, వాటిలో సిలికా ఖనిజం అధికంగా ఉంది. గ్రామంలోని పేదలకు ప్రభుత్వం డీకేటీ పట్టాలను పంపిణీ చేసింది. కొంతమంది రైతులు పట్టాలు లేకుండానే ప్రభుత్వ భూమిని సాగుచేసుకుంటున్నారు. చిల్లకూరు, కోట మండలాల్లో తీర ప్రాంత గ్రామాల్లో సిలికాను తవ్వుకునేందుకు 84మందికి ప్రభుత్వం లీజులకు అనుమతులు మంజూరు చేసింది. జగన్మోహన్‌రెడ్డి సీఎం అయినప్పటి నుండి సిలికా లీజుదారులను ఇబ్బందులు పెడుతున్నారు. సిలికా వ్యాపారాన్ని పంచాయతీ తీర్మానం లేకుండా శేఖర్‌రెడ్డి అనే వ్యాపారికి అప్పజెప్పారు. వామన ఎంటర్‌ప్రైజెస్ ద్వారా ఈ వ్యక్తి దళిత లీజుదారులను ఇబ్బందులకు గురిచేస్తున్నాడు. పేద రైతులు భూములు ఇవ్వాలని ఒత్తిడి చేసి బెదిరిస్తున్నారు. వేరుశనగ పంట సాగుచేసుకుంటున్న భూములను శేఖర్‌రెడ్డి బెదిరించి లాక్కుంటున్నాడు. నిలదీసిన 33మంది రైతులపై అక్రమ కేసులు పెట్టారు. నిబంధనలకు మించి సిలికాను తవ్వడంవల్ల పంటలకు నీరు దొరికే పరిస్థితి లేకుండా పోయింది. తాగు నీరు కూడా దొరకడం లేదు. మీరు అధికారంలోకి వచ్చాక అక్రమ సిలికా వ్యాపారులపై కఠినచర్యలు తీసుకోవాలి.

నారా లోకేష్ స్పందిస్తూ...

నెల్లూరు జిల్లాలోని కోట, చిల్లకూరు మండలాల్లో జగన్ అండ్ కో అక్రమ సిలికా విక్రయాల ద్వారా ఇప్పటి వరకు రూ.5వేల కోట్లు దోచుకుంది. దశాబ్దాలుగా సిలికా మైనింగ్ చేస్తున్న 84 మందిని బెదిరించి సిలికా భూములు లాగేసుకున్నారు. ఎటువంటి బిల్లులు లేకుండా పెద్దఎత్తున సిలికాను చెన్నయ్ తరలిస్తూ వైసిపి నేతలు దోపిడీకి పాల్పడుతున్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే వాస్తవ లీజుదారులకు న్యాయం చేస్తాం. అక్రమ సిలికా తవ్వకాలకు అడ్డుకట్ట వేస్తాం, రైతుల సాగుభూమికి ఎటువంటి ఇబ్బంది లేకుండా చర్యలు చేపడతాం.

## తిక్కవరం గ్రామస్తులు

గూడూరు నియోజకవర్గం తిక్కవరం పంచాయితీ కలవకొండ గ్రామస్తులు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. మా గ్రామంలోని వైసిపి నాయకులు ఎస్సీ, ఎస్టీ, బీసీలకు చెందిన భూములను కబ్జా చేశారు. ఉపాధిహామీ పథకాన్ని అడ్డుపెట్టుకుని పేదల భూముల్లో అనుమతి లేకుండా అక్రమంగా గ్రావెల్, మట్టి తవ్వుతున్నారు. గ్రావెల్ దోపిడీని నిలదీసిన వాళ్లపై దాడులు,దౌర్జన్యం చేస్తున్నారు. గ్రామంలోని ఏడుగురు నాయకులు 30ఎకరాలను దోచుకున్నారు. సర్వే నంబర్ 43(పి)పై సమగ్ర విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలి.భూములు దోచుకున్నవారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.

నారా లోకేష్ స్పందిస్తూ...

జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో తొలిసారిగా దళితుల భూమి విస్తీర్ణం తగ్గిపోయినట్లు గణాంకాలు చెబుతున్నాయి. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దళితులకు చెందిన 12 వేల ఎకరాల ఎసైన్డ్ భూములను అక్రమంగా లాగేసుకున్నారు. టిడిపి అధికారంలోకి వచ్చాక దళితుల నుంచి వైసిపినేతలు లాకున్న భూములను స్వాధీనం చేసుకుని, దళితులకే అప్పగిస్తాం. దళితుల భూముల్లో అక్రమమైనింగ్ చేస్తున్న వారిపై ఉక్కుపాదం మోపుతాం.

## పొన్నవోలు గ్రామస్తులు

గూడూరు అసెంబ్లీ నియోజకవర్గం పొన్నవోలు గ్రామస్తులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. మా గ్రామంలో నీటి సమస్య అత్యధికంగా ఉంది, శాశ్వత వాటర్ పైపు లైను లేదు.మా గ్రామానికి 4కిలోమీటర్ల దూరంలో పైపు లైను ఉంది, ఈ లైను నుండి సక్రమంగా నీరు రావడం లేదు.వేసవికాలంలో నీటి కొరత వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం.మా గ్రామానికి శ్మశానం లేదు.టీడీపీ పాలనలో మా గ్రామంలో సీసీ రోడ్లు వేశారు, వైసీపీ పాలనలో ఒక్క రోడ్డు కూడా వేయలేదు.మీరు అధికారంలోకి వచ్చాక మా గ్రామ సమస్యను పరిష్కరించాలి.

నారా లోకేష్ స్పందిస్తూ...

ప్రజలకు గుక్కెడు తాగునీరు అందించలేని అసమర్థుడు ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావడం రాష్ట్ర ప్రజల దౌర్భాగ్యం.తాగునీటి కోసం కిలోమీటర్ల మేర పేదవాళ్లు ఇబ్బందులు పడుతున్నా స్థానిక నేతలకు చీమకుట్టినట్లు కూడా లేదు. టిడిపి ప్రభుత్వ హయాంలో గ్రామీణ ప్రాంతాల్లో 25వేల కిలోమీటర్ల సీసీ రోడ్లు నిర్మించాం, 30లక్షల ఎల్.ఈ.డీ వీధి దీపాలు నిర్మించాంటిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వాటర్ గ్రిడ్ ఏర్పాటుచేసి, ఇంటింటికీ తాగునీటి కుళాయి అందజేస్తాం. గ్రామపంచాయితీలకు ఆర్థిక పరిపుష్టి కల్పించి,గ్రామాల్లో మౌలిక సౌకర్యాలు కల్పిస్తాం.

## మోమిడి గ్రామస్తులు

గూడూరు నియోజకవర్గం మోమిడి గ్రామస్తులు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు.మా గ్రామంలోని సర్వే నంబర్ 451లో భూములను ఎస్సీ, ఎస్టీ, బీసీలు 70ఏళ్లుగా సాగుచేసుకుంటున్నాం.ఈ సర్వే నంబర్ ను ఆనుకుని 7కిలోమీటర్ల మేర సోన ద్వారా350 ఎకరాల భూమికి సాగునీరు అందుతోంది.సర్వే నంబర్ 451లోనే గిరిజనుల శ్మశానం కూడా ఉంది.ఈ భూమికి డీకేటీ పట్టాలు కూడా ఉన్నాయి, ఈ భూములు రెవెన్యూ రికార్డుల్లో కూడా నమోదయ్యాయి.కానీ ఈ భూములను కాజేయడానికి కేపీఆర్ మైన్స్ అండ్ మినరల్స్ వారు మమ్మల్ని బెదిరిస్తున్నారు.మైనింగ్ యజమానులతో స్థానిక వైసీపీ నాయకులు కుమ్మక్కై రైతులకు అన్యాయం చేస్తున్నారు.అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఫలితం లేకుండాపోతోంది.మీరు అధికారంలోకి వచ్చాక మాకు న్యాయం చేయాలి.

నారా లోకేష్ స్పందిస్తూ...

జగన్మోహన్‌రెడ్డి పాలనలో రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ చట్టాలకు విలువలేకుండా పోయింది. పేదల భూములను అడ్డగోలుగా ఆక్రమించు కోవడం నిత్య కృత్యంగా మారింది. దీర్ఘకాలంగా ఎస్సీ, ఎస్టీ, బిసిలు సాగుచేసుకుంటున్న భూములను ఆక్రమంగా కబ్జా చేయాలని చూడటం దారుణం.టిడిపి అధికారంలోకి వచ్చాక సర్వే నంబర్ 451లోని భూములను పేదలకే దక్కేలా చూస్తాంపేదల భూములు లాక్కోవాలని చూస్తున్నవారిపై కఠిన చర్యలు తీసుకుంటాం.

## ఏరూరు గ్రామ దళితులు

గూడూరు నియోజకవర్గం ఏరూరు గ్రామ దళితులు యువనేత లోకేష్‌ను కలిసి తాము ఎదుర్కొంటున్న సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. మా గ్రామంలో 200ఎస్సీ,100ఎస్టీ కుటుంబాలు నివసిస్తున్నాయి. వీరంతా ఎకరం, అరఎకరం సన్నకారులు, గ్రామంలో మొత్తం 250ఎకరాల భూమి వీళ్లకు ఉంది. ఈ భూములకు నేటికీ ప్రభుత్వం పట్టాలు మంజూరు చేయలేదు. పట్టాలు లేని కారణంగా గ్రామంలో కొంత మంది మమ్మల్ని భయపెట్టి మా భూములు ఆక్రమించుకుంటున్నారు. మీరు అధికారంలోకి వచ్చాక మా భూములకు పట్టాలు మంజూరు చేయాలి.

నారా లోకేష్ స్పందిస్తూ...

వైసీపీ ఎమ్మెల్యేలు, నాయకులు వేలాది ఎకరాలు పేదల నుండి దోచుకోవడమే పనిగా పెట్టుకున్నారు. టిడిపి హయాంలో భూమికొనుగోలు పథకం ఎస్సీ, ఎస్టీ పేదలకు భూములను అందజేస్తే, వైసిపి నేతలు వారి భూములను లాక్కోవడం దారుణం. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఎస్సీ, ఎస్టీల భూములకు రక్షణ కల్పిస్తాం. వాస్తవ భూ అనుభవదారులను గుర్తించి పట్టాలు మంజూరు చేస్తాం.





చైతన్యరథం

# మార్పు కోసం యువగళం




















# జగన్ మళ్లీ వస్తే రాష్ట్రం మిగలదు

- రాష్ట్రం గెలవాలంటే వైసీపీని చిత్తు చిత్తుగా ఓడించాలి
- పార్టీలు శాశ్వతం కాదు.. రాష్ట్రం శాశ్వతం
- భూ కబ్జాలకు అడ్డాగా రాష్ట్రం
- జగన్ అబద్ధాలు కూడా సుందరంగా చెబుతాడు
- టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు
- టీడీపీలో చేరిన మాజీ ఎమ్మెల్యే ఎస్‌సివి నాయుడు



వచ్చే ఎన్నికల్లో పొరపాటున జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ గెలిస్తే ఇక రాష్ట్రం మిగలదని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు హెచ్చరించారు. రాష్ట్రం గెలవాలంటే వచ్చే ఎన్నికల్లో వైసీపీని చిత్తు చిత్తుగా ఓడించాలని పిలుపు ఇచ్చారు. శ్రీకాళహస్తి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఎస్‌సివి నాయుడు గురువారం చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో చంద్రబాబుమాట్లాడుతూ 6 నియోజకవర్గాలలో ఉన్న తన అనుచరులతో పార్టీలో చేరిన ఎస్‌సివి నాయుడును పార్టీలోకి ఆహ్వానిస్తున్నానన్నారు. వచ్చేఎన్నికల్లో రాష్ట్రం గెలవాలి. వ్యక్తులు, పార్టీలు శాశ్వతం కాదు. రాష్ట్రం శాశ్వతం. జగన్ లాంటి సైకో పోవాలి. కన్నార్పకుండా అబద్దాలు చెప్పగలిగిన నేత జగన్. నాడు హైదరాబాద్ అభివృద్ధి చేసింది తెలుగు జాతి కోసం.అయితే ఇప్పుడు ఏపీలో పరిస్థితి మాత్రం అందుకు భిన్నంగాఉంది. రాష్ట్రంలో ప్రజలకే కాదు... వైసీపీ నేతలకు కూడా కంటి మీద కునుకులేదు. జగన్ ఎంత పక్కాగా అబద్దాలు చెపుతాడో విద్యారంగాన్ని చూస్తే తెలుస్తుంది. రాష్ట్రంలో విద్యాప్రమాణాలు పూర్తిగా పడిపోయాయి. అందుకే రాష్ట్రం నుంచి 90 వేల మంది ఎంసెట్ రాయడానికి తెలంగాణ వెళ్లారు. ఉమ్మడి రాష్ట్రంలో విద్యాసంస్థలు తెచ్చింది మనమే. మళ్లీ అటువంటి సంస్థలు ఏపీలో ఉండాలని 2014 తరువాత ఐఐటీ, ఐఐఐటీ, సెంట్రల్ యూనివర్సిటీ, ఎన్‌ఐటి, ట్రైబల్ యూనివర్సిటీ తెచ్చాం. రాష్ట్రంలో విద్యా వ్యవస్థ బలోపేతం కావాలని ఎస్‌ఆర్‌ఎం, విట్, ఎక్స్‌ఎల్‌ఆర్‌ఐ వంటి సంస్థలు తీసుకువచ్చాం. అయితే ఇప్పుడు ఆ విట్ కాలేజ్‌కి వెళ్లడానికి కనీసం దారి కూడా వెయ్యలేదు. నాడు రూ.364 కోట్లు ఖర్చు చేసి 5 వేల మందిని విదేశీ విద్యకు పంపాం.ఇప్పుడు జాబ్ క్యాలండర్ లేదు...ఉద్యోగాలు లేవని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ కాలేజీలు, ప్రైవేటు కాలేజీలు, ఎయిడెడ్ కాలేజీలు, ట్రస్ట్ కాలేజ్ లు అన్నీ నాశనం చేశారన్నారు. సత్య నాదెళ్ల.. హైదరాబాద్ లో మనం తెచ్చిన మైక్రోసాఫ్ట్‌లో పనిచేశారు కాబట్టి... ఇప్పుడు దానికి సీఈవో అయ్యారు. నాలెడ్జ్ అనేది కేవలం ఇంగ్లీష్ తోనే రాదు. చదువుతో, నాలెడ్జ్‌తో వస్తుంది. తెలుగులో చదివిన సత్య నాదెళ్ల, తమిళంలో చదివిన సుందర్ పిచాయ్ ఉన్నత స్థానానికి వెళ్లారు.

## విచ్చలవిడిగా భూ కబ్జాలు

వైసీపీ పాలనలో రాష్ట్రం భూకబ్జాలకు అడ్డాగా మారిందన్నారు. విశాఖలో లలితేష్ అనే వ్యక్తి విదేశాలకు వెళ్లిడబ్బు సంపాదించుకుని రాజశేఖర్‌రెడ్డి సిఎంగా ఉన్నప్పుడు వైజాగ్‌లో భూమికొనుక్కున్నాడు. జగన్ సీఎం అయిన తరువాత ఆ భూమి లాక్కోవాలని చూశారు. అతను అడ్డుపడితే దానిపై లిటిగేషన్‌లు పెట్టారు. దీంతో లలితేష్ కోర్టుకు వెళ్లి తన సొంత భూమిని కాపాడుకోవడానికి కష్టపడ్డాడు. రెండో కేస్‌లో... ట్రస్ట్ భూములు కాపాడు కోవడానికి కుదరవల్లి శ్రీనివాసరావు అనే ఎన్నారై ప్రయత్నం చేశాడు. ఈ దుర్మార్గులు ఆ భూమి కోసం శ్రీనివాసరావు పిల్లలను కిడ్నాప్‌చేశారు. తెలంగాణ పోలీసుల ద్వారా వారు బయటపడ్డారు...తనని సైతం కిడ్నాప్ చేసే ప్రయత్నం చేశారు. దీంతో అయన అమెరికా వెళ్లిపోయాడు.... అక్కడి పోలీసులకు ఫిర్యాదు చేసుకున్నాడు. ఇది రాష్ట్రంలో పరిస్థితి అని చంద్రబాబు అన్నారు.

మొన్న రేపల్లెలో తన అక్కను వేధించిన వారిని ప్రశ్నించినందుకు చదువుకునే కుర్రాడిని సజీవ దహనం చేశారు. ఎవరికి రక్షణ ఉంది...ఏమై పోతుంది ఈ రాష్ట్రం. ఇంత జరుగుతుంటే ఈ సీఎం పట్టించుకున్నాడా....ఒక్క మీటింగ్ పెట్టాడా...లేని చట్టం పేరు చెప్పి దిశ చట్టం ప్రకారం శిక్ష వేస్తున్నా అని మాట్లాడుతున్నాడు. అనంతపురంలో వంశీ అనే వ్యక్తి తన భూమిని కాపాడుకోలేక...చివరికి ఆత్మహత్యకు పాల్పడ్డారు. వైసీపీ వారి వేధింపులు తట్టుకోలేక, ఆస్తిని కాపాడుకోలేక అతను ఆత్మహత్య చేసుకుని చనిపోయాడు.

## వచ్చిన పెట్టుబడులు తరిమేస్తున్నారు

లులు గ్రూపుతో మాట్లాడి విశాఖలో మంచి షాపింగ్ మాల్ కోసం ఒప్పించాను. ఎక్కడ కనపడినా...లులు గ్రూపు వారిని పెట్టుబడుల కోసం అడిగాను. వెంటపడ్డాను.. కేరళ వెళ్లి లులు గ్రూపు మాల్ చూసి మరీ వచ్చాను.. అలాంటి వారితో మాట్లాడి పెట్టుబడులకు ఒప్పించాను.. అలాంటి సంస్థను తరిమేశారు.. ఇప్పుడు వాళ్లు తమిళనాడులో, తెలంగాణలో, యూపీలో పెట్టుబడులు పెట్టారని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. అమర రాజా సంస్థను కూడా లేని కేసులు పెట్టి వేధించి పంపేశారు. వాళ్లు ఇప్పుడు వెళ్లి తెలంగాణలో పెట్టుబడులు పెట్టారు. ఒక మంచి ఉద్దేశ్యంతో పెట్టిన సంస్థను కూడా వేధించి తరిమేశారు.

## అన్నీ కాజేశారు

రాష్ట్రంలో ఒక చిన్నక్వారీ కూడా మిగల్లేదు.. అన్నీ రాయించుకున్నారు. పోర్టులు,గనులు,డిస్టలరీలు అన్నీ కాజేశారు. అయినా జగన్‌కు అసలు అవినీతి అంటేనే తెలీదంట... నమ్ముదామా అని చంద్రబాబు ప్రశ్నించారు. రాష్ట్రంలో పోలీసులు లా అండ్ ఆర్డర్ కోసం కాదు...దొంగలకు కాపలాకాయడానికే ఉన్నారన్నారు. అక్రమార్కులకు సహకరించడానికి పోలీసులు పని చేస్తున్నారన్నారు. అందుకే నేను ఈ పాలన నాలుగేళ్ల నరకం అంటున్నాను.

## పేదల సీఎం అని బొంకుతాడు

జగన్ దేశంలోనే రిచ్చెస్ట్ సీఎం..పెత్తందారులతో పోరాటం అంటాడు...పేదల సీఎం అని బొంకుతాడని చంద్రబాబు విమర్శించారు. ధనిక ముఖ్యమంత్రి జగన్.. అసలు తిండికి కూడా డబ్బులు లేవు అన్నట్లు చెపుతాడు.

రాష్ట్రంలో అన్ని పెట్టుబడులు తరిమేసి... యువత కోసమే తన ఆరాటం అంటాడు. ప్రభుత్వ ప్రైవేటు, ఎయిడెడ్, చారిటీ సంస్థలను నాశనం చేసి... దేశానికి తన విద్యావిధానం ఆదర్శం అంటాడు. 8సార్లు కరెంట్ చార్జీలు పెంచి... ప్రజలకు కర్రు కాల్చి వాత పెట్టి.... మళ్లీ నాకు అవకాశం ఇవ్వండి అంటాడు.. అకాల వర్షాలు వస్తే కనీస సాయం చేయని, పలకరించని సీఎం... తనది రైతు ప్రభుత్వం అంటాడు. ఇసుక మొత్తం దోచేసి... పేదలకు ఉపాధి లేకుండా చేసి తాను పేదల పక్షం అంటాడు. ఎంత పచ్చి అబద్ధం అంటే... నాకు మీడియా లేదు... నాకు ఎవరూ అండగా లేరు అంటాడు.... సాక్షి ఎవరిది... బ్లూ మీడియా ఎవరిది... పైగా ఎవరైనా ప్రజల తరుపున వార్తలు వేస్తే ఆమీడియాపైనా కేసులు పెడతాడు..వారి ఆస్తుల పైనా దాడులు చేస్తాడు. మహిళలను కేసులు పెట్టి వేధిస్తాడు... లేని దిశచట్టం పేరు చెపుతాడు. ధైర్యంగా రాజకీయాలు చేస్తాను అంటాడు. పరదాలు కట్టుకుని తిరుగుతాడు. అబద్ధాలు సుందరంగా చెపుతాడు. ఇలాంటి వ్యక్తి పై పొరపాటున మళ్లీ ప్రజలు ఏమారితే...రాష్ట్రం మిగలదు. రాజశేఖర్‌రెడ్డి లాంటి వాడు ఒక సారి ఎక్కువ మాట్లాడితే గట్టిగా ప్రశ్నిస్తే కూర్చున్నాడు. పవన్ కళ్యాణ్ ఈ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అతనిపై దాడి చేస్తారు. ప్రశ్నిచే వారి పై వ్యక్తిగతంగా దాడి చేసి ఆత్మాభిమానం దెబ్బతీయాలని చూస్తారు. రాజకీయంగా ఎంతవరకు అయినాపోరాటం చేస్తాం.. కానీ వ్యక్తి గతంగా దాడులు చేస్తే ఎలా. లండన్‌కు చెందిన స్వాతిరెడ్డి అనేయువతిని దారుణంగా వేధించారు. అమెపై మార్ఫింగ్ వీడియోలు పెట్టారు.వైసీపీ సోషల్ మీడియా బాధ్యతలు చూసే సజ్జల భార్గవ్‌ను ఏమనాలి...ఇడియట్ అనాలా అని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తంచేశారు. ఆడబిడ్డలు బయటకు వస్తే వారి పై నీచంగా దాడులు చేస్తారా... మళ్లీ ఇలాంటి వాళు వస్తే రాష్ట్రానికి ఇవే చివరి ఎన్నికలు అవుతాయి. ప్రజలంతా చైతన్యంగా వ్యవహరించాలన్నారు. రాష్ట్రంలో ఎవరికీ దక్కని గౌరవం నాకు దక్కింది. నా ఆవేదన అంతా రాష్ట్రంగురించే. విభజన కంటే జగన్ వల్ల

(మిగతా వివరాలు 8వ పేజీలో)





# ఏకలవ్యుడి స్ఫూర్తితో పనిచేసి టీడీపీని గెలిపించుకోవాలి

**జయంతి కార్యక్రమంలో టీడీపీ అధినేత చంద్రబాబు**



ఆత్మ విశ్వాసంతో ఏదైనా సాధించవచ్చునని ఏకలవ్యుడు నిరూపించాడని టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు అన్నారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్రకార్యాలయంలో గురువారం జరిగిన ఏకలవ్యుడి జయంతి కార్యక్రమంలో చంద్రబాబునాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో టీడీపీని గెలిపించేందుకు మనమంతా ఏకలవ్యుడి స్ఫూర్తితో పనిచేయాలన్నారు. ఏకలవ్యుడిని తలచుకుని దీక్షగా ఏపని మొదలుపెట్టినా విజయం సాధిస్తామన్నారు. తొలి ఏకాదశి రోజున ఏకలవ్యుడి జయంతి జరుపుకుంటారన్నారు. ఎరుకుల సామాజిక వర్గ ప్రజలు ఏకలవ్య జయంతిని జరుపుకుంటారు. ఈ సందర్భంగా ఎరుకల సామాజికవర్గ సోదరీ, సోదరులకు శుభాకాంక్షలు. ఏకలవ్యుడు విలువిద్య నేర్చుకోవడానికి ద్రోణాచార్యుని అనుమతిని కోరితే గిరిజనుడన్న కారణంతో ద్రోణచార్యులు తిరస్కరించాడన్నారు. అయినా సరే పట్టుదలతో ద్రోణుడు నడిచే ప్రాంతంలోని మట్టిని సేకరించి ద్రోణుడి బొమ్మను చేసి దాని ద్వారా విలువిద్య నేర్చుకున్న మహోన్నతమైన వ్యక్తి ఏకలవ్యుడు. గురువు కోసం తన బొటన వేలు త్యాగం చేసిన గొప్ప త్యాగశీలి. ఏకలవ్యుడి పేరుతో అరకులో పేదలకు ఏకలవ్య మోడల్ స్కూల్ ఏర్పాటు చేసిన ఘనత టీడీపీదే. టీడీపీ అధికారంలోకి రాగానే ఎరుకుల కార్పొరేషన్ ఏర్పాటుచేసి ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు.

## ఓటర్ లిస్టల్లో అక్రమాలపై
# నిరంతర పోరాటం

- **వైసీపీకి ఓటమి భయంతోనే అక్రమంగా ఓట్ల తొలగింపు**
- **టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు**
- **ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమంపై నేతలతో చంద్రబాబునాయుడు సమీక్ష**



అమరావతి: ఓటర్ లిస్టల్లో అక్రమాలపై నిరంతరం అప్రమత్తంగా ఉండి పోరాటం చేయాలని పార్టీ నేతలకు టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు సూచించారు. రాష్ట్రంలో దొంగ ఓట్ల నమోదు, టీడీపీ అనుకూల ఓట్ల తొలగింపు అంశాలను సీరియస్‌గా తీసుకోవాలని చంద్రబాబునాయుడు చెప్పారు. ఓటమి భయంతో వైసీపీ ఎన్నికల్లో అనేక అక్రమాలకు పాల్ప డుతుందని... దాని కోసం ఇప్పటి నుంచే కుట్రలు మొదలు పెట్టిందని చంద్రబాబు నాయుడు అన్నారు. పార్టీ పరంగా జరుగుతున్న ఓటర్ వెరిఫికేషన్‌పై రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, ఎలక్షన్ కమిటీ సభ్యులతో చంద్రబాబునాయుడు మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో గురువారం సమీక్షించారు. ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో ఇప్పటి వరకు 20లక్షల దొంగ ఓట్లు ఉన్నట్లు గుర్తించామని నేతలు తెలిపారు. వీటిపై చర్యలు కోరుతూ అక్రమాలపై సాక్ష్యాధారాలతో సహా వివరాలను రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి ఫిర్యాదు చేశామని చంద్రబాబుకు నేతలు వివరించారు. చనిపోయిన వారి ఓట్లు తొలగించకపోవడం, దొంగ ఓట్లు నమోదుచేయడం, టీడీపీకి అనుకూలం అని భావించే వారి ఓట్లను తొలగించడం, ఒక బూత్‌లో ఓట్లను మరో బూత్‌కు బదలాయించడం వంటి అక్రమాలపై చర్యలుతీసుకోవాలని తాము కోరామని చెప్పారు. నియోజకవర్గాల వారీగా ఓటర్ జాబితాలో ఉన్న అనర్హుల ఓట్ల లిస్ట్‌ను రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి ఇచ్చామని పార్టీ అధినేతకు నేతలు వివరించారు. వైసీపీ దొంగ ఓట్ల వంటి అక్రమాలకు పాల్పడుతూ...ఆ బురదను తిరిగి టీడీపీకి అంటించే ప్రయత్నాలను గట్టిగా ఎండగట్టాలని చంద్రబాబు సూచించారు. పార్టీ చేపట్టే కార్యక్రమాల్లో ఓటర్ వెరిఫికేషన్‌కు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని... ప్రజలను కూడా ఇందులో భాగస్వాములు చేయడం ద్వారా వైసీపీ అక్రమాలకు అడ్డుకట్ట వేయవచ్చు అన్నారు. అనర్హులకు ఓట్ల విషయంలో ఉద్దేశ్య పూర్వకంగా తప్పులు చేసే ఏ అధికారినీ వదిలేది లేదని చంద్రబాబు నాయుడు నేతలతో అన్నారు.

# జగన్ మళ్లీ వస్తే రాష్ట్రం మిగలదు

ఎక్కువ నష్టపోయాం. నా ఇంటి పక్కన ప్రజా వేదిక కూల్చేసి నాలుగేళ్లు అయ్యింది. 4 ఏళ్లు అయినా ఆ చెత్త కూడా తీయలేదు. అంటే ఆ చెత్త చూసి మనం బాధ పడాలి...జగన్ సంతోష పడాలా అని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు.

### అభివృద్ధి లేకనే భూముల ధరల పతనం

ప్రజలు ఏమాత్రం ఏమారవద్దని చంద్రబాబు హెచ్చరించారు. ఈసారి టీడీపీ రాకపోతే రాష్ట్రంలో ఉండలేం అని ప్రజలే అంటున్నారు. ఆంధ్రలో ఒకప్పుడు ఒక ఎకరా అమ్మితే తెలంగాణలో మూడు ఎకరాలు కొనేవాళ్లు.. మనం హైటెక్ సిటీ కట్టిన తరువాత రూ.30 వేలు ఉండే ఎకరా... రూ.30కోట్లు అయ్యింది. 2019లో మనం ఓడిపోయిన తరువాత ఏపీలో భూముల ధరలు పడిపోయాయి. అభివృద్ధి లేదు...కొనే వాళ్లు లేరు. అందుకే ఏపీలో భూముల ధరలు పడిపోయాయి.

పటాన్ చెరువులో ఎకరం రూ.30 కోట్లు.... అవి పెడితే ఆంధ్రలో 100 ఎకరాలు వస్తుంది అని నిన్నటికి నిన్న కేసీఆర్ అన్నాడు. కియా మోటార్ వచ్చింది కాబట్టి అనంతలో భూమి విలువ పెరిగింది.....అమరావతి వచ్చింది కాబట్టి ఇక్కడ భూమి విలువ పెరిగింది.....ఇక ఇరిగేషన్ ప్రాజెక్ట్ వస్తే అక్కడ భూమి విలువ పెరుగుతుంది. నేషనల్ హైవే వస్తే అక్కడ భూమి విలువ పెరుగుతుంది. కానీ ఇప్పుడు ఏపీలో అవేవీ లేవని చంద్రబాబు అన్నారు. మలేషియాలో రోడ్లు చూసి వాజ్ పేయిని ఒప్పించి నెల్లూరు నుంచి చెన్నై వరకు తొలి రోడ్డు వేశాం. అదీ తెలుగు దేశం తెచ్చిన విధానాలు, చేసిన ఆలోచనలు అన్నారు. ఇప్పుడు ఈ ప్రభుత్వ వేధింపులతో అమర రాజా వంటి వారు రాజకీయాలు వదిలేయడం...లేదా పక్కరాష్ట్రాలకు వెళ్లిపోతున్నారు.

### పోరాడితేనే గెలుపు

ఆడపిల్లలు పోరాడుతుంటే... మీరు గట్టిగా పోరాడకపోతే ఎలా అని చంద్రబాబు ప్రశ్నించారు. శ్రీకాళహస్తి నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ సుధీర్ రెడ్డిని ఉద్దేశిస్తూ.. సుధీర్‌కి కూడా చెప్పాను... ఎస్‌సివి నాయుడు వచ్చాడు. బలం పెరిగింది.. గట్టిగా పోరాడాలని.. రాబోయే ఎన్నికల్లో పులివెందులతో సహా అన్నీ గెలవాలని చంద్రబాబు పిలుపు ఇచ్చారు.

### పోలీసులుకు వడ్డీతో సహా చెల్లిస్తాం

ఇష్టానుసారంగా పని చేసిన పోలీసులుకు వడ్డీతో సహా చెల్లిస్తామని చంద్రబాబు హెచ్చరించారు. చాలా మంది పోలీసుల్లో మార్పు వచ్చింది. ఇప్పటికీ కొంత మంది మాత్రం ఇంకా తప్పులు చేస్తున్నారు. టెక్నాలజీ దుర్మార్గుల చేతిలో ఉంటే ప్రమాదం. ఇప్పుడు భూముల విషయంలో అదే చేస్తున్నారు. మీ భూములు 22 ఎలో పెడుతున్నారు. మీ ఆస్తులు మీరు అమ్ముకోవాలి అన్నా వైసీపీ ఎమ్మెల్యే అనుమతి ఇవ్వాలి. ఇదీ ఇప్పుడు రాష్ట్రంలో పరిస్థితి అన్నారు. తండ్రిని చంపేసి... జైలుకు వెళ్లి తనకు తండ్రి లేడు క్షమాభిక్ష పెట్టమని ఒకడు అడిగాడంట. అలాంటి వాడు ఈ జగన్ రెడ్డి అని చంద్రబాబు ఎద్దేవా చేశారు.

### ఎస్‌సివి నాయుడు మాట్లాడుతూ...

తెలుగుదేశం పార్టీని మనం అధికారంలోకి తీసుకురావాల్సి ఉంది. చంద్రబాబు నాయుడును మనం సీఎంగా చేయాల్సి ఉంది. ఈ సారి టీడీపీ గెలవకపోతే....టీడీపీ నాయకులను, పార్టీని వైసీపీ బతకనివ్వదు. మీరు అన్నీ చూసి టిక్కెట్లు ఇవ్వండి. సుధీర్ రెడ్డి చెప్పింది నిజమే...నేను ఏ పార్టీకి వస్తే ఆ పార్టీ అధికారంలోకి వస్తుంది.

## రాష్ట్రం బాగుపడాలంటే చంద్రబాబు సీఎం కావాల్సిందే: సుధీర్‌రెడ్డి

ఎస్సీవీ నాయుడు ఏ పార్టీలో ఉంటే ఆ పార్టీ అధికారంలోకి వస్తుందని శ్రీకాళహస్తి నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ సుధీర్‌రెడ్డి అన్నారు. గతంలో టీడీపీలో ఉన్నప్పుడు చంద్రబాబు సీఎం అయ్యారు. ఆ తర్వాత కాంగ్రెస్‌పార్టీలో చేరాక వైఎస్సార్ సీఎం అయ్యారు. వైసీపీలో చేరాక జగన్ సీఎం అయ్యారు. ఇప్పుడు ఎస్సీవీ నాయుడు టీడీపీలో చేరారు.. చంద్రబాబు సీఎం కావడం ఖాయం. ఎస్సీవీ నాయుడు లక్కీ స్టార్. ఎస్సీవీ నాయుడు నాకు తండ్రి సమానుడు.రాష్ట్రం బాగుపడాలంటే చంద్రబాబు సీఎం కావాల్సిందేనన్నారు. గతంలో నాన్న ఆరోగ్యం దృష్ట్యా హైదరాబాదులో ఉన్నాను.. ఇకపై శ్రీకాళహస్తిలోనే ఉంటాను. నేను మారాను.. గ్రామ గ్రామాన తిరుగుతాను. నా భార్య కూడా పార్టీ కోసం మండలాల్లో తిరుగుతోంది. వైసీపీ నేతలు పార్టీ కార్యకర్తలను హింసించారు. పార్టీ అధికారంలోకి వచ్చాక.. అందరి సంగతి తేలుస్తాం. కొన్ని పొరపాట్లు జరిగాయి.. సర్దుకుని అంతా కలిసి పని చేద్దామన్నారు.

పార్టీ పాటలు

# అమ్మఒడి ఆసాంతం కొర్రీలు, కోతలే!




ముఖ్యమంత్రి జగనోహన్ రెడ్డికి ఉగ్గుపాలతోనే అబద్దాలు పట్టినట్లు అర్థం అవుతుంది.అబద్దం లేకుండా ఆయన జీవితం లేదు.నోరుతెరిస్తే పచ్చి అబద్దాలు.తానూ సంక్షేమ రాజ్యవిధాతను అని ఘనంగా చెప్పుకునే జగన్ రెడ్డి తాను అమలు చేస్తున్న సంక్షేమ పథకాలన్నిటిలో కొర్రీలు, కోతలే. అనేక ఆంక్షలతో అరకొర ఆకలి,అవసరాలు తీర్చని జనాకర్షక పథకాలను అమలు చేస్తూ ప్రజలను దారుణంగా వంచిస్తున్నారు. ఉదాహరణకి అమ్మఒడి అమలు తీరు చూస్తే అధికారంలోకి వస్తే ఎంత మంది పిల్లలున్నా ఏడాదికి రూ.15 వేలు చొప్పున ఐదుసార్లు అమ్మఒడి ఇస్తామని హామీ ఇచ్చారు.అమ్మఒడి ద్వారా ఇవ్వాల్సింది 83 లక్షల మందికి.ఇస్తున్నది 43 లక్షలమందికి మాత్రమే.స్కూళ్ల నిర్వహణ, టాయిలెట్ల నిర్వహణ పేరిట రూ.2 వేలు కోత పెట్టి రూ 15 వేలు ఇస్తానని 13 వేలు మాత్రమే ఇచ్చిఒకొక్కరి నుంచి రూ 2 వేలు మిగుల్చు కొన్నారు. దుర్మార్గమైన కొర్రీలు కోతలు చూస్తే విద్యుత్ వినియోగం సగటున నెలకు 300 యూనిట్లు దాటకూడదు. ప్రభుత్వం 8 సార్లు కరెంట్ ఛార్జీలు పెంచడంతో 300 యూనిట్లు దాటింది తప్ప వారందరూ ధనవంతులు కాలేదు.ప్రభుత్వం నుంచి జీతం పొందేవారికి అమ్మఒడి వర్తించదు అన్నారు. ఆశావర్కర్లు, అంగన్‌వాడీల వంటి స్కీం వర్కర్లను, కాంట్రాక్టు, ఔట్‌సోర్స్, సిబ్బందిని మినహాయించారు. పట్టణాల్లో వంద అడుగుల ఇల్లు ఉండకూడదు. ఇన్‌కంటాక్స్ రిటర్న్ ఫైల్ చేసి ఉండకూడదు. ఫోర్ వీలర్ ఉండకూడదు. స్టూడెంట్ హాజరు 75 శాతం తప్పనిసరి. ఇవి కాకుండా ఎప్పటికప్పుడు బయోమెట్రిక్ అథంటికేషన్, ఇ-కెవైసి, ఆధార్-బ్యాంక్ అకౌంట్ అనుసంధానం.ఆంక్షలతో గతంలో లబ్ది పొందిన వారు కూడా ఈ సారి దూరమయ్యారు. గత ఏడాది లబ్ధి పొందిన తల్లుల సంఖ్య 43.95 లక్షలు కాగా ఇప్పుడు 42.61 లక్షలకు తగ్గిపోయింది.మాములుగా ఏడాదికేడాది స్కూళ్లకు వచ్చే పిల్లలు పెరుగుతారు. నగదు సాయం పొందే తల్లులు గత ఏడాది కంటే ఈఏడాది లక్షా 34 వేల మంది తగ్గిపోయారు. ఇంత మంది లబ్దిదారులు తగ్గడం కాదు. పథకం లబ్ధికి ప్రభుత్వం విధించిన కఠిన ఆంక్షలే అమ్మఒడి అర్హతకు తల్లులను దూరం చేశాయి. అమ్మఒడిపై ప్రభుత్వ గొప్పలకు, అమలు పై చిత్తశుద్ధి ఎంతో గడచిన నాలుగేళ్లల్లో అమ్మఒడి అమలు తీరుతెన్నులను పరిశీలించిన వారెవరికైనా అర్థమవుతుంది. నిధుల తగ్గుదలే పథకం అమలు తీరుకునిదర్శనం. విద్యార్థులకు స్కాలర్ షిప్స్ ఎగ్గొట్టి అమ్మ ఒడి పేరుతో 83 లక్షల మంది విద్యార్థులుంటే కేవలం 43 లక్షల మంది విద్యార్థులకు వర్తింపజేస్తూ నమ్మకద్రోహం చేశారు. ఐదేళ్ల పాలనలో ఓ ఏడాది అమ్మఒడికి మంగళం పాడి ఒక ఏడాది నిధులు మిగుల్చుకొన్నారు. అమ్మ ఒడి ద్వారా ఇప్పటివరకు రూ.26,067.28 కోట్లు ఖర్చు చేసినట్లు చెప్పారు.కానీ అమ్మవడి ద్వారా ప్రభుత్వానికి 2019-20 రూ.6,349 కోట్లు ఖర్చు అయితే నాన్నతాగే మద్యం ద్వారా రూ.20,046 కోట్లు ఆదాయం రాగా,2020-21లో అమ్మవడి ద్వారా ప్రభుత్వానికి రూ.6,673 కోట్లు ఖర్చు అయితే, నాన్న తాగే మద్యం ద్వారా రూ.20,895 కోట్లు ఆదాయం వచ్చింది.2021-22లో రూ.6,595 కోట్లు ఖర్చు అయితే నాన్న తాగే మద్యం ద్వారా రూ.25,482 కోట్లు ఆదాయం వచ్చింది. 2022-23లో అమ్మ ఒడికి ప్రభుత్వం రూ 6,392 ఖర్చు పెడితే, మద్యం అమ్మకాల ద్వారా రూ.27,500. ఆదాయం వచ్చింది. అంటే ఎవరి డబ్బుతో అమ్మ వడి పథకం అమలు చేస్తున్నారో అర్థం చేసుకోవాలి ప్రజలు. ఎవరి డబ్బుతో ఎవరిని బాగు చేస్తున్నారో తెలుసుకోవాలి.ఒక చేత్తో ఇస్తున్నారు, మరో చేత్తో గుంజు కోంటూ గొప్పలు చెప్పుకొంటూ జగన్‌రెడ్డి జనోద్దారకుడిగా వెలిగిపోవాలని చూస్తున్నాడు. కావునా ఈ వాస్తవాలు ప్రజలు గుర్తించాలి. సెకండరీ పాఠశాల స్థాయిలో మధ్యలోనే బడి మానేస్తున్న పిల్లల శాతం ఆలిండియా సగటుతో పోల్చితే ఆంధ్రప్రదేశ్‌లో చాలా ఎక్కువ. ఇలాగేనా విద్యార్థులను సత్య నాదెళ్లగా తీర్చి దిద్దడం? కురుపాం అమ్మఒడి సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ ప్రతి కుటుంభంలో ఒక సత్య నాదెళ్ల ఉండేలా విద్యార్థులను గ్లోబల్ సిటిజన్స్ గా తీర్చిదిద్దాలన్నదే ప్రభుత్వం లక్ష్యం అన్నారు సంతోషం. అమ్మఒడి సభలో నీచాతి,నీచంగా జగన్ రెడ్డి మాట్లాడిన అసభ్య భాషతో ఇంటికొక విద్యార్థిని సత్య నాదెళ్ల గా తీర్చి దిద్దుతారా?ఒక ముఖ్యమంత్రిగా విద్యార్థుల సమక్షంలో మాట్లాడాల్సిన భాషే నా అది ? మంచి బుద్ధులు చెప్పాల్సిన వేదికనుంచి వ్యక్తిగత దూషణలు, రాజకీయ సవాళ్లు చేయడం ఏమిటీ ?అమ్మఒడి సభ తీరును గమనించిన వారంతా ఛీ కొడుతున్నారు. పవన కల్యాణ్ నలుగురు భార్యలను మార్చారు అన్నారు. మరి మీ కుటుంభంలో జరిగిన పేళ్లిళ్ల కు ఏ సమాధానం చెబుతారు? అమ్మఒడి నాలుగో విడత నిధులు విడుదల చేసే కార్యక్రమం. చాలామంది విద్యార్థులు, తల్లిదండ్రులు అక్కడికి వచ్చారు.ఆ సభలో ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి ఎంత హుందాగా ఉండాలి? విద్యార్థుల భవితకు సంబధించి నాలుగు మంచి మాటలు చెప్పాలి.వారి భవిష్యతకు ఉపయోగపడే సూచనలు చేయాలి. కానీ జగన్ మాత్రం ఆ విద్యార్థుల సభలో రాజకీయ ప్రసంగం చేసి పవన కల్యాణ్, చంద్రబాబు,ఈనాడు,ఏబీఎన్,టీవీ 5 పై వ్యక్తిగత దూషణలకు తెగబడి కాలకూట విషం చిమ్మారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు సమక్షంలో ఇలాంటి వ్యాఖ్యలేమిటని తల్లిదండ్రులు మండిపడుతున్నారు. ఇలాగేనా ఇంటికొక విద్యార్థిని సత్యనాదేళ్లగా తీర్చి దిద్దడం అంటూ తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు.

### జగన్ పాలనలో విద్యా వ్యవస్థ నిర్వీర్యం

విదేశీ విద్యను నిర్వీర్యం చేశారు. టీడీపీ ప్రభుత్వం 4,528 మంది విద్యార్థులను విదేశీ విద్యకు రూ. 378కోట్ల ఆర్థిక సాయం అందిస్తే వైసీపీ ప్రభుత్వం ఒక్క విద్యార్థికి సాయం అందించలేదు. పైగా గతంలో విదేశాలకు వెళ్లిన విద్యార్థులకు నిధులు విడుదల చేయకుండా ముప్పు తిప్పలు పెట్టారు. టీడీపీ ప్రభుత్వం 16 లక్షల మంది విద్యార్థులకు ఫీజ్ రీయంబర్స్ మెంట్ ఇవ్వగా వైసీపీ ప్రభుత్వం దానిని 10 లక్షల మంది విద్యార్థులకు కుదించింది. పీజీ విద్యార్థులకు ఫీజ్ రీయంబర్స్ మెంట్ ను రద్దు చేసి వెనకబడిన వర్గాలకు ఉన్నత విద్యను దూరం చేశారు. నీతి ఆయోగ్ నివేదిక ప్రకారం నాణ్యమైన విద్యను అందించడంలో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 3 వ స్థానంలోవైసిపి హయాంలో దానిని 19 స్థానానికి దిగజార్చారు. పాఠాలు చెప్పే ఉపాధ్యాయులచే మద్యం షాపుల వద్ద ఉంచి మద్యాన్ని అమ్మించిన హీన చరిత్ర జగన్ ప్రభుత్వానిది.విశ్వ విద్యాలయాల వీసీలను ఒకే వర్గానికి చెందిన వారికి కేటాయించి విద్యాలయాలను అధికారపక్షం కార్యాలయాలుగా మార్చి రాష్ట్ర విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేశారు.నాడు-నేడు పథకం అంటూ రంగులు మార్చి దోచుకుంటున్నారు. కేంద్ర విద్యాశాఖ ఇటీవల విడుదల చేసిన **NAS (National Achievement Survey)** 2021 రిపోర్టు ప్రకారం ప్రభుత్వం నాడు-నేడు పేరుతో చేస్తున్న మోసపుకారి విధానాన్ని బట్టబయలయ్యింది. దీనిని బట్టి జగన్ రెడ్డి పరిపాలనలో విద్యారంగ పరిస్థితి ఎంత దయనీయంగా తయారు అయిందో అర్థం అవుతుంది. ప్రభుత్వ పనితీరుకు తగ్గట్లుగానే చదువుల నాణ్యతా నేలబారుగా మారింది. ప్రభుత్వం విద్యారంగానికి ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నామని ఆర్భాటపు ప్రకటనలు ఇస్తున్నా క్షేత్రస్థాయిలో విద్యార్థులను సమస్యలు వెంటాడుతూనే ఉన్నాయి.రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు కనీస సౌకర్యాలు లేక కునారిల్లుతున్నాయి.ఎవరు ఏమన్నా అమ్మఒడి పథకంతో అద్భుతాలు సృష్టిస్తున్నామని నమ్మబలికి అధికారంలోవచ్చిన జగన్ రెడ్డి ప్రభుత్వం అమ్మఒడి అమలు తీరు చూస్తే అంతా మోసం, దగా అని చెప్పాలి.

చైతన్యరథం

# జగన్ హామీల అమలు నిగ్గుతేల్చిన తెలుగుదేశం పార్టీ




- పాదయాత్ర హామీల్లో అమలుకానివి 90శాతం- మేనిఫెస్టో వైఫల్యాలు 75 శాతం
- నవరత్నాల 40 హామీల్లో చెప్పిన మేరకు చేయనివి 39
- హామీల అమలుపై 'వాస్తవపత్రం' విడుదల చేసిన అచ్చెన్నాయుడు
- 99 శాతం హామీలు అమలు చేశామంటున్న జగన్ చర్చకు రావాలని సవాల్

గత ఎన్నికల ముందు పాదయాత్ర సమయంలో ప్రజలకిచ్చిన హామీలు, అనంతరం విడుదల చేసిన నవరత్నాలతో కూడిన మేనిఫెస్టోలో చేసిన వాగ్దానాల అమలులో ముఖ్యమంత్రి జగన్ రెడ్డి పూర్తిగా వైఫల్యం చెందారని.. అయినా 99శాతం హామీలు అమలుపర చామని బొంకుతూ ప్రజలను నిరంతరం మోసగిస్తు న్నారని తెలుగుదేశంపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు ధ్వజమెత్తారు. ఈ మేరకు జగన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా చెప్పుకునే నవరత్నాల అమలు వాస్తవికతపై 'ప్రకాశించని నవరత్నాలు-జగన్‌రెడ్డి మోసపు లీలలు' పేరుతో మంగళగిరిలోని తెదేపాకేంద్ర కార్యాలయంలో గురువారం జరిగిన పత్రికా సమావే శంలో ఒక వాస్తవ పత్రాన్ని ఆయన విడుదల చేశారు.

అనంతరం ప్రసంగిస్తూ.."జగన్మోహన్‌రెడ్డి 2019 ఎన్నికలకు ముందు పాదయాత్ర పేరుతో జనంలోకి వెళ్లి, ఊరూవాడా తిరిగి కనిపించిన వారికి, అడిగిన వారికి కాదనకుండా, లేదనకుండా హామీలిచ్చారు. స్వ తంత్ర భారతదేశంలో ప్రజలను మోసగించడంలో జగన్‌రెడ్డిని మించిన తెలివైన వారు మరొకరు లేరు. పాదయాత్ర సమయంలో ప్రజలకు 650హామీలిచ్చా రు. చివరకు ఎన్నికలు దగ్గర పడ్డాక వాటన్నింటిని కుదించి మేనిఫెస్టో రూపొందించారు. అది తనకు బైబిల్‌తో సమానమని" ప్రజల్ని నమ్మబలికిన జగన్ రెడ్డి ఈహామీల అమలులో మాత్రం భారీగావైఫల్యం చెంది ప్రజలను మోసగించారని అచ్చెన్నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు.

ముఖ్యమంత్రి జగన్‌వైఫల్యాలను వివరిస్తూ.. పాద యాత్రలో ఇచ్చిన 650కు పైగా హామీల్లో కనీసం 10 శాతం కూడా అమలుకు నోచుకోలేదు. వాటిని కుదిం చి తయారుచేసి తనకు బైబిల్ సమానమని చెప్పుకునే మేనిఫెస్టోలో 25శాతం హామీలు కూడా జగన్‌రెడ్డి సరిగా అమలుచేయలేదని వివరించిన అచ్చెన్నాయు డు.. జగన్ మేనిఫెస్టోలో అంతర్భాగమైన నవరత్నాల అమలు గురించి అంశాల వారీగా అంకెలతో సహా వెల్లడించారు. ఈనవరత్నాల కింద మొత్తం 40హామీ లు ఇచ్చారని.. వాటిల్లో జగన్ చెప్పిన మేరకు 39 హామీలు అమలుకు నోచుకోలేదని అచ్చెన్నాయుడు వెల్లడించారు. పింఛన్ల అర్హత వయసును 65 నుంచి 60 సంవత్సరాలకు తగ్గించడ మనే ఒక్క హామీని మా త్రమే నెరవేర్చారని ఆయన చెప్పారు. నవరత్నాలకు సంబంధించి ప్రతిఅంశం వాస్తవ అమలు స్థితిని అచ్చె



న్నాయుడు కింది విధంగా వివరించారు.

## 1 రైతు భరోసా

ప్రతిరైతుకు సాలీనా రూ.13,500ఇస్తానని చెప్పి.. కేవలం రూ.7,500 మాత్రమే ఇవ్వడం. లబ్ధి దారుల సంఖ్యను భారీగా కుదించడం. కౌలు రైతులను నిర్ల క్ష్యం చేయడం. పంటల బీమా హామీని ప్రహసనంగా మార్చడం.ప్రకృతి వైపరీత్యాల సమయంలో సహాయం అందించకపోవడం.. ఇచ్చిన హామీలను నెరవేర్చడం ఎలా అవుతుందని అచ్చెన్నాయుడు ప్రశ్నించారు.

జగన్‌రెడ్డి వంచనతో ఇక్కట్లు పడుతున్న రైతులను ఆదుకోవడానికి రానున్న ఎన్నికల్లో అధికారంలోకి వచ్చాక ప్రతి రైతుకు రూ.20వేల సహాయం చేస్తామని తెదేపా ప్రకటించిందని అచ్చెన్నాయుడు వివరించారు.

## 2 ఆరోగ్య శ్రీ

వైద్యం ఖర్చు వెయ్యి రూపాయలు దాటిన అన్ని వ్యాధులకు ఆరోగ్యశ్రీ వర్తింపజేస్తామని, పేదలకు కార్పోరేట్ వైద్యం అందిస్తామని నమ్మబలికిన జగన్ రెడ్డి..ఆసుపత్రులకు బకాయిలు చెల్లించక ఆరోగ్య శ్రీ ని అటకెక్కించారని.. ఇదేనా పేదలకిచ్చిన ఆరోగ్య రక్ష ణ హామీని అమలుచేసే విధానం అని అచ్చెన్నాయుడు ప్రశ్నించారు.

## 3 అమ్మఒడి

జగన్‌రెడ్డి శైలి 'ప్రచారం గొప్ప-ఊరుదిబ్బ' చం దంగా ఉందని, వివిధ పథకాల కింద బటన్ నొక్కిన ప్రతిసారి భారీ ప్రకటనలపై ప్రజాధనాన్ని జగన్ దుర్వి నియోగం చేస్తున్నారని అచ్చెన్నాయుడు ఆగ్రహించా రు.రాష్ట్రంలో 84లక్షల మంది స్కూల్ పిల్లలు ఉంటే.. వారందరి చదువు ఖర్చు ప్రభుత్వమే భరిస్తుందని నమ్మబలికి నేడు కేవలం 42లక్షల మందికే సాయం అందిస్తున్నారని.. ఇదేనా ఇచ్చిన ప్రతిహామీ నెరవేర్చ డం అని ప్రశ్నించారు. ప్రతి విద్యార్థి అన్న మాట మరి చి కేవలం తల్లికి మాత్రమే అంటూ ఇస్తున్న రూ.15 వేలల్లో కూడా రూ.2 వేలు కట్ చేస్తున్నారని చెప్పారు.

పిల్లలకు చదువు ప్రాముఖ్యత తెలిసిన తెదేపా అధికారంలోకి వచ్చాక ప్రతి స్కూల్ విద్యార్థికి సాలీనా రూ.15 వేలు ఇస్తుందని అచ్చెన్నాయుడు పునరుద్ఘాటించారు

## 4 పింఛన్ల పెంపు

గత తెలుగుదేశం ప్రభుత్వం నెలవారీ పింఛన్ ను రూ.200 నుంచి రూ.2వేలకు పెంచగా.. దానిని రూ.3 వేలకు పెంచుతామన్న జగన్ రెడ్డి నాలుగేళ్ల తర్వాత కూడా ఇంకా తన హామీని నెరవేర్చలేదని.. పలు సాకులతో పింఛన్ లబ్ధిదారుల సంఖ్యను తగ్గిం చారని..వయోపరిమితి తగ్గింపుతో లబ్ధిదారుల సంఖ్య భారీగా పెరగవలసి ఉండగా.. ఆ మేరకు పెరగలేదని జగన్‌రెడ్డి మోసపు నైజాన్ని అచ్చెన్నాయుడు వివరించారు.

## 5 పేదలందరికీ ఇళ్లు

ఐదేళ్లలో పేదలకు 25 లక్షల పక్కా ఇళ్లు కట్టిస్తామని డాంబికాలు పలికిన జగన్ రెడ్డి ఈ నాలుగేళ్లలో గ్రామీణ ప్రాంతాల్లో కేవలం 823 ఇళ్లు మాత్రమే కట్టగలిగిన వాస్తవాన్ని వెల్లడిస్తూ ఈ మేరకు కేంద్ర ప్రభుత్వమే పార్లమెంట్‌లో తెలిపిందని అచ్చెన్నాయుడు గుర్తుచేశారు. ఎలాంటి సిగ్గుఎగ్గూ లేకుండా చంద్రబాబునాయుడు నిర్మించిన ఇళ్లకు రంగులేసుకుని తానే కట్టినట్లు జగన్ రెడ్డి చెప్పుకుంటున్నారని ఎద్దేవా చేశారు.

## 6 ఫీజు రీయింబర్స్ మెంట్

పేదల చదువుకు అయ్యే ఖర్చంతా ప్రభుత్వమే భరిస్తుందని నమ్మబలికిన జగన్ రెడ్డి.. కుంటిసాకులతో లబ్ధిదారుల సంఖ్యను భారీగా కుదించి ఆ మేరకు పేద విద్యార్థులకు తీరని ద్రోహం చేశారని అచ్చెన్నాయుడు ఆగ్రహం వెలిబుచ్చారు. చంద్రబాబునాయుడు హయాంలో 16 లక్షల మంది విద్యార్థులకు ఫీజులు చెల్లించగా.. జగన్ రెడ్డి వారిని 10 లక్షల లోపునకు కుదించాడని తెలిపారు.

## 7 సాగునీటి ప్రాజెక్టులు

అధికారంలోకి వచ్చిన వెంటనే ఇరిగేషన్ ప్రాజెక్టు లన్నింటిని యుద్ధప్రాతిపదికన పూర్తిచేస్తానని గొప్పగా చెప్పుకున్న జగన్‌రెడ్డి.. తన బైబిల్ పలుకులకు భిన్నం గా రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టును అగమ్యగోచరం చేశారని అచ్చెన్నాయుడు మండి పడ్డారు. ఒక్క సంవత్సరంలో పోలవరాన్ని పూర్తిచేస్తా మని చెప్పిన ఆ ఘనుడు ఈ హామీ అమలులో పూర్తి వైఫల్యం చెందలేదా? అని ఆయన ప్రశ్నించారు. ఐదేళ్లలో సాగునీటి ప్రాజెక్టుల కోసం చంద్రబాబు రూ.64వేల కోట్లు ఖర్చుచేయగా.. ఈ రంగాన్ని పూర్తి గా నిర్లక్ష్యం చేసిన జగన్ రెడ్డి.. తెలుగుదేశం పూర్తి చేసిన సంగం ప్రాజెక్టుకు కేవలం రంగులేసి తానే చేశానని చెప్పుకునే దైన్యస్థితిలో ఉన్నారని.. సొంత జిల్లాలో అన్నమయ్య ప్రాజెక్ట్ కొట్టుకుపోవడానికి, పులిచింతల గేట్లు ఊడిపోవడానికి కూడా కారణమ య్యారని అచ్చెన్నాయుడు వ్యాఖ్యానించారు.

## 8 మద్య నిషేధం

నిషేధం మాట గాలికి వదిలేసి.. రాష్ట్రంలో మద్యా న్ని ఏరులై పారిస్తూ.. అందులోనూ కల్తీ మద్యాన్ని అస్మదీయుల ద్వారా విరివిగా అమ్మిస్తూ మాట తప్ప ను, మడమ తిప్పనూ అని పదేపదే చెప్పుకునే

(మిగతా వివరాలు 11వ పేజీలో)

# జగన్ హామీల అమలు నిగ్గుతేల్చిన తెలుగుదేశం పార్టీ

జగన్ తన నైజాన్ని వెల్లడించుకున్నారని అచ్చెన్నాయుడు అన్నారు. మద్యాన్ని నిషేధిస్తామని ప్రగల్భాలు పలికిన జగన్‌రెడ్డి దానికి భిన్నంగా మద్యంపై రానున్న 25 సంవత్సరాల్లో వచ్చే ఆదాయాన్ని తాకట్టుపెట్టి రూ.15 వేల కోట్లు అప్పు తీసుకుని.. నిస్సిగ్గుగా చెప్పిందంతా చేశానని నమ్మబలకడానికి ప్రయత్నించడం హాస్యాస్పదం అని ఆయన అన్నారు.

### 9. చేయూత/అసరా

గతంలో డ్వాక్రా మహిళల రుణాలను మాఫీ చేసి, పసుపు-కుంకుమ కింద ప్రతి మహిళను చంద్రబాబు ఆదరించగా.. ఇచ్చిన హామీకి భిన్నంగా 70 శాతం మహిళలకు జగన్ రెడ్డి అన్యాయం చేశారని, అదే విధంగా 45-59 సంవత్సరాల వయసు గల మహిళలకు పింఛన్లు ఇస్తామని చెప్పి మోసగించిన జగన్ ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చానని బుకాయిస్తున్నారని అచ్చెన్నాయుడు ఆగ్రహించారు.

నవరత్నాల మొత్తం 40 హామీల అమలును క్షుణ్ణంగా పరిశీలించి వాస్తవాలను ప్రజల ముందు ఉంచుతున్నామని.. తాము వెల్లడించిన వాస్తవాలపై బహిరంగ చర్చకు వచ్చే దమ్ము, ధైర్యం ముఖ్యమంత్రి జగన్ రెడ్డికి ఉన్నాయా అని అచ్చెన్నాయుడు సవాల్ చేశారు. చర్చకు సమయం, స్థలం వారే నిర్ణయించుకుని తెలియజేయాలని సూచించారు.

## మద్యం నగదు విక్రయాలపై ఈడీ కేసు పెట్టాలి: వర్ల



నేటి డిజిటల్ పేమెంట్ల తరుణంలో ప్రభుత్వ మద్యం దుకాణాల్లో నగదు చెల్లింపులతో జగన్‌రెడ్డి ప్రభుత్వం మద్యాన్ని అమ్మడంపై కేంద్ర సంస్థ ఎన్‌ఫోర్స్ మెంట్ డైరక్టరేట్ వెంటనే ముఖ్యమంత్రి జగన్ రెడ్డిపై కేసు నమోదుచేసి ఈ బాగోతం నిగ్గుతేల్చాలని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి వర్ల రామయ్య డిమాండ్ చేశారు. భారీ నగదు విక్రయాలతో పెద్దఎత్తున మనీలాండరింగ్ జరుగుతున్నందున ఈడీ రంగంలోకి దిగాలని ఆయన అన్నారు. కల్తీ మద్యం విరివిగా సరఫరా జరగడంపై ఆందోళన వ్యక్తం చేస్తూ.. వైసీపీ ఎమ్మెల్యేల్లో మద్యం ప్రియులైన 72శాతం జగన్‌రెడ్డి అమ్మిస్తున్న మద్యాన్ని సేవించగలరా అని రామయ్య ప్రశ్నించారు. నాసిరకం జే-బ్రాండ్‌ల మద్యం తాగి పెద్దఎత్తున మరణాలు సంభవించడంపై శ్వేతపత్రం విడుదల చేయాలని కూడా ఆయన కోరారు.

## జగన్ ఏలుబడిలో తయారయ్యేది రౌడీలు, ఖైదీలు మాత్రమే: బోండా



అమ్మఒడి పథకంతో తమ ప్రభుత్వం ఇంటికొక సత్య నాదెళ్లను తయారుచేస్తుందని ముఖ్యమంత్రి జగన్ రెడ్డి చెప్పడం హాస్యాస్పదంగా ఉందని.. అవినీతితో కూడిన ఆయన ఏలుబడిలో రౌడీలు, ఖైదీలు మాత్రమే తయారవుతారని తెదేపా పొలిట్ బ్యూరో సభ్యులు బోండా ఉమామహేశ్వరరావు వ్యాఖ్యానించారు. ఒకప్పుడు 6093 నెంబర్‌తో దీర్ఘకాలం జైల్లో ఉన్న జగన్‌రెడ్డి అంతకుమించి ఏం సాధించగలరని ప్రశ్నించారు. గతంలో చంద్రబాబు ఐటీ రంగాన్ని విస్తరింపజేయడం వల్ల సత్య నాదెళ్ల లాంటి వాళ్లు ముందుకు వచ్చారని.. ఉపాధి, ఉద్యోగ అవకాశాలను పూర్తిగా విధ్వంసంచేసి యువతను మద్యం, గంజాయి, డ్రగ్స్‌కు బానిసలను చేస్తున్న జగన్‌కు అది ఏమాత్రం సాధ్యం కాదని ఆయన వక్కాణించారు.

ఈ కార్యక్రమంలో తెదేపా సీనియర్ నాయకులు నక్కా ఆనంద్‌బాబు, దేవినేని ఉమామహేశ్వరరావు,ఆలపాటి రాజేంద్రప్రసాద్, అనగాని సత్యప్రసాద్, పరుచూరి అశోక్ బాబు, నసీర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# సిలికా శాండ్ కోసం భూములొదిలి పొమ్మంటున్నారు!



- వందేళ్లుగా భూములపై ఆధారపడే బతుకుతున్నాం
- కాదంటే కేసులు పెట్టి కుటుంబసభ్యులను జైళ్లలో పెడుతున్నారు
- యువనేత లోకేష్ ఎదుట ఎస్సీ, ఎస్టీ మహిళల ఆవేదన

సిలికా శాండ్ తవ్వకాల కోసం వందేళ్లుగా వంశ పారంపర్యంగా మేం సాగు చేసుకుంటున్న భూములను వదిలి వెళ్లాలని వైసీపీ నేత ప్రియాంకారెడ్డి తన అనుచరులతో బెదిరిస్తున్నారని చిల్లకూరు మండలం, బల్లవోలుకి చెందిన ఎస్సీ, ఎస్టీ మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. యువనేత పాదయాత్ర చేస్తున్న సమయంలో గురువారం బాధిత మహిళలు రమణమ్మ, ఆదిలక్ష్మమ్మ తమగోడు విన్నిస్తూ... పంచాయితీ లోని 40కుటుంబాలకు చెందిన మేంవేరుశెనగ పంటసాగు చేస్తూ జీవనం సాగిస్తున్నాం. 30 ఎకరాల భూముల్లో సిలికాశాండ్ కోసం వైసిపి నేత ప్రియాంకరెడ్డి మమ్మల్ని భూములు వదిలి వెళ్లాలని బెదిరిస్తున్నారు. గ్రామ పెద్దలు అడిగితే మీకేం సంబంధం అంటున్నారు. ఈ అన్యాయాన్ని ప్రశ్నించినందుకు మా భర్తల్ని ఎత్తుకెళ్లి జైల్లో పెట్టారు. వర్షం సమయంలో వేల గొడ్లు వచ్చి ఇక్కడ మేత మేస్తాయి... ఇసుక కోసం గుంతలు తీస్తే పొలాలను మేము ఎలా సాగుచేసుకుని బతకాలి.? ప్రియాంకరెడ్డి పోలీసులతో వచ్చి వేధింపులకు దిగుతున్నారు. రాత్రిళ్ల సమయంలో వచ్చి తలుపులు కొడుతున్నారు. సిలికాశాండ్ కోసం గుంతలు తీయడంతో గతంలో వాటిలోపడి ముగ్గురు చనిపోయారు. ఈ ప్రభుత్వంలో రౌడీయిజం రాజ్యమేలుతోంది. ప్రభుత్వానికి దబ్బులు కట్టామంటూ మా భూముల్లో తవ్వకాలు సాగిస్తున్నారు. తవ్విన క్వారీలు పూడ్చడానికి రూ.3లక్షలు ఇస్తామని చెప్పారు. కానీ ఇవ్వలేదు. ఈ సమీపంలో 5సోన కాల్వలు ఉన్నాయి. వీటిపై ఆధారపడి మేము వ్యవసాయం చేసుకుంటున్నాం. కాల్వల కింద వంద ఎకరాల వరి, శనగ, ముంత మామిడి పంటలు పండుతున్నాయి. తాటి చెట్ల లోతు గోతులు తవ్వుతున్నారు. మా బాధలు ఎవరితో చెప్పుకున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడని వాపోయారు. ధైర్యంగా ఉండాలని, టీడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఎస్సీ, ఎస్టీల భూములను వారికే అప్పగిస్తామని లోకేష్ భరోసా ఇచ్చారు.





# అప్పులు, దోపిడీ కోసమే మోటార్లకు స్మార్ట్ మీటర్లు

రైతుల మెడలకు ఉరితాళ్లు బిగిస్తున్న జగన్‌రెడ్డి
వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టడాన్ని దేశంలో అన్ని రాష్ట్రాలు వ్యతిరేకించాయి
వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టాల్సిన అవసరం ఏమొచ్చిందో సీఎం చెప్పాలి
ప్రభుత్వంపై మండిపడ్డ టీడీపీ నేత, మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్



అసమర్థత, చేతగానితనంతో జగన్మోహన్‌రెడ్డి రాష్ట్ర రైతాంగానికి తీరనిద్రోహం చేస్తున్నాడని, వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టడాన్ని ఏపీ రైతాంగం తీవ్రంగా వ్యతిరేకిస్తుంటే, అప్పుల కోసం, దోపిడీ కోసం ముఖ్యమంత్రి వారిమెడలకు ఉరితాళ్లు బిగించడం ఎంత వరకు న్యాయమని టీడీపీ సీనియర్ నేత, మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ప్రశ్నించారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ " రైతుల వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టాల్సిన అవసరం ఏమొచ్చిందో ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలి. మిగతా రాష్ట్రాలు విద్యుత్ సరఫరాలో జరిగే నష్టాలను నివారించడానికి, తుఫాన్లు ఇతర ప్రకృతి విపత్తులతో జరిగే విద్యుత్ నష్టాలను పూడ్చుకోవడానికి కేంద్రప్రభుత్వం తీసుకొచ్చిన ఈ విధానానికి ఒప్పుకున్నాయి. దేశంలో చాలా రాష్ట్రాలు కేంద్రం చెప్పినా కూడా రైతుల మోటార్లకు మీటర్లు పెట్టడానికి నిరాకరించాయి. పొరుగు రాష్ట్రాలైన తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ తీవ్రంగా వ్యతిరేకించాయి. కానీ జగన్మోహన్‌రెడ్డికి ఒక్కడికే ఎందుకింతప్రేమ?" అని ఆలపాటి రాజేంద్రప్రసాద్ డిమాండ్ చేశారు.

**3వేల మంది రైతులు చనిపోతే, 400 రైతు కుటుబాలకే పరిహారమిచ్చి చేతులు దులుపుకుంటారా?**

"రైతులమెడలకు ఉరితాళ్లు బిగించడానికి జగన్ ఎందుకింతగా ఆరాటపడుతున్నాడు? రైతు ఆత్మహత్యల్లో రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రస్థానంలో నిలిపినవ్యక్తి, ప్రపంచంలోనే ముందుంచడం కోసం తొందరపడుతున్నాడా? జగన్ పాలనలో 3వేల మంది రైతులు చనిపోతే, కేవలం 400మంది కుటుంబాలకే పరిహారమిచ్చి చేతులుదులుపుకున్నాడు. వ్యవసాయం భారమై రైతులు క్రాప్ హాలిడేలు ప్రకటించడానికి కారణం జగన్‌రెడ్డి చేతగానితనంకాదా? వ్యవసాయ, దాని అనుబంధరంగాల అభివృద్ధికి నాలుగేళ్లలో జగన్ రెడ్డి తీసుకున్నచర్యలేమిటి? సకాలంలో విత్తనాలు, సబ్సిడీపై ఎరువులు, యంత్రపరికరాలు, సకాలంలో నీళ్లు, గిట్టుబాటుధర, పంటలబీమాసాయం అందించ లేని వ్యక్తికి రైతులమోటార్లకు మీటర్లు పెట్టే అధికారం, హక్కు ఎక్కడివి? తనపాలనలో వ్యవసాయరంగానికి జగన్ చేసింది శూన్యం." అని ఆలపాటి రాజా ఆగ్రహం వ్యక్తం చేశారు.

**అప్పులకోసమే జగన్, వ్యవసాయమోటార్లకు మీటర్లు**

"చంద్రబాబునాయుడి హయాంలో విద్యుత్ సరఫరాలో జరిగే నష్టాలు చాలావరకు తగ్గాయి. విద్యుత్ రంగంలో ఆయనతీసుకొచ్చిన సంస్కరణలు విద్యుత్ ఉత్పత్తిలో రాష్ట్రాన్ని దేశంలోనే ముందునిలిపాయి. కానీ జగన్ రాకతో పరిస్థితి తలకిందులై, రాష్ట్రవిద్యుత్ రంగం పూర్తిగా కుదేలైంది. ట్రాన్స్‌మిషన్ నష్టాలు 12 నుంచి 15శాతానికి మించకూడదని, అలామించే రాష్ట్రాలు తప్పనిసరిగా రైతులు వినియోగించే వ్యవసాయమోటార్లకు మీటర్లు పెట్టాలని కేంద్ర ప్రభుత్వం చెబుతోంది. రాష్ట్రంలో ట్రాన్స్‌మిషన్ సరఫరాలో జరిగే నష్టాలు 11శాతానికి మించకపోయినా జగన్ మాత్రం వ్యవసాయమోటార్లకు మీటర్లు పెట్టాల్సిందే అని ఎందుకంటున్నాడు? రైతులు ముందు విద్యుత్ బిల్లులు చెల్లిస్తే, తరువాత తమ ప్రభుత్వం తిరిగి వారికి డబ్బులిస్తుందని జగన్ చెప్పడం హాస్యాస్పదం. వృద్ధులు, వితంతువులకు సక్రమంగా పింఛన్లు, ఉద్యోగులకు సకాలంలో జీతాలు ఇవ్వలేని జగన్, రైతులకు విద్యుత్ బిల్లుల తాలూకా సొమ్ము తిరిగిచెల్లిస్తాడా? డిస్కమ్‌లలో ఎంత విద్యుత్ వినియోగిస్తున్నారు అనేది ప్రభుత్వం తెలుసుకునే అవకాశమున్నా దాన్నికాదని కేవలం అప్పులకోసమే జగన్, వ్యవసాయమోటార్లకు మీటర్లు పెట్టడానికి సిద్ధమయ్యాడు. పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్‌ను తాకట్టుపెట్టి తీసుకొచ్చే అప్పుల్ని కూడా అంతిమంగా విద్యుత్ వినియోగదారులపైనే వేయడానికి జగన్ సిద్ధమయ్యాడని రాజా మండిపడ్డారు.

**తన మనుషుల కంపెనీకి జగన్ టెండర్లు కట్టబెట్టడం దోపిడీకాదా?**

"వ్యవసాయమోటార్లకు బిగించే మీటర్లబిగింపు నిర్వహణకోసం జగన్ రెడ్డి సొంతకంపెనీ లకు టెండర్లు కట్టబెట్టాడు. రూ.6వేలకు దొరికే మీటర్లధరను రూ.29,500లుగా నిర్ణయించి ఎవరికి దోచిపెడుతున్నాడో జగన్ సమాధానంచెప్పాలి. మూడుడిస్కంల కింద రాష్ట్రంలో 18.60లక్షల వ్యవసాయమోటార్లుఉంటే, వాటికి మీటర్లు బిగించడానికి ముఖ్యమంత్రి తనమనుషుల కంపెనీల్ని మాత్రమే తెరపైకితెచ్చి, అడ్డగోలుగా టెండర్లు కట్టబెట్టాడు. అంతటితో ఆగకుండా ఇప్పటికే గృహావసరాల విద్యుత్ వినియోగదా రులపై, పరిశ్రమలపై, ఆక్వారైతులపై భారీగా విద్యుత్ ఛార్జీలభారం మోపాడు. మూడు పూటలా అన్నంపెట్టే రైతులపొట్టకొట్టే చర్యలు ముఖ్యమంత్రి మానుకోవాలని సూచిస్తు న్నాం. తండ్రిచనిపోయినప్పుడు రాష్ట్రంలోఎందరో చనిపోయారనిచెప్పి ఓదార్పుయాత్ర చేసిన జగన్, 3వేలమంది రైతులు చనిపోతే, ఒక్కకుటుంబాన్ని కూడా ఎందుకు పరా మర్శించలేదు? రైతులంటే జగన్‌కు ఎంత చిన్నచూపో, చులకనో, వ్యవసాయమంటే ఎంతఏవగింపో అతనివైఖరే చెబుతోంది. రైతుల శాపానికి గురైన ఏప్రభుత్వం, ముఖ్యమంత్రి చరిత్రలో బతికి బట్టకట్టింది లేదు." అని ఆలపాటి హెచ్చరించారు.

# రాష్ట్రాన్ని దివాళాతీసే స్థితికి సీఎం జగన్ తీసుకొచ్చారు: మాజీ మంత్రి కోండ్రు



**విశాఖపట్నం (చైతన్యరథం):** ప్రస్తుత పరిస్థితిలో రాష్ట్రం దివాలా తీసే పరిస్థితి నుంచి గట్టెక్కించి, అభివృద్ధి పథంలో నడవాలంటే అది ఒక్క తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి నారా చంద్రబాబు నాయుడు అధికారంలోకి వస్తేనే సాధ్యం అని మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఇన్‌ఛార్జ్ కోండ్రు మురళీమోహన్ అన్నారు. గురువారం నాడు విశాఖ తూర్పు నియోజకవర్గంలో భవిష్యత్తుకు గ్యారంటీ చైతన్యరథ బస్సు యాత్ర కార్యక్రమంలో పాల్గొని ప్రజా సమస్యలపై ప్రసంగించారు. ప్రతీ ఒక్క సామాజిక వర్గాన్ని దృష్టిలో పెట్టుకొని భవిష్యత్తుకు గ్యారంటీ పేరుతో రాష్ట్ర ప్రజల భవిష్యత్తుకు భరోసాను చంద్రబాబు నాయుడు కల్పించారని కోండ్రు మురళీమోహన్ అన్నారు. పేద, మధ్య తరగతి కుటుంబాలను దృష్టిలో పెట్టుకొని మహిళల కోసం మహాశక్తి 18 ఏళ్ల నుంచి 59 ఏళ్లలోపు మహిళలకు నెలకు రూ.1500 ఇంట్లో ఉండే మహిళలు ఎంత మంది ఉంటే అంతమందికీ ఆడబిడ్డనిధి,ఇంట్లో చదువుకొనే పిల్లలు ఎంతమంది ఉన్నా అందరికీ ఒక్కొక్కరికి 15 వేల చొప్పున ప్రోత్సాహకం, దీపం పథకం క్రింద ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం,మహిళలు జిల్లాలో ఎక్కడి నుంచి ఎక్కడికి ప్రయాణించినా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఇద్దరికంటే ఎక్కువ సంతానం ఉంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడానికి అనర్హులు అనే నిబంధన తొలగింపు, తాగునీటి కోసం మహిళలు ఎక్కడెక్కడి నుంచో నీరు మోసుకొంటూ తెచ్చుకోవాల్సిన అవసరం లేకుండా ఇంటింటికీ తాగునీటి కొళాయి కనెక్షన్, పేదవారిని జీవితాంతం పేదరికంలోనే ఉంచడం కాకుండా వారిని ధనికులను చేయడానికి పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్షిప్ తరహాలో ప్రజల భాగస్వామ్యంతో నిర్దిష్ట కార్యక్రమం వంటి విప్లవాత్మక మైన పథకాలు తెచ్చి మహిళలను మహారాణులుగా తీర్చి దిద్దేందుకు చంద్రబాబు శ్రీకారం చుట్టి మానిఫెస్టోతో మహిళలు ఎంతో సంతోషం వ్యక్తం చెయ్యడం గర్వించదగ్గ విషయం అన్నారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా భూ ఆక్రమణలు, దాడులు ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు చేపట్టడమే పాలనగా కొనసాగిస్తూ సీఎం జగన్ రెడ్డి పాలన కొనసాగిస్తున్నారని అన్నారు. వైసీపీ పాలనలో ఎస్సీ, ఎస్టీ, బీసీలు దగా పడ్డారన్నారని దుయ్యబట్టారు. ప్రజలకు అందుబాటులో ఉండే నిత్యావసర వస్తువుల ధరలు అమాంతం పెంచి జె టాక్సులతో ప్రజల నడ్డి విరిచారన్నారని మండిపడ్డారు. వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెట్టి రాష్ట్ర సంక్షేమం అభివృద్ధిని గాలికి వదిలేశారన్నారని, సీఎం జగన్ మోహన్ రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన మోసపు హామీలను నమ్మి ప్రజలు అధికారం కట్టబెడితే ప్రజలను నట్టేట ముంచారన్నారు. చంద్రబాబుతోనే మళ్ళీ రాష్ట్ర సంక్షేమం అభివృద్ధి అని కోండ్రు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, మహిళలు,కార్యకర్తలు అభిమానులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# శ్యామ్ మణికంఠది ముమ్మాటికీ హత్యే

- సూసైడ్ వీడియో ఒరిజినల్ కాదు, అది వైసీపీ సోషల్ మీడియా ఎడిట్ చేసిన వీడియో
- శ్యామ్ మాట్లాడుతున్నప్పుడు వెనుక అడ్రస్ పెట్టు అని కేకలు వేసిన వ్యక్తి ఎవరు
- ఈ కేసు విచారణ నిష్పక్షపాతంగా జరగాలి
- టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య డిమాండ్



అమరావతి (చైతన్యరథం): జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయని, ప్రతిరోజు హత్యలు, దోపిడీలు, మానభంగాలు, ముఖ్యంగా దళిత, వెనుక బడిన వర్గాలపై జరిగే దారుణాలను నియత్రించడం లో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో శ్యామ్ మణికంఠది సహజమరణం కాదని, ఇది ముమ్మాటికీ హత్యేనని, హత్యను ఆత్మహత్యగా చిత్రీకరించే ప్రయత్నం జరుగుతోందన్నారు. ఈ కేసు దర్యాప్తు నిష్పక్షపాతంగా జరగాల్సిన అవసరం ఉందని రామయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం మంగళగిరిలో టీడీపీ కేంద్ర కార్యాల యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో వర్ల రామయ్య మాట్లాడుతూ.. దర్యాప్తు పూర్తికాకముందే అది ఆత్మహత్య అని జిల్లా ఎస్పీతో సహా పోలీసులు ఎలా చెబుతారు? అని ప్రశ్నించారు. పోస్టుమార్టమ్ చేసిన డాక్టర్ సర్టిఫికెట్ ఇవ్వకముందే శ్యామ్ ఆత్మహత్య చేసుకున్నాడని చెప్పడం ఆ జిల్లాఎస్పీకి తగదని, అధికారపార్టీకి అంత వత్తాసుపలకడం, ఎస్పీకి మంచిదికాదని రామయ్య హితవు పలికారు. "పోలీసులు శ్యామ్ మాట్లాడిన ఒరిజినల్ వీడియోను ఇంతవరకు స్వాధీనం చేసుకోకపోవడం ఏమిటి? ఆ ఒరిజినల్ వీడియో వైసీపీలోని ఏస్థాయి నాయకుడి వద్ద ఉంది? శ్యామ్ సూసైడ్ వీడియో ఒరిజినల్ కాదు. అది వైసీపీ సోషల్ మీడియా ఎడిట్ చేసిన వీడియోగా చెప్పబడుతుంది. శ్యామ్ వీడియోలో మాట్లాడుతున్నప్పుడు అతనితోపాటు వేరొకవ్యక్తి అడ్రస్ పెట్టు అని వేసిన కేకలు వినపడుతున్నాయి. ఆ వ్యక్తిఎవరో అతనిముందే శ్యామ్ ఆత్మహత్య చేసుకున్నాడా లేదా అనేది దర్యాప్తు చేశారా? శ్యామ్ వీడియో ఒరిజినల్లా.. లేక ఎడిట్ చేసిందా అనేది తెలుసుకోవడం కోసం ఫోరెన్సిక్ లేబొరేటరీకి పంపి సర్టిఫికెట్ తీసుకున్నారా? విచారణ జరగకుండా సొంత కారణాలతో శ్యామ్ ఉరివేసుకున్నాడని పోలీసులు ఎలా చెప్పగలరు? చనిపోయిన శ్యామ్ చేతి మణికట్టు బ్లేడ్‌తో లోతుగా కోసినట్టు కనపడితే, పోలీసులు దానిగురించి ఎందుకు దర్యాప్తు చేయలేదు? ఈ కేసు దర్యాప్తు సరిగా జరగకుండా పోలీసులకు అధికారపార్టీ నాయకులు అడ్డుపడుతున్నది నిజంకాదా?" అని వర్ల రామయ్య ప్రశ్నించారు.

**పోలీసులు ఈ కేసును హత్యకేసుగా నమోదు చేయాలి**

"పోస్ట్ మార్టమ్ రిపోర్ట్ రాకముందే జిల్లాఎస్పీ, మృతుడు ఆత్మహత్య చేసుకొని చనిపోయాడని ఎలా చెప్పగలడు? ఎస్పీతో ఆవిధంగా చెప్పించిన వైసీపీనేతలు ఎవరు? ఈ కేసుని కూలంకషంగా దర్యాప్తుచేసి, అసలుముద్దాయిలను అరెస్ట్ చేసి, చనిపోయిన శ్యామ్ కుటుంబానికి న్యాయంచేయాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ రోజు శ్యామ్ మరణం.. మొన్న బాపట్ల జిల్లాలో బలహీన వర్గాలకు చెందిన అమర్నాథ్ గౌడ్ సజీవ దహనం చూస్తుంటే, రాష్ట్రంలో దళిత, వెనుకబడిన వర్గాలకు రక్షణలేదు అనేది నిజం. చనిపోయిన శ్యామ్ తో సన్నిహితంగా ఉన్నఆ యువతి ఎవరు? శ్యామ్ మరణంలో ఆమెపాత్ర గురించి పోలీసులు ఇప్పటివరకు ఎందుకు దర్యాప్తు చేయలేదు? పోలీసులు వెంటనే ఈకేసులో 174 సీఆర్పీసీ కేసుని, హత్యకేసుగా (302ఐపీసీ) నమోదుచేసి, సమగ్రంగా దర్యాప్తు చేయాలని డిమాండ్ చేస్తున్నాం." అని రామయ్య వెల్లడించారు.

## వైసీపీ హయాంలో నిర్వీర్యమైన బ్రాహ్మణ కార్పొరేషన్

- ప్రభుత్వంపై మండిపడ్డ బొండా ఉమామహేశ్వరరావు



**విజయవాడ (చైతన్యరథం) :** వైసిపి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన అనంతరం రాష్ట్రంలో బ్రాహ్మణ కార్పొరేషన్‌ను పూర్తిగా నిర్వీయం చేసిందని, టీడీపీ హయాంలో బ్రాహ్మణులకు అందించిన పథకాలు, కార్పొరేషన్ ద్వారా ఇచ్చే రుణాలు రద్దు చేయడం దారుణమని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ టీడీపీ నేత బొండా ఉమామహేశ్వరరావు వ్యాఖ్యానించారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గానికి చెందిన గార్లపాటి విజయ్‌కుమార్‌కు టీడీపీ బ్రాహ్మణ సాధికార సమితి రాష్ట్ర సభ్యులుగా నియమించడాన్ని హర్షం వ్యక్తం చేస్తూ బొండా ఉమా ప్రత్యేక శాలువాతో సత్కరించి అభినందలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... టీడీపీ హయాంలో బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా స్కాలర్ షిప్స్, పింఛన్లు, అలాగే మహిళలకు స్వయం ఉపాధి కింద రుణాలు అందించడం జరిగిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఒక లక్షా అరవై రెండు వేలమందికి 285 కోట్లు ఖర్చు పెట్టిన ఘనత ఒక్క తెలుగుదేశం ప్రభుత్వానికే చెందుతుందన్నారు. ప్రస్తుత వైసీపీ ప్రభుత్వం వచ్చాక బ్రాహ్మణ కార్పొరేషన్‌ను పూర్తిగా నిర్వీర్యం చేసి బ్రాహ్మణులకు తీరని అన్యాయం చేసిందన్నారు. వైసీపీ నాలుగేళ్ల పాలనలో సామాన్యులు బతకలేని పరిస్థితులు ఉన్నాయని, రాష్ట్రానికి పట్టిన దరిద్రం ఎప్పుడు వదలుతుందా? అని ఎదురు చూస్తున్నారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో పార్టీని గెలిపించాలని బొండా ఉమా కోరారు. ఈ కార్యక్రమంలో టీడిపి రాష్ట్ర కార్యదర్శి నవనీతం సాంబశివరావు, లుక్కా సాయిరాంగౌడ్, ఘంటా కృష్ణమోహన్, నాలం కోటేశ్వరరావు, చామర్తి రవిబాబు, నువ్వులూరి శంకర్ సాయి, సుబ్రహ్మణ్య శర్మ, కలర్స్ రామకృష్ణ, సుబ్బారావు, జీడిగుంట్ల నాగలక్ష్మి, చిలువేరు శ్రీను, జొన్నలగడ్డ సాయి,వాసు, కాశీనాధుని సుధాకర్, శంకర మనోజ్ కుమార్, గొట్టుముక్కల వెంకీ, ఎస్.కే జాన్‌వలి, బెజవాడ తిరుపతి, దెందుకూరి మురళీకృష్ణంరాజు, ఆకుల సూర్యప్రకాష్, చరణ్ సాయి తదితర నాయకులు పాల్గొన్నారు.

## టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

- గుడివాడలో ఇంటింటికి భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం చేపట్టిన రావి



గుడివాడ (చైతన్యరథం): టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని, రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే టీడీపీ అధికారంలోకి వస్తేనే సాధ్యమని గుడివాడ నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ రావి వెంకటేశ్వరరావు వ్యాఖ్యానించారు. గురువారం గుడివాడ నియోజకవర్గం నందివాడ మండలం గండేపూడి, పోనుకుమాడు గ్రామంలో "భవిష్యత్తుకు గ్యారెంటీ" కార్యక్రమంలో భాగంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. 2024లో పార్టీ అధికారంలోకి వస్తే చేపట్టబోయే పథకాల వివరాలను ప్రజలకు వివరించారు. వచ్చే ఎన్నికల మహా కురుక్షేత్రంలో టీడీపీకి మద్దతు ఇచ్చి చంద్రబాబును తిరిగి ముఖ్యమంత్రిగా చేసుకోవాలన్నారు. రాష్ట్రాన్ని తిరిగి దారిలో పెట్టే ఘనత ఒక్క చంద్రబాబుకే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దానేటి సన్యాసిరావు, గ్రామ పార్టీ నాయకులు,కార్యకర్తలు, మహిళలు, అభిమానులు పాల్గొన్నారు.

# వైసీపీ పాలనలో పెరిగిన పేదరికం

- సెంటు పట్టా పేరుతో దళితుల నుండి 12 వేల ఎకరాల భూమిని దోచుకున్నారు
- పేదరిక నిర్మూలనకే టీడీపీ మినీ మేనిఫెస్టో
- ప్రజా చైతన్య యాత్రలో టీడీపీ నేతలు

**వైసీపీ నాలుగేళ్ల పాలనలో పేదలు మరింత దిగజారి నిరుపేదలుగా మారిపోయారని టీడీపీ నేతలన్నారు. పేదలను ధనికుల్ని చేయాలన్నదే టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు లక్ష్యమని, టీడీపీ మినీ మ్యానిఫెస్టోతో ప్రజల జీవితాల్లో మార్పులు ఖాయమని అన్నారు. గురువారం రాష్ట్రంలోని పలు నియోజకవర్గాల్లో టీడీపీ నేతలు భవిష్యత్తుకు గ్యారంటీ పేరుతో ప్రజా చైతన్య బస్సు యాత్రను చేపట్టారు. ఇందులో భాగంగా టీడీపీ మహానాడు వేదికగా ప్రకటించిన మినీ మేనిఫెస్టోపై ప్రజలకు వివరించారు. టీడీపీ నేతలు చేపట్టిన బస్సు యాత్ర వివరాలు ఈ విధంగా ఉన్నాయి**

**జోన్:-1 పరిధిలో:**

రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న భవిష్యత్ గ్యారంటీ బస్సు యాత్ర గురువారం విశాఖ దక్షిణ నియోజకవర్గంలో జరిగింది. దక్షిణ నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ గండి బాబ్జి నేతృత్వంలో జ్ఞానాపురం ఎర్నిమాంబ ఆలయంలో అమ్మవారికి పూజలు చేసి యాత్ర ప్రారంభించారు ఆలయం వద్ద నుండి వైసీపీ ప్రభుత్వం మూసివేసిన సెంట్ పీటర్ ఎయిడెడ్ పాఠశాల వద్దకు వెళ్లి స్వీయ చిత్రం తీసుకున్నారు అక్కడి నుండి చెత్త పేరుకుపోయిన ఎర్రిగెడ్డ వద్దకి వెళ్లి స్వీయ చిత్రం తీసుకున్నారు. అక్కడి నుండి బయలుదేరి పూర్ణ మార్కెట్ చేరుకొని దుర్గమ్మ అమ్మవారిని దర్శించుకుని జగదాంబ కూడలి మీదుగా జిల్లా పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా బాబ్జి మాట్లాడుతూ గత నాలుగేళ్లుగా ఈ రాష్ట్ర ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని, సంక్షేమం కుంటుపడిందన్నారు. రాష్ట్ర ప్రజల భవిష్యత్తులో దృష్టిలో పెట్టుకొని వారి సంక్షేమాన్ని కాంక్షిస్తూ రాష్ట్రవ్యాప్తంగా భవిష్యత్ గ్యారంటీ బస్సులను చంద్రబాబునాయుడు గారు ప్రారంభించారని చెప్పారు. బస్సు యాత్రలో మాజీ మంత్రులు గంటా శ్రీనివాసరావు బండారు సత్యనారాయణ మూర్తి, కొండ్రు మురళీ మోహన్ విశాఖ పార్లమెంటు పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్సీలు దువ్వారపు రామారావు, వేపాడ చిరంజీవి రావు శాసనసభ మాజీ సభ్యురాలు కోళ్ల లలిత కుమారి, ఇన్చార్జిలు పీవిజి కుమార్, కోరాడ రాజబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి పాశర్ల ప్రసాద్, రాష్ట్ర నాయకులు ఎంవీవి ప్రసాదు, విఎస్ఎన్ మూర్తి యాదవ్, కార్పొరేటర్ గొల్లగాని వీరారావు బుజ్జి, గోడి నరసింహ చారి, కేదారి లక్ష్మి, రాజమండ్రి నారాయణ, గాడు అప్పలనాయుడు, చిక్కాల విజయబాబు, గండి రవికుమార్, విల్లూరి చక్రవర్తి, పివి రమణరావు, వలిశెట్టి తాతాజీ, ఉరుకూటి డెవిడ్, నక్క లక్ష్మణ్ రావు, గనగళ్ల సత్య, పుక్కల రాజేశ్వరి, పంపని రాజ్యలక్ష్మి, మజ్జి త్రినాధరావు, ఇరోతి చినకుమార్, పొదుగు కుమార్, అనసూరి మధు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పాల్గొన్నారు.



**జోన్ 2 పరిధిలో:**

తెలుగుదేశం మినీ మేనిఫెస్టో ప్రచారంలో భాగంగా చైతన్య రథయాత్ర రాజమహేంద్రవరం నగరంలో గురువారం నిర్వహించారు. టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు ఆధ్వర్యంలో పుష్కరాల రేవులో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించిన అనంతరం ర్యాలీ ప్రారంభించారు. మున్సిపల్ కాంప్లెక్స్ ఎదుట అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. దేవీచౌక్, గణేష్ చౌక్, వై. జంక్షన్, స్వతంత్ర హాస్పిటల్స్ మీదుగా మూలగొయ్యి ఎన్టీఆర్ కాలనీ వరకూ చైతన్యరథ యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ముఖ్య అతిధిగా పాల్గొన్న శాసనమండలిలో ప్రతిపక్ష నేత యనమల రామకృష్ణుడు గారు మాట్లాడుతూ వైసీపీ పాలనలో రాష్ట్రంలో పేదరికం పెరిగిపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి జగన్, ఆయన మంత్రివర్గ సహచరులు, వైసీపీ ఎమ్మెల్యేలు రాష్ట్రాన్ని నిలువునా దోచేశారని ఆరోపించారు. వైసీపీ చేతగాని పాలన మూలంగా ధనికులు మరింత ధనికులవుతుంటే, పేదలు నిరుపేదలుగా మారిపోయారని అయన అవేదన వెలిబుచ్చారు. తెలుగువారి ఆత్మగౌరవ పరిరక్షణ కోసం నాడు ఎన్టీఆర్ టిడిపిని స్థాపించారని, నేడు తెలుగువారి భవిష్యత్ తీర్చిదిద్దడం కోసం చంద్రబాబు శ్రమిస్తున్నారని చెప్పారు. విద్యా వ్యవస్థను జగన్ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందన్నారు. రాష్ట్ర అదాయం పెరిగిందని ఆర్థిక మంత్రి బుగ్గన చెబుతున్నారని, ఆదాయం పెరిగితే అప్పులెందుకు చేస్తున్నారని యనమల ప్రశ్నించారు. జగన్ సర్కారు గద్దె దిగువగా మన రాష్ట్రానికి 12.5 లక్షల కోట్ల అప్పులుంటాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వివిధ వర్గాలకు ఇచ్చే పెన్షన్లలో కోతలతో ఒక్కొక్కరికి రూ.18 వేలు నష్టం వాటిల్లిందన్నారు. పేదరిక నిర్మూలన కోసమే టిడిపి సూపర్ సిక్స్ మినీ మేనిఫెస్టో ప్రకటించిందన్నారు. సమాజంలో ప్రధాన వర్గాలైన యువత, మహిళలు, రైతుల ఆర్థిక ప్రగతి కోసం ఈ మినీ మేనిఫెస్టోలో పెద్దపీట వేశామని తెలిపారు. వైసీపీ పాలనలో కొత్త పరిశ్రమలు, కంపెనీలు రాక, ఉన్నవి కూడా ఇతర రాష్ట్రాలకు తరలిపోవడం వల్ల యువత నిరుద్యోగంతో అల్లాడిపోతోందని అన్నారు. పొరుగు రాష్ట్రాలకు ఉపాధి కోసం వలస పోవాల్సిన దుస్థితిని మన రాష్ట్ర యువత ఎదుర్కొంటున్నారని యనమల విచారం వ్యక్తం చేశారు. టిడిపి పాలనలో నిరుద్యోగ యువతకు రూ.2500 భృతి ఇచ్చామని, దాదాపు 12 లక్షల ఉద్యోగాలు ఇచ్చామని తెలిపారు. వైసీపీ పాలనలో ఫిష్ స్టాళ్ళు, మటన్ షాపుల ఉద్యోగాలే దక్కాయన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే నిరుద్యోగులకు రూ.3000 భృతి ఇస్తామని, రామన్న ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని ప్రకటించారు. మహిళలకు మహాశక్తి, తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ పథకాల గురించి యనమల వివరించారు. రైతులకు వ్యవసాయ పెట్టుబడి సాయం కోసం అన్నదాత పథకంలో రూ.20 వేలు ఇస్తామన్నారు. బిసిలకు ప్రత్యేక రక్షణ చట్టం తెస్తామన్నారు. ఇది శాంపిల్ మేనిఫెస్టో మాత్రమేనని, దసరా నాటికి అన్ని వర్గాల సంక్షేమానికి హామీలతో పూర్తిస్థాయి మేనిఫెస్టోను అందుబాటులోకి తెస్తామన్నారు. రాష్ట్రంలో దోచుకున్న సంపదంతా జగన్ ఇడుపులపాయలో దాచుకున్నాడని, అందుకే రెండు వేల రూపాయల నోట్ల రద్దుకు టిడిపి ప్రతిపాదించిందని తెలిపారు. ఎన్నికలలో ధన ప్రలోభాలకు లొంగి ఓటు వేస్తే పేదలు ఇంకా పేదలయిపోతారని హెచ్చరించారు. పేదలు ధనికులుగా మారాలంటే మళ్ళీ చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని చెప్పారు.

15లో





చైతన్యరథం

# వైసీపీ పాలనలో పెరిగిన పేదరికం

(14వ పేజీ తరువాయి)
టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు, రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ.. వైసీపీ పాలనలో రాష్ట్రం సర్వనాశనమైపోయిన తరుణంలో మన భవిష్యత్తుకు గ్యారంటీ ఇస్తూ చంద్రబాబు మినీ మేనిఫెస్టో ప్రకటించారని తెలిపారు. వృద్ధులు, వికలాంగులకు పెన్షన్ రూ.30 ఇచ్చే కార్యక్రమానికి ఈ మూలగొయ్యిలోనే ఎన్టీఆర్ శ్రీకారం చుట్టిన విషయాన్ని గుర్తు చేశారు. టిడిపి కట్టిన టిడ్కో ఇళ్ళకు వైసీపీ రంగులు వేసుకోవడం మినహా జగన్ రెడ్డి సాధించింది ఏమీ లేదన్నారు. ఆవ భూముల్లో ఇళ్ళ పట్టాలు ఎవరికి ఉపయోగం అని ప్రశ్నించారు. విద్యుత్ వినియోగం సాకుగా చూపి పెన్షన్, రేషన్ కార్డులు రద్దు చేయడాన్ని ఆయన తప్పుబట్టారు. ఏడుసార్లు కరెంట్ ఛార్జీలు పెంచిన ఘనుడు జగన్ రెడ్డి అన్నారు. చంద్రబాబు అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాలు రద్దు చేస్తారని వైసీపీ దుష్ప్రచారం చేస్తోందన్నారు. జగన్ మాదిరి అప్పులు తెచ్చి కాకుండా సంపద సృష్టించి చంద్రబాబు సంక్షేమ పథకాలు అందిస్తారని చెప్పారు. మినీ మేనిఫెస్టోలోని ఆరు అంశాల గురించి గోరంట్ల స్పష్టంగా వివరించారు. సొంత బాబాయినే గొడ్డలితో చంపి గుండెపోటు అని చెప్పిన జగన్ ఆ తర్వాత చంద్రబాబే చంపించారని తప్పుడు ప్రచారం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. కోడికత్తి డ్రామా గురించీ వివరించారు.

టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి పితాని సత్యనారాయణ మాట్లాడుతూ జగన్ పాలనలో అక్రమాలు, అరాచకాలు అడ్డూ, అదుపూ లేకుండా ఉందని మండిపడ్డారు. జగన్మోహన రెడ్డి ప్రభుత్వాన్ని గద్దె దింపడానికి అందరం సమష్టిగా పని చేద్దామన్నారు. టిడిపి మహానాడులో చంద్రబాబు ప్రకటించిన మినీ మేనిఫెస్టోతో వైసీపీ గుండెల్లో రైళ్ళు పరుగెడుతున్నాయని అన్నారు. సూపర్ సిక్స్ లాంటి పథకాలను ఇంటింటికీ ప్రచారం చేయాలని ఆయన కార్యకర్తలను కోరారు. బటన్ నొక్కడాలు తప్ప జగన్ పాలనలో ప్రగతి లేదన్నారు. ఇసుక, మద్యం మాఫియాలు రాష్ట్రాన్ని పాలిస్తున్నాయన్నారు. పోలీసులను అడ్డుపెట్టుకుని ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు పెడుతున్న సిఎం జగన్ అని మండిపడ్డారు. జగన్ పాలనపై చంద్రబాబు రాజీ లేని పోరాటం చేస్తున్నారని, లోకేష్ యువగళంతో ప్రజలలో చైతన్యం తెస్తున్నారని చెప్పారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కూడా జనంలోకి వచ్చి వైసీపీ అక్రమాలను ఎండగడుతున్నారని అన్నారు. అబద్ధాల మంత్రులు రోజుకొకరు రోడ్డెక్కి చంద్రబాబును, లోకేష్ బాబును, పవన్ కళ్యాణ్ ను తిట్టిన తిట్టు తిట్టకుండా తిడుతున్నారని, వీళ్ళందరికీ సకల శాఖల మంత్రి సజ్జల రామకృష్ణారెడ్డి మార్గదర్శకత్వం చేస్తున్నారని విమర్శించారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ... పేదలకు సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిన చరిత్ర టిడిపికే దక్కిందన్నారు. పేదలకు పక్కా ఇళ్ళు ఇచ్చేందుకు టిడిపి హయాంలో టిడ్కో ఇళ్ళు 90 శాతం పూర్తి చేశామని, వైసీపీ నాలుగేళ్ల పాలనలో 10 శాతం టిడ్కో ఇళ్ళు పూర్తి చేయలేకపోయారని ఆయన విమర్శించారు. టిడ్కో ఇళ్ళ లబ్ధిదారుల మీద మూడు లక్షల చొప్పున జగన్ అప్పు తీసుకున్నారని మండిపడ్డారు. జగనన్న కాలనీలంటూ ఇళ్ళ స్థలాలిచ్చిన చోట ఇల్లు కట్టుకునే పరిస్థితి లేదన్నారు. రాజమండ్రి వాసులకు ఆవభూముల్లో పట్టాలివ్వడాన్ని, ఆ భూములలో కోట్లాది రూపాయల దోపిడీ చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. వైసీపీ దుర్మార్గాలను ప్రశ్నించినందుకే ఆదిరెడ్డి కుటుంబంపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారని ఆయన మండిపడ్డారు. కుప్పంలో చంద్రబాబును లక్ష ఓట్ల మెజారిటీతో గెలిపించేందుకు అక్కడ పార్టీ యంత్రాంగం ప్రణాళిక సిద్ధం చేస్తోందని, అదే మాదిరి రాజమండ్రి అర్బన్ నియోజకవర్గంలోనూ లక్ష ఓట్ల మెజారిటీతో గెలవాలని పిలుపునిచ్చారు.

టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు మాట్లాడుతూ.. వైసీపీ ప్రజా వ్యతిరేక విధ్వంసక పాలన సాగిస్తోందని మండిపడ్డారు. వ్యవస్థలను జగన్ రెడ్డి తన చేతుల్లోకి తీసుకుని ప్రభుత్వ ఆస్తులు దోచుకుంటున్నారని, ప్రైవేటు ఆస్తులను కబ్జా చేస్తున్నారని ఆరోపించారు. దళిత డాక్టర్ సుధాకర్ కరోనా సమయంలో మాస్క్ అడిగినందుకు ఆయనను పిచ్చివాడిని చేసి చంపేశారన్నారు. ఇసుక అక్రమ రవాణాను ప్రశ్నించిన దళిత యువకుడు వరప్రసాద్ కు శిరోముండనం చేశారని ఆయన మండిపడ్డారు. దుర్మార్గమైన వైసీపీ పాలనకు చరమగీతం పాడాలని ఆయన పిలుపునిచ్చారు.

తూర్పుగోదావరి జిల్లా టిడిపి అధ్యక్షుడు, మాజీ మంత్రి కెఎస్ జవహర్ మాట్లాడుతూ.. దళితులు, బిసిలకు సంక్షేమ పథకాలు రద్దు చేసి వేధింపులకు గురి చేస్తున్న జగన్ రెడ్డికి ప్రజలు గుణపాఠం చెప్పాలని కోరారు. ఒక్క ఛాన్స్ అని అడిగిన జగన్ రెడ్డిని ఈ ప్రజలు నమ్మి ఓటేసినందుకు ఈ రాష్ట్రాన్ని 40 ఏళ్ల వెనక్కు తీసుకుపోయారని ఆయన విమర్శించారు.

రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ .. వైసీపీ పాలనలో అన్నదాత రైతన్న అనేక ఇబ్బందులు పడుతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. పండించిన పంట అమ్ముకోవడానికి కూడా రైతుకు అవకాశం లేదన్నారు. రైతన్నను ఆదుకోవడానికే అన్నదాత పథకాన్ని టిడిపి మేనిఫెస్టోలో ప్రకటించారని తెలిపారు. సూపర్ సిక్స్ కొట్టినట్టు చంద్రన్న ప్రకటించిన పథకాలను ఇంటింటికీ తిరిగి ప్రచారం చేయాలని, ప్రజల భవిష్యత్తుకు గ్యారంటీ ఇద్దామని చెప్పారు.

ఈ సభలో మాజీ ఎమ్మెల్యేలు పెందుర్తి వెంకటేష్, బండారు సత్యానందరావు, బూరుగుపల్లి శేషారావు, ఎస్.వి.ఎస్.ఎన్. వర్మ, ఆరుమిల్లి రాధాకృష్ణమూర్తి, మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్, ప్రత్తిపాడు నియోజకవర్గ టిడిపి ఇంఛార్జి వరుపుల సత్యప్రభ, రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శులు శిష్టా లోహిత్, యర్రా వేణుగోపాలరాయుడు, డొక్కా నాథ్‌బాబు, రాష్ట్ర కార్యదర్శులు కాశి నవీన్ కుమార్, వాసిరెడ్డి రాంబాబు, పెచ్చెట్టి బాబు, బిసి ఫెడరేషన్ శెట్టిబలిజ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ కుడుపూడి సత్తిబాబు, రాష్ట్ర తెలుగుమహిళ ప్రధానకార్యదర్శి మజ్జి పద్మ, నగర టిడిపి అధ్యక్షులు రెడ్డి మణి, కొవ్వూరు నియోజకవర్గ టిడిపి నాయకులు జొన్నలగడ్డ చౌదరి, కంఠమాల రామకృష్ణ, ఆరుమిల్లి వీరరాఘవులు, జోన్-2 టిడిపి మీడియా కోఆర్డినేటర్ బోళ్ళ సతీష్ బాబు, జిల్లా తెలుగుయువత అధ్యక్షులు కందుల రాయుడు, నర్సాపురం పార్లమెంట్ తెలుగురైతు అధ్యక్షులు పాతూరి రామప్రసాద్ చౌదరి, నగర తెలుగుమహిళ అధ్యక్షురాలు కోసూరి చండీప్రియ, టిడిపి నాయకులు కోనేరు వివేక్, తదితరులు పాల్గొన్నారు.

**జోన్ 3 పరిధిలో:**

"భవిష్యత్తుకు గ్యారెంటీ" కార్యక్రమంలో భాగంగా సత్తెనపల్లి నియోజకవర్గంలో మాజీ మంత్రి, టిడిపి సీనియర్ నాయకులు కన్నా లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో కొండమోడు గ్రామం నుంచి బస్సు యాత్రకు నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఉదయం 11 గంటలకు మొదలైన బస్సు యాత్ర కొండమోడు గ్రామం నుంచి నకరికల్లు లో గత టిడిపి హయాంలో వివిధ మొదలుపెట్టిన అభివృద్ధి పనులు, రాజుపాలెంలో నిరుపయోగంగా మారిన పైప్ లైన్ల సామాగ్రిని పరిశీలించారు. అనంతరం నెమలిపురిలోని వృక్షాంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నకరికల్లులో భారీ గజమాలతో తెదేపా నాయకులు, కార్యకర్తలు స్వాగతం పలికారు. అనంతరం నకరికల్లు వద్ద గోదావరి-పెన్నా నదుల అనుసంధాన ప్రాజెక్టు పైలాన్‌ను, సత్తెనపల్లి పట్టణంలోని టిడ్కో ఇళ్లు, క్రీడా వికాస కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం సాయంత్రం 5 గంటలకు సత్తెనపల్లి పట్టణంలోని ఓ ఫంక్షన్ హాలలో మేధావుల సదస్సు నిర్వహించారు. అనంతరం సాయంత్రం 7 గంటలకు సత్తెనపల్లి పట్టణం నుంచి ఫనిదం గ్రామంలో ఏర్పాటు చేసిన రచ్చబండ సభా స్థలానికి ర్యాలీగా చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు జీవి ఆంజనేయులు, మాజీ మంత్రులు ప్రత్తిపాటి పుల్లారావు, నక్కా ఆనందబాబు, ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, గుంటూరు జిల్లా అధ్యక్షుడు తెనాలి శ్రావణ్ కుమాం, మాజీ ఎమ్మెల్యేలు యరపతినేని శ్రీనివాసరావు, కొమ్మాలపాటి శ్రీధర్, ఇంచార్జిలు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి, చదలవాడ అరవింద్ బాబు , రాష్ట్ర నాయకులు గుంటుపల్లి నాగేశ్వరరావు.

16లో





రాష్ట్రీయం

చైతన్యరథం

# వైసీపీ పాలనలో పెరిగిన పేదరికం

**నేటి(30-06-2023) భవిష్యత్తుకు గ్యారంటీ టీడీపీ బస్సు యాత్రల వివరాలు**

**జోన్-1:** విశాఖ పార్లమెంట్‌లోని విశాఖపట్నం నార్త్ నియోజకవర్గం మాధవవరం రోడ్డులోని మారియట్ హెూటల్ నుంచి బస్సు యాత్ర ప్రారంభమవుతుంది.

**జోన్-2:** రాజమండ్రి పార్లమెంట్‌లోని అనపర్తి నియోజకవర్గంలోని పెదపూడి మండలం గొల్లల మామిదాద నుంచి బస్సు యాత్ర ప్రారంభమవుతుంది.

**జోన్-3:** నరసరావుపేట పార్లమెంట్‌లోని పెదకురపాడు నియోజకవర్గంలో అచ్చంపేట మండలం పెదపాలెం గ్రామం నుంచి బస్సు యాత్ర ప్రారంభమవుతుంది.

**జోన్-4:** నెల్లూరు పార్లమెంట్‌లోని ఉదయగిరి నియోజకవర్గంలో ఉదయగిరి హాస్పిటల్ సెంటర్ నుంచి బస్సు యాత్ర ప్రారంభమవుతుంది.











(15వ పేజీ తరువాయి)

గోనుగుంట్ల కోటేశ్వరరావు, దారు నాయక్, దాసరి రాజా మాష్టర్, భీమినేని వందనా దేవి, కనుమూరి బాజీ, చోట శ్రీను, తాత జయప్రకాష్ నారాయణ, సలగల రాజశేఖర్, మానుకొండ శివ ప్రసాద్, చిట్టా బత్తిన చిట్టి బాబు, మన్నెం శివనాగ మల్లేశ్వరరావు, భీమవరపు సుబ్బారావు, సీనియర్ నాయకులు నాగోతు సౌరయ్య, ఎలినేడి రామస్వామి, గుంటూరు జిల్లా తెలుగు యువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ, పల్నాడు జిల్లా తెలుగు యువత అధ్యక్షులు కుమ్మేత కోటిరెడ్డి, టి.ఎన్.ఎస్.ఎఫ్ అధ్యక్షులు కూరపాటి హనుమంతరావు, తదితరులు పాల్గొన్నారు. రాత్రి 8 గంటలకు సత్తెనపల్లి రూరల్ ఫనిధం గ్రామంలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. కార్యప్రకమంలో టీడీపీ మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ.. గోదావరి-పెన్నా నదుల అనుసంధాన ప్రాజెక్టు పనులకు 2018లో తెదేపా ప్రభుత్వ హయాంలో శంకుస్థాపన చేశామని, దీంతో గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో తాగునీటి సౌకర్యంతో పాటు 9.61 లక్షల ఎకరాల భూములు సస్యశ్యామలమవుతాయన్నారు. తెదేపా హయాంలో ప్రాజెక్టు నిర్మాణానికి తరలించిన సామగ్రి కూడా తుప్పుపడుతోందని, రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి అంబటి రాంబాబు నియోజకవర్గం లోనే ప్రాజెక్టు ఉందనే విషయం మరచిపోయారన్నారు. తక్షణమే పైలట్ ప్రాజెక్టు కింద పనులు చేపట్టాలని తెదేపా తరఫున డిమాండ్ చేస్తున్నామన్నారు.

మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. దార్శనికుడు చంద్రబాబు సారథ్యంలో టీడీపీ ప్రభుత్వం పేదల పట్ల ప్రేమతో నియోజకవర్గంలో టిడ్కో గృహాలను నిర్మిస్తే, ఈ సైకో జగన్ సారథ్యంలో వైసీపీ ప్రభుత్వం ఆ టిడ్కో ఇళ్లు నాలుగేళ్లుగా పేదలకు ఇవ్వకుండా పైశాచిక ఆనందం పొందుతున్నారన్నారు. అధినేత ప్రకటించిన మ్యానిఫెస్టోలో మహిళలకు పెద్ద పీట వేశారని, సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తారన్నారు. ఈ జగన్ రెడ్డి అమ్మఒడి అని చెప్పి మహిళలను మోసం చేశారని, ఇప్పటికీ 4 సార్లు కరెంట్ బిల్లులు పెంచారని, రాబోయే ఎన్నికల్లో తెదేపా విజయం సాధిస్తుందని, ఈ వైసిపి ప్రభుత్వం నిలిపి వేసిన అభివృద్ధి పనులను పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేస్తామన్నారు.

పల్నాడు జిల్లా టీడీపీ పార్టీ అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ... ఈ వైసిపి ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో అరాచకాలకు అడ్డులేకుండా పోయిందన్నారు. భవిష్యత్తుకు గ్యారంటీలో భాగంగా ప్రకటించిన మెనిఫెస్టో ద్వారా తెదేపా అధికారం లోకి రాగానే ప్రతి కుటుంబానికి మేలు జరుగుతుందని, రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు., గత టిడిపి ప్రభుత్వ హయాంలో దివంగత నేత కోడెల శివప్రసాదరావు సత్తెనపల్లి నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశారని, అదే స్ఫూర్తితో సీనియర్ నాయకులు కన్నా లక్ష్మీ నారాయణ అందరూ ఆదరించి రాబోయే ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు.

---

## భోగస్ ఓటర్ల ఏరివేత యువ ఓటర్లు నమోదు అత్యంత కీలకం: పులివర్తి సుధారెడ్డి

**చిత్తూరు (చైతన్యరథం) :** ఓటరు జాబితాలో నుంచి బోగస్ ఓటర్ల ఏరివేత, మరణించిన వారి పేర్ల తొలగింపు, యువ ఓటర్లు నమోదు ప్రక్రియనే టీడీపీకి గెలుపుకు అత్యంత ప్రాధాన్యం ఇస్తుందని చిత్తూరు పార్లమెంటరీ అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధారెడ్డి అన్నారు. గురువారం చంద్రగిరి పట్టణంలోని ఆకుతోట వీధి, రెడ్డివీధుల్లో బూత్ కన్వీనర్లు క్లస్టర్ ఇన్‌ఛార్జ్‌లతో పులివర్తి సుధారెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. ఓటర్ల జాబితా ప్రక్షాళనకు బూత్ కన్వీనర్లు క్లస్టర్ ఇన్చార్జులు నడుంబిగించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశానుసారం మరణించిన ఓటర్ల వివరాలను సేకరించి వారి పేర్లను జాబితా నుంచి తొలగించేలా చర్యలు తీసుకోవాలని సుచించారు. అదే సమయంలో ఇంటింటికీ వెళ్లి ఓటర్ల పేర్లను పరిశీలించేలా ప్రణాళికలు సిద్ధం చేసు కోవాలని చెప్పారు. బోగస్ ఓట్లు గుర్తించి పార్టీ దృష్టికి తీసుకురావాలని కోరారు. స్థానిక నేతల సహాయంతో ఓటరు వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని దిశానిర్దేశం చేశారు. ఓటరు వెరిఫికేషన్ ప్రక్రియ ప్రస్తుతం అత్యంత కీలకమని పులివర్తి సుధారెడ్డి అన్నారు. ఓటమి భయంతో అధికార పార్టీ అధికార దుర్వినియోగానికి పాల్పడవచ్చన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. అత్యంత అప్రమత్తతతో వ్యవహరించి ఓటరు జాబితా నమోదు సజావుగా జరిగేలా చర్యలు తీసుకుంటే భారీ మెజారిటీతో గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని పక్కా ప్రణాళికతో ముందుకెళ్లాలని పులివర్తి సుధారెడ్డి బూత్ కన్వీనర్లు, క్లస్టర్ ఇన్చార్జులు, పార్టీ క్యాడర్ కు సూచించారు.



# బక్రీద్ పండుగ రోజు ముస్లిం సోదరుడి అక్రమ అరెస్టా?

**- మాచర్లలో అన్వర్ బాషా అరెస్ట్‌పై చంద్రబాబు మండిపాటు**



మాచర్లలో టీడీపీ కార్యకర్త సయ్యద్ అన్వర్ బాషా అరెస్టు జగన్ రెడ్డి ఫాసిస్టు పాలనకు నిదర్శనమని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు మండిపడ్డారు. ఇది ప్రజాస్వామ్య ప్రభుత్వమా.. లేక రాక్షస రాజ్యమా.. మీరు మనుషులేనా.. మీకు మానవత్వం ఉందా.. ఒక ముస్లిం సోదరుడిని బక్రీద్ పండుగ రోజు తప్పుడు కేసు పెట్టి అరెస్టు చేస్తారా? ఎప్పుడో ఎక్కడో జరిగిన వివాదంతో ముడిపెట్టి.. ఏకంగా హత్యాయత్నం కేసు పెట్టి పండుగ పూట జైలుకు పంపుతారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. తండ్రిని పోలీసులు తీసుకువెళుతుంటే తల్లడిల్లుతున్న ఆ బిడ్డకు మీరు ఏం సమాధానం చెపుతారు? ఈ వికృత రాజకీయ క్రీడకు, అమానవీయ పోకడలకు మీరు, మీ పార్టీ నేతలు ఇంతకంటే ఎక్కువ మూల్యం చెల్లిస్తారు. బక్రీద్ నాడు అరెస్టుతో ఒక ముస్లిం కుటుంబాన్ని క్షోభకు గురి చేసిన పాపం పోలీసులను, కుట్ర చేసిన వైసీపీ నేతలను వెంటాడుతుంది. ముస్లిం సమాజం మీ చర్యను గమనిస్తోంది. మీకు గట్టిగా బుద్దిచెపుతుందని ట్విట్టర్‌లో చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# నాయకుడిగా చంద్రబాబు ప్రస్థానం ఎవరూ ఆపలేనిది

**- అపోలో ఛైర్మన్ డాక్టర్ ప్రతాప్ రెడ్డి**



**అమరావతి (చైతన్యరథం) :** టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడుపై అపోలో ఆస్పత్రి ఛైర్మన్ డాక్టర్ ప్రతాప్‌రెడ్డి ప్రసంశల జల్లు కురిపించారు. హైదరా బాద్‌ను అంతర్జాతీయ నగరంగా తీర్చిదిద్ద డంలో చంద్రబాబు కీలక పాత్ర పోషించా రని, హైదరాబాద్, ఆంధ్ర ప్రదేశ్‌కు పరిశ్రమలు తెచ్చేందుకు మమ్మల్ని కూడా అమెరికా తీసుకెళ్లారు. ఆ సమయంలో చంద్రబాబు పనితీరు చూశానని, రోజుకు 14 గంటలపాటు చంద్రబాబు పనిచేసే వారని ప్రతాప్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ ఈ స్థాయిలో అభివృద్ధి చెందడానికి చంద్రబాబు చేసిన కృషి కారణమని, హైటెక్ సిటీ చంద్రబాబు డ్రీమ్ ప్రాజెక్టు అని అన్నారు. అమెరికా అధ్యక్షుడు బిల్ క్లింటన్‌ను హైదరాబాద్‌కు తీసుకువచ్చా రని, అసమయంలో అపోలో తరపున శాటిలైట్ టెలీ మెడిసిన్ స్టాల్‌ను అక్కడ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. చంద్రబాబు చేపట్టిన కార్యక్రమాన్ని క్లింటన్ ప్రసంశించారని, హైటెక్ మెడిసిన్ మారుమూల ప్రాంతాల ప్రజలకు ఉపయుక్తంగా ఉంటుందని చెప్పారు. మా సొంత జిల్లా చిత్తూరుకు చంద్రబాబు చాలా చేశారని, చంద్రబాబు ఒక పని చేశారంటే అది కచ్చితంగా ప్రజల జీవితాల్లో ప్రగతిని నింపుతుందన్నారు. చంద్రబాబు అంచెలంచెలుగా ఎదిగి జాతీయస్థాయి నేత అయ్యారని, నాయకుడిగా చంద్రబాబు ప్రస్థానం ఎవరూ ఆపలేనిదని కర్తించారు. చంద్రబాబు ఇంకెంతో సాధించాలని.. భగవంతుడి ఆశీస్సులుండాలని కోరుకుంటున్నానని అపోలో ఛైర్మన్ డా.ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు.

# నెల్లూరు సిటీ నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్‌గా పొంగూరు నారాయణ

**- నిర్ణయం తీసుకున్న అధినేత చంద్రబాబు -**

**- రాష్ట్ర కమిటీలో మరో 14 మందికి అదనంగా చోటు -**

**- వెల్లడించిన టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు -**



**అమరావతి (చైతన్యరథం) :** నెల్లూరు సిటీ నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్‌గా పొంగూరు నారాయణను నియమిస్తూ టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు గురవారం రాత్రి రాష్ట్ర పార్టీ అధ్యక్షులు ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. కర్నూలు పార్లమెంట్ అధ్యక్షులుగా బి.టి నాయుడు, నంద్యాల పార్లమెంట్ అధ్యక్షులుగా మల్లెల రాజశేఖర్ గౌడ్‌లను నియమించారు. మరోవైపు టీడీపీ రాష్ట్ర కమిటీలో అదనంగా మరో 14 మందికి చోటు కల్పించింది పార్టీ అధిష్టానం. సెంట్రల్ కమిటీ వైస్ ప్రెసిడెంట్‌గా వి. మాధవి నాయుడు, సెంట్రల్ కమిటీ సెక్రటరీగా కేసాని వీరేష్, స్టేట్ పార్టీ జనరల్ సెక్రటరీలుగా సోమిశెట్టి వెంకటేశ్వర్లు, కోటంరెడ్డి శ్రీనివాసలు రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధిగా సారిపల్లె రాజేష్, స్టేట్ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా బచ్చుల సుబ్రమణ్యం, కే. సుధాకర్, గాజుల అధీనా, స్టేట్ పార్టీ సెక్రటరీలుగా దొడ్డపనేని రాజు నాయుడు, ఒమ్మి సన్యాసి రావు, బొబ్బురి వెంగళరావు, కురబా శివబాబు, గొంపా కృష్ణ, దామపూరి భాస్కర్ యాదవ్ లకు చోటు కల్పించారు.



యువగళం పాదయాత్రలో ఏకలవ్యుని చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్

# బక్రీద్ రోజున మైనారిటీ నేతను అక్రమంగా తీసుకెళతారా?

**- పోలీసుల తీరుపై టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నజీర్ మండిపాటు**

బక్రీద్ పర్వదినాన టీడీపీ మైనారిటీ నాయకుడిని అక్రమంగా పోలీసులు తీసుకువెళ్లడంపై తెలుగుదేశం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ నజీర్ మండిపడ్డారు. పల్నాడు జిల్లా మాచర్ల పట్టణానికి చెందిన టీడీపీ మైనార్టీ నాయకుడు సయ్యద్ అన్వర్ బాషాను బుధవారం రాత్రి పోలీసులమని చెబుతూ మఫ్టీలో వచ్చిన గుర్తు తెలియని వ్యక్తులు తీసుకువెళ్లారని కుటుంబసభ్యులు ఆరోపించిన నేపథ్యంలో నజీర్ తీవ్రంగా స్పందిస్తూ రాష్ట్రంలో రోజు రోజుకూ శాంతిభద్రతలు క్షీణిస్తున్నాయన్నారు. ముస్లింలకు పర్వదినమైన బక్రీద్ రోజున మైనారిటీ నాయకుడిని పోలీసులు కిడ్నాప్ చెయ్యడం దారుణమని, వెంటనే సయ్యద్ అన్వర్ బాషాను కుటుంబ సభ్యులకు అప్పగించాలని నజీర్ డిమాండ్ చేసారు. రాష్ట్రంలో రోజు రోజుకు మైనారిటీలపై దాడులు పెరిగిపోతున్నాయని, ప్రతి రోజు రాష్ట్రంలో ఎక్కడో ఇకచోట మైనార్టీలపై దాడులు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మైనార్టీలపై ప్రభుత్వం,పోలీసుల వైఖరి మార్చుకోకపోతే అన్నివర్గాల మద్దతుతో తీవ్రంగా ఉద్యమిస్తామని గురువారం నజీర్ హెచ్చరించారు.

# ప్రకాశించని నవరత్నాలు జగన్ రెడ్డి మోసపు లీలలు

- నిజాలు దాచని అంకెలు-అమలుకు నోచుకోని 97.5% హామీలు
- 99% అమలు చేశామని పచ్చి అసత్యాలు
- నకిలీ రత్నాల మొత్తం 40 హామీల్లో పక్కాగా అమలు చేసింది ఒక్కటంటే ఒక్కటే
- పింఛన్ల వయోపరిమితి తగ్గించినా ఆ మేరకు అందని సాయం
- నవరత్నాల అమలుపై తెలుగుదేశం వాస్తవ పత్రం
- దీనికి సమాధానం చెప్పగలరా జగన్ రెడ్డి?

'మాట తప్పను.. మడమ తిప్పను' అంటూ 2019 ఎన్నికలకు ముందు ఊరూరా తిరిగి హామీలిచ్చిన జగన్ రెడ్డి.. అధికారంలోకి వచ్చిన నాలుగేళ్లలో నవరత్న హామీల్లో ఒక్కటి కూడా చెప్పిన మేరకు పక్కగా అమలు చేయకుండా.. మేనిఫెస్టోలోని 99శాతం హామీలు అమలు చేశామంటూ పచ్చి అబద్ధాలతో ప్రజల్ని మోసం చేస్తున్నాడు. తమ నయవంచనతో బడుగు, బలహీన, పేద వర్గాలను మోసగిస్తున్న జగన్ రెడ్డి దగాను బయటపెట్టే లక్ష్యంతో ఈ వాస్తవ పత్రం విడుదల చేస్తున్నాం.

"మేనిఫెస్టోను భగవద్గీత, ఖురాన్, బైబిల్‌లా భావిస్తానని, మేనిఫెస్టోనే ఊపిరిగా ఐదేళ్లు ప్రజల కోసం పని చేస్తాను." అంటూ ప్రమాణ స్వీకారం నాడు గొప్పగా చెప్పిన ముఖ్యమంత్రి.. హామీల అమలులో పూర్తిగా వైఫల్యం చెందారు. మొత్తం 40 హామీల్లో 39 అంశాల అమలుప్రహసనంగా మారింది. ఎంతో ప్రతిష్టాత్మకంగా చెప్పుకునే నవరత్నాల్లో 97.5 శాతం హామీల అమలులో విఫలం కావడంతో అవి ప్రకాశించని నకిలీరత్నాలుగా మారాయి.

మేనిఫెస్టోలో 99% అమలు చేసేశామని ఊదరగొడుతున్న ముఖ్యమంత్రి, వైసీపీ నేతలకు.. తెలుగుదేశం పార్టీ సవాల్ విసురుతోంది. ఏం చెప్పారో, ఏం చేశారో ప్రతి విషయంపై చర్చించడానికి ముఖ్యమంత్రే వస్తారో.. మంత్రుల్ని పంపిస్తారో తేల్చుకోండి.

## నవరత్నాలకు చెందిన హామీల అమలు వాస్తవాలు

ఈ క్రింది విధంగా ఉన్నాయి :

| క్ర.సం | నవరత్నాలు | హామీలు | హామీ మేరకు అమలుకానివి |
|---|---|---|---|
| 1. | వైఎస్ఆర్ రైతుభరోసా | 12 | 12 |
| 2. | వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ | 8 | 8 |
| 3. | పింఛన్ల పెంపు | 3 | 2 |
| 4. | అమ్మఒడి | 2 | 2 |
| 5. | పేదలందరికీ ఇళ్లు | 5 | 5 |
| 6. | ఫీజురీయింబర్స్ మెంట్ | 2 | 2 |
| 7. | వైఎస్ఆర్ జలయజ్ఞం | 3 | 3 |
| 8. | మద్యపాన నిషేధం | 1 | 1 |
| 9. | వైఎస్ఆర్ ఆసరా, వైఎస్ఆర్ చేయూత | 4 | 4 |
| | మొత్తం | 40 | 39 |

# యువత భవిత ప్రశ్నార్థకం

## ఉద్యోగ కల్పన

చంద్రన్న : ప్రత్యక్షంగా 6.50 లక్షల ఉద్యోగాలు
పరోక్షంగా 15 లక్షల ఉద్యోగాలు

జగన్ : జే ట్యాక్స్ తో తరలిపోయిన పరిశ్రమలు

నష్టం : ప్రపంచ వ్యాప్తంగా అప్రతిష్టపాలు



## CMIE నివేదిక ప్రకారం నిరుద్యోగ రేటు

చంద్రన్న: 2019 ఏప్రిల్ నాటికి 4.0%

జగన్ : 2023 ఏప్రిల్ నాటికి 6.8%
పట్టభద్రుల్లో 73 % నిరుద్యోగులు

నష్టం : ఉపాధి లేమి, పెరిగిన యువత ఆత్మహత్యలు

CMIE
Centre for Monitoring Indian Economy Pvt.Ltd




## STOP గంజాయి, డ్రగ్స్

చంద్రన్న : మత్తుపదార్థాలపై కొరడా

జగన్ : గంజాయి, డ్రగ్స్‌కు కేరాఫ్ అడ్రస్ ఏపీ

నష్టం : డ్రగ్స్‌కు బానిసలవుతున్న యువత




## ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ

చంద్రన్న : ఖాళీలు గుర్తించి వెంటనే భర్తీ

జగన్ : 2.30 లక్షల ఉద్యోగాల పేరుతో మోసం

నష్టం : 21 వేల మంది యువత ఆత్మహత్యలు



## స్కిల్ డెవలప్‌మెంట్

చంద్రన్న : 2. 40 లక్షల మందికి శిక్షణ, 64 వేల మందికి ఉపాధి

జగన్ : అక్రమ కేసులతో నిర్వీర్యం

నష్టం : నైపుణ్యలేమితో ఉపాధికి గండి



## కార్పోరేషన్ల రుణాలతో స్వయం ఉపాధి

ఎస్సీ - 91,000 మందికి
బీసీ - 70,900 మందికి
కాపు - 42,000 మందికి
మైనారిటీ - 13,022 మంది
బ్రాహ్మణ - 11,107
జగన్ : రద్దు

## ముఖ్యమంత్రి యువనేస్తం నిరుద్యోగ భృతి

చంద్రన్న : ప్రతి నెలా 6 లక్షల మందికి రూ. 2 వేలు

జగన్ : రద్దు

నష్టం : కోచింగ్ ఖర్చుల కోసం కూలి పనులకు నిరుద్యోగులు

# వైసీపీ పాలనలో భ్రష్టుపట్టిన గ్రామాలు

**మాజీ ఎమ్మెల్యే అనంతలక్ష్మి టీడీపీ రాష్ట్ర కార్యదర్శి సత్తిబాబు**



కాకినాడ రూరల్ (చైతన్యరథం) : వైసీపీ ప్రభుత్వంలో గ్రామాలు భ్రష్టు పట్టిపోయాయని, వచ్చే ఎన్నికల్లో ఓటు అనే ఆయుధంతో ప్రజలందరూ వైసీపీకి బుద్ధి చెప్పాలని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పిల్లి సత్యనారాయణమూర్తి, కాకినాడ రూరల్ మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి పిలుపునిచ్చారు. కాకినాడ రూరల్ నియోజకవర్గం పరిధిలోని కరప మండలం కొంగోడు గ్రామంలో గురువారం టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు 'భవిష్యత్తుకు గ్యారంటీ'తోపాటు వస్తున్నా - మీ గ్రామానికి - మీ అనంతలక్ష్మి కార్యక్రమాన్ని ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు వనుం నారాయణరావు ఆధ్వర్యంలో పిల్లి దంపతులకు భారీ గజమాలలతో స్వాగతం పలికారు. అనంతరం కార్యకర్తల సమావేశాన్ని, రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. వైసీపీ పాలనలో 'నాలుగేళ్లుగా సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాం. అభివృద్ధి, సంక్షేమం కనుమరుగయ్యాయి. మా ప్రాంతాల్లో డ్రైనేజీ, తాగునీరు, పారిశుధ్య సమస్యలు అధికంగా ఉన్నాయి. ఇంటింటికీ కుళాయిలు లేవు. ఎత్తిపోతల పథకాలు పనిచేయకపోవడంతో పంటలు పండించుకోలేకపోతున్నాం. బ్రిడ్జ్ పనులు అసంపూర్తిగా ఉన్నాయి. పండించిన పంటను తెచ్చుకునేందుకు చాలా ఇబ్బందులు పడుతున్నాం. జే-ట్యాక్స్ కోసం అక్వా సాగునూ జగన్ సర్వనాశనం చేశాడు. కేటగిరీల వారీగా విభజించి ఆక్వా రైతులకు ఇచ్చే సబ్సిడీలను తొలగించి తీరని ద్రోహం చేశాడు. టీడీపీ హయాంలో ఆక్వా రైతులకు యూనిట్ రూ.2కే ఇచ్చారు. కానీ జగన్ రూ.1.50కే విద్యుత్ ఇస్తానని మోసం చేశాడు. ఇప్పుడు మాత్రం యూనిట్ రూ.4 వసూలు చేస్తున్నారు. దీంతో ఆక్వా రంగానికి తీరని ద్రోహం చేశారు. నిత్యావసర వస్తువుల ధరలు, పన్నులు ఇష్టా రాజ్యంగా పెంచేశారు. గ్రామాల్లో కక్ష సాధింపు చర్యలతో ఇబ్బందులు పడుతున్నామ'ని పలువురు మాజీ ఎమ్మెల్యే అనంతలక్ష్మి సత్తిబాబుకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షసపాలనకు అంతమొందించే సమయం ఆసన్నమైందని, త్వరలోనే మంచి రోజులు రానున్నాయని తెలిపారు. జగన్ ప్రభుత్వానికి నదీ తీర ప్రాంతాల్లో ఇసుకపై ఉన్న శ్రద్ధ ప్రజలపై లేదని, వైసీపీ ప్రభుత్వం ఎత్తిపోతల పథకాలు, బ్రిడ్జి, ప్రాజెక్టుల నిర్మాణం, నిర్వహణను పూర్తిగా గాలికొదిలేసిందని మండిపడ్డారు. 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ జెండా ఎగరవేయాలని వైసీపీ పాలనకు బుద్ధి చెప్పాలన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే మళ్లీ రూ1.50కే విద్యుత్ ఇస్తాం. నిత్యావసర వస్తువుల ధరలు తగ్గిస్తాం. ఎత్తిపోతల పథకాలు అమలు చేస్తాం. బ్రిడ్జి నిర్మిస్తాం. కాలనీల్లో మౌలిక వసతులు కల్పిస్తాం. లోతట్టు ప్రాంతాల్లో డ్రైనేజీలు నిర్మించి వర్షపునీరు నిలచి పోకుండా చర్యలు తీసుకుంటాం' అని అనంతలక్ష్మి సత్యనారాయణమూర్తి హామీ ఇచ్చారు. గ్రామాలకు పూర్వవైభవం తెస్తామని భరోసా ఇచ్చారు.

# రాష్ట్ర ప్రజల చూపు మొత్తం నెల్లూరు రూరల్ పైనే

- న భూతో న భవిష్యతి అనే విధంగా యువగళం పాదయాత్ర
- వేలాది మందితో నారా లోకేష్‌కు స్వాగతం పలుకుదాం
- ఉమ్మడి జిల్లాలోని పది స్థానాల్లో టిడిపి జయభేరి ఖాయం





రాష్ట్రంలో ప్రతి ఒక్కరు చర్చించుకునే విధంగా ఉండాలని ఆ స్థాయిలో ప్రతి ఒక్కరు కష్టపడి పని చేయాలన్నారు.

నెల్లూరు (చైతన్యరథం) : టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర జూలై 2వ తేదీ మధ్యాహ్నం నెల్లూరు రూరల్ పరిధిలోని కాకుపల్లికి వస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రజల మొత్తం చూపు నెల్లూరు రూరల్ పైనే కేంద్రీకృతమైందని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. నెల్లూరు మాగుంట లేఔట్‌లోని రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో గురువారం సాయంత్రం రూరల్ పరిధిలోని 18 గ్రామ పంచాయతీ టిడిపి నేతలు కార్యకర్తలు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ... రూరల్ నియోజకవర్గంలో యువగళం పాదయాత్రను న భూతో న భవిష్యతి అనే విధంగా నిర్వహిస్తున్నా మన్నారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరు చర్చించుకునే విధంగా ఈ యాత్రను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీకి ఆదరణ మరింత పెరిగిందని సార్వత్రిక ఎన్నికల్లో ఉమ్మడి నెల్లూరు జిల్లాలో పదికి పది స్థానాల్లో టిడిపి విజయభేరి ఖాయమన్నారు. టిడిపి నేతలు కార్యకర్తలు ప్రతి ఒక్కరు సమిష్టిగా పనిచేస్తేనే అనుకున్న లక్ష్యాన్ని సాధించగలుగుతామన్నారు. కాకుపల్లి గ్రామం నుంచి అనిల్ గార్డెన్స్ వరకు పాదయాత్ర సాగుతుందని ఈ సందర్భంగా వివిధ కళాజాతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. టిడిపి జిల్లా నేత కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి మాట్లాడుతూ.. నెల్లూరు రూరల్‌లో జరిగే పాదయాత్రను



# బ్రాహ్మణ సాధికార సమితి రాష్ట్ర సభ్యురాలిగా సుధ..

నెల్లూరు (చైతన్యరథం) :తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు తెలుగుదేశంపార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజారపు అచ్చెన్నాయుడు నెల్లూరు రూరల్ నియోజకవర్గానికి చెందిన తడకపల్లి సుధా రవీంద్రను తెలుగుదేశం పార్టీ బ్రాహ్మణ సాధికార సమితి రాష్ట్ర సభ్యురాలిగా నియమించారు. ఈ మేరకు గురువారం నియామక ఉత్తర్వులు జారీచేశారు.

చైతన్యరథం

# జగన్ ప్రభుత్వంలో దళితుల భద్రత గాలిలో దీపం

▼ భీమవరం నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ తోట సీతారామలక్ష్మీ

**భీమవరం(చైతన్యరథం):** దళితుల ఓట్లతో అధికారంలోకి వచ్చిన వైఎస్ జగన్ తన ప్రభుత్వ హయాంలో దళితులు గిరిజనుల భద్రత గాలిలో దీపంగా మారిందని పశ్చిమగోదావరి జిల్లా టిడిపి అధ్యక్షురాలు భీమవరం నియోజకవర్గ ఇన్చార్జి తోట సీతారామలక్ష్మి విమర్శించారు.టిడిపి జిల్లా కార్యాలయం లో నిర్వహించిన సమావేశంలో తోట సీతారామలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్రంలోని దళితులు గిరిజనులపై తీవ్రస్థాయిలో నేరాలు జరుగు తుంటే నియంత్రించాల్సిన పోలీసులు ప్రభుత్వానికి కొమ్ముకాస్తు న్నారన్నారు.వైసీపీ మంత్రులు ఎస్సీ,ఎస్టీలకు మేలు చేస్తున్నామని ప్రకటనలు గుప్పిస్తున్నారని రాష్ట్రంలో దళితులపై ప్రతి రోజూ 7 దాడులు అఘత్యాలు అరాచకాలు హత్యలు



జరుగుతున్న జగన్ నిర్లక్ష్యం వహించడం తన చేతకాని పరిపాలనకు నిదర్శనమని తెలిపారు. రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు ఎద్దు యేసుపాదం మాట్లాడుతూ జగన్ అధికారం చేపట్టిన తర్వాత ఎస్సీ, ఎస్టీ మహిళలపై 233 అత్యాచారాలు జరిగాయని జగన్ హయాంలో గంజాయి మద్యం వాడకంతో వైసీపీ మూకలు ప్రజల మాన ప్రాణాల తో చెలగాటం అడుతున్నారన్నారు. నియోజకవర్గ ఎస్సీసెల్ అధ్యక్షుడు మాత సురేష్ బాబు మాట్లాడుతూ.. కాకినాడ ఎమ్మెల్సీ అనంతబాబు దళితుడైన తన డ్రైవర్ సుబ్రహ్మణ్యం దారుణంగా హతమార్చి ఇంటికి పార్సిల్ తీసుకు వచ్చిన జగన్ ప్రభుత్వం బాధిత కుటుంబా నికి న్యాయం చేయలేదని అవేదన చెందారు. పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు యాళ్ళ వెంకటేశ్వరరావు మాట్లా డుతూ కరోనా సమయం లో మాస్కులు సరఫరా చేయలేదని డాక్టర్ సుధాకర్ ను అత్యంత కిరాతంగా హతమార్చింది జగన్ ప్రభుత్వం కాద అని ప్రశ్నించారు. ఈసమా వేశంలో పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఇందుకూరి సుబ్రహ్మణ్య రాజు గూదూరి సుబ్బారావు టిడిపి డ్వాక్రా అంగన్వా డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేరగని నారాయణమ్మ రాష్ట్ర కార్యదర్శి వెంద్ర శ్రీనివాస్ నాయకులు మెంటే గోపి పాల శ్రీరామదాసు పామర్తి వెంకటరామయ్య బొక్క సూరిబాబు జంపన ధనరాజ్ చల్లబోయిన గోవింద్ బొక్క శ్రీనివాస్ పడమట సోమేశ్వరరావు పాల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మసీదు నిర్మాణానికి నారా లోకేష్ రూ.లక్ష ఆర్థిక సహాయం

▼ లోకేష్ దాతృత్వానికి కృతజ్ఞతలు తెలిపిన మసీదు కమిటీ సభ్యులు, ముస్లీం మత పెద్దలు

**మంగళగిరి(చైతన్యరథం):** దుగ్గిరాల మండలం తుమ్మపూడి గ్రామంలో గల మదీనా మసీదులోని షేడ్ నిర్మాణానికి తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ రూ. లక్ష (రూ1,00,000) ఆర్థిక సహాయాన్ని అందజేశారు. గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షురాలు కేసంనేని శ్రీఅనిత, నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండీ ఇబ్రహీం, రాష్ట్ర మైనార్టీ కమిటీ సభ్యులు షేక్ నిజాముద్దీన్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి తాళ్ల అశోక్ యాదవ్, తుమ్మపూడి గ్రామ



పార్టీ అధ్యక్షులు నర్రా శ్రీనివాసరావు, ఎంపీటీసీ వాసిరెడ్డి లక్ష్మిదేవి, మండల కో ఆప్షన్ మెంబర్ వలి, హసన్ చేతుల మీదుగా బుధవారం ముస్లీం మత పెద్దలకు, మసీదు కమిటీ సభ్యులకు రూ .లక్ష అంద జేశారు. మసీదులోని షేడ్ నిర్మాణానికి ఆర్థిక సహా యం అందించాలని కొన్ని రోజుల క్రితం మసీదు కమిటీ సభ్యులు నారా లోకేష్‌కు అర్జీ పెట్టగా స్పంది ంచిన లోకేష్ వెంటనే మసీదులోని షేడ్ నిర్మాణానికి ఆర్థిక సహాయం అందేలా చేశారు. షేడ్ నిర్మాణానికి దాతృత్వంతో నారా లోకేష్ ఆర్థిక సహాయం అందజేసినందుకు మసీదు కమిటీ సభ్యులు, ముస్లీం పెద్దలు నారా లోకేష్‌కి కృతజ్ఞతలు తెలియజేశారు. మసీదు నిర్మాణానికి అండగా నిలబడిన లోకేష్‌కి ఎప్పటికీ అల్లా ఆశీస్సులు ఉంటాయని ఆశా భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో షేక్ ఖాదర్ బాషా, షేక్ వలి సాహెబ్, బుస్సా నాగరాజు, మరీదు దాసు, జంపాల శ్రీనివాసరావు, మక్కె తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.

# పోలవరం నిర్వాసితుల సమస్యలు పట్టించుకోని వైసీపీ ప్రభుత్వం

▼ పోలవరం నియోజకవర్గ కన్వీనర్ బొరగం శ్రీనివాసులు



**పోలవరం(చైతన్యరథం):** పోలవరం నియోజకవర్గ నిర్వాసితుల సమస్యలు వైసీపీ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. జీలుగుమిల్లి మండలం, ములగలంపల్లి గ్రామంలో పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యల పై పోరాడుతున్న సిపిఎం ఆధ్వర్యంలో పోలవరం నుండి విజయవాడ వరకు జరుగుతున్న నిర్వాసితుల పోరుకాక ఉప పాదయాత్రకు పోలవరం నియోజవర్గ కన్వీనర్ బొరగం శ్రీనివాసులు సంఘీ భావం తెలిపారు. శ్రీనివాసులు మాట్లా డుతూ.. ఈ వైసీపీ ప్రభుత్వానికి నిర్వాసితుల సమస్యలు పట్టించుకోవట్లేదని, ఇస్తానన్న ప్యాకేజీ ఇవ్వకుండా మాయ మాటలు చెప్పి ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, నిర్వాసితుల సమ స్యల గురించి ఎవరన్నా గళం విప్పితే వారిని అక్రమ అరెస్ట్ చేసి కేసులు బనాయి స్తున్నారు. కనీసం ఇక్కడ లోకల్ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు నిర్వాసితుల సమస్య లను వారి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు చాప రవి, మండల తెలుగు యువత అధ్యక్షులు అక్కిరెడ్డి ప్రసాద్, కొప్పుల నాగు, ఉడా.కొండయ్య,ఉడా. వెంకటేశ్వరరావు, మారిదు.నరసయ్య, పోనుగంటి. నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఏకలవ్య జయంతి

- వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు



**మైలవరం(చైతన్యరథం):** జిల్లా మైలవరం నియోజకవర్గం కొండపల్లి మున్సిపాలిటీ ఎస్టీ అనుబంధ విభాగ సంఘం నేతల ఆధ్వర్యంలో ఏకలవ్య జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరావు పాల్గొని ఏకలవ్యుని విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. సందర్భంగా అయన మాట్లాడుతూ అడవులలో గిరిజన జాతికి చెందిన ఏకలవ్యుని జీవిత ఘట్టం మహాభారతంలో ప్రస్ఫుటమవుతుందని తెలిపారు. తన జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శం అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి జువ్వా రామకృష్ణ, రాష్ట్రపార్టీ మాజీ కార్యదర్శి జంపాల సీతారామయ్య, కొండపల్లి పురపాలక చైర్మన్‌అభ్యర్థి చెన్నుబోయిన చిట్టి బాబు, కౌన్సిలర్ వైస్ చైర్మన్ అభ్యర్థులు చుట్టుకుదురు శ్రీనివాసరావు, కరిమి కొండ శ్రీలక్ష్మి, కౌన్సిలర్లు నాగరాజు, చనుమాలు నారాయణరావు, చుట్టుకు దురు వాసు, రావి మణిరాజ్ ఫణి, మైలా సైదులు, జల్లి జ్యోతి, వల్లూరు జమాయి దేవ కుమారి, పులి అరుణకుమారి, మండల పార్టీ అధ్యక్షులు రామినేని రాజశేఖర్, పార్టీ నేతలు మిక్కిలి విజయ్ కుమార్, మేడ శ్రీనివాస రావు, ఎం. ఎ హైదర్, నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

చైతన్యరథం

# గోదావరి-పెన్నా నదుల అనుసంధాన ప్రాజెక్టును మూలన పడేశారు

- తక్షణమే ప్రాజెక్టు పనులు చేపట్టాలని టీడీపీ తరపున డిమాండ్ చేస్తున్నాం
- మాజీ మంత్రులు ప్రత్తిపాటి పుల్లారావు, కన్నా లక్ష్మీనారాయణ



**పల్నాడు (చైతన్యరథం) :** టీడీపీ భవిష్యత్తుకు గ్యారెంటీ చైతన్యరథ యాత్ర నాలుగో రోజు పల్నాడు జిల్లా సత్తెనపల్లి నియోజకవర్గం కొండమోడు నుంచి ప్రారంభమైంది. కొండమోడు వద్ద చైతన్యరథ యాత్రకు మాజీమంత్రి, సత్తెనపల్లి నియోజకవర్గ టీడీపీ ఇన్ఛార్జి కన్నా లక్ష్మీనారాయణ, టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. నెమలిపురిలోని వృక్షాంజనేయస్వామి ఆలయంలో టీడీపీ నేతలతో కలిసి ప్రత్తిపాటి పుల్లారావు ప్రత్యేక పూజలు చేశారు. నకరికల్లులో భారీ గజమాలతో టీడీపీ నాయకులు, కార్యకర్తలు స్వాగతం పలికారు. నకరికల్లు వద్ద గోదావరి-పెన్నా నదుల అనుసంధాన ప్రాజెక్టు పైలాన్ వద్ద సెల్ఫీ ఛాలెంజ్ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం రాజుపాలెం-రెడ్డిగూడెం గ్రామాల మధ్య గోదావరి-పెన్నా నదుల అనుసంధానికి సంబంధించిన రూ.8 కోట్ల విలువైన సామగ్రి వద్ద సెల్ఫీ దిగారు. ఈ సందర్భంగా జరిగిన మీడియా సమావేశంలో ప్రత్తిపాటి పుల్లారావు, కన్నా లక్ష్మీనారాయణలు మాట్లాడుతూ... పట్టిసీమ ద్వారా గోదావరి-కృష్ణా నదులను అనుసంధానం చేసి చంద్రబాబు ఒక చరిత్ర సృష్టించారు. నదుల అనుసంధానంతో తాగు, సాగునీటి కరవు తీరుతుంది. సముద్రంలోకి వృథాగా పోతున్న నీటిని ఒడిసిపట్టి సద్వినియోగం చేసుకుంటే మన రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయవచ్చనే ముందుచూపుతో చంద్రబాబు నదుల అనుసంధానానికి శ్రీకారం చుట్టారు. దానిలో భాగంగానే టీడీపీ ప్రభుత్వ హయాంలో రూ.6 వేల కోట్లతో గోదావరి-పెన్నా నదుల అనుసంధాన ప్రాజెక్టుకు చంద్రబాబు శంకుస్థాపన చేయడం జరిగింది. గోదావరి-పెన్నా అనుసంధానం పూర్తయితే నీరందని గ్రామాలు, పొలాలు పూర్తిగా సస్యశ్యామలం అయ్యేటువంటి బృహత్తర ప్రాజెక్టు. గోదావరి-పెన్నా నదుల అనుసంధానం చేయాలని టీడీపీ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తే..జగన్ అధికారంలోకి వచ్చాక మొత్తం నాశనం చేశారు. రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి అంబటి రాంబాబు నియోజకవర్గంలోనే ప్రాజెక్టు ఉందనే విషయం మరచిపోయారు. కోట్ల విలువైన గోదావరి-పెన్నా నదుల అనుసంధాన సామగ్రి తుప్పుపడుతోందని... ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసే అధికారం జలవనరులశాఖ మంత్రికి ఎవరిచ్చారని... ప్రశ్నించారు. తక్షణమే పైలట్ ప్రాజెక్టు కింద పనులు చేపట్టాలని టీడీపీ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. అమరావతిని సర్వనాశనం చేయడమే సీఎం జగన్ అజెండాగా పెట్టుకున్నారని, రూ.2 లక్షల కోట్ల సెల్ఫ్ ఫైనాన్సింగ్ ప్రాజెక్టు అమరావతిని దెబ్బతీస్తున్నారని అన్నారు. సీఎం జగన్ పుణ్యమా అని హైదరాబాద్, తెలంగాణ వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు.

నాలుగేళ్లలో జగన్ పోలవరం ప్రాజెక్టును ప్రశ్నార్థకం చేశారని, పోలవరం పూర్తయితే ప్రత్యక్షంగా, పరోక్షంగా 13 జిల్లాలకు లబ్ధి చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గురజాల మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## నెల్లూరులో యువగళం పాదయాత్ర విజయవంతం కావాలి

### - 101 టెంకాయలు కొట్టిన టీడీపీ నేతలు



**నెల్లూరు (చైతన్యరథం) :** టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర నెల్లూరు జిల్లాలో విజయ వంతం కావాలని, జాతీయ ప్రధాక కార్యదర్శి బీదరవిచంద్ర యాదవ్ అనారోగ్యం నుంచి త్వరగా కోలుకుని ప్రజాజీవితంలోకి రావాలని అకాంక్షిస్తూ నెల్లూరులో నగరంలోని 47వ డివిజన్ టీడీపీ ఇన్ఛార్జ్ ధర్మవరం గణేష్ కుమార్ ఆధ్వర్యంలో పాత మున్సిపల్ ఆఫీసు వద్ద ఉన్న సాయిబాబ మందిరంలో 101 టెంకాయలు కొట్టి పూజలు నిర్వహిం చారు. అనంతరం ధర్మవరం గణేష్ మాట్లాడుతూ... ప్రజా సమస్యలపై పోరాటానికై లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర చురుగ్గా సాగుతోందని, నెల్లూరులో జరుగుతున్న యాత్రకు ఎటువంటి అడ్డంకులు రాకుండా సాఫీగా సాగిపోవాలని ప్రత్యేక పూజలు నిర్వహించామన్నారు. 2024 ఎన్నికల్లో నెల్లూరు రాజకీయాల్లో పెనుమార్పులు చోటుచేసుకో బోతున్నా యని, టీడీపీ ఘన విజయం సాధించడం ఖాయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కల్వకుంట భాస్కర్,కొత్తూరు రమణయ్య, రాళ్ల సురేష్, సరోజన మ్మ, కోటపాటి రాజ, అద్దంకి చంద్రశేఖర్, సిద్దకళాచారి, గోపి రమేశ్, చంద్ర, సురేంద్ర సింగ్, శివ, సుదా, మన్నార్ స్వామి,చిన్నసాయియాదవ్, మహిళలు టీడిపి కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజల క్షేమమే చంద్రబాబు ధ్యేయం

- మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇన్ఛార్జ్ గండి బాబ్జి




**విశాఖపట్నం(చైతన్యరథం):** రాష్ట్ర ప్రజల క్షేమమే చంద్రబాబు నాయుడు ధ్యేయం అని శాసనసభ మాజీ సభ్యులు దక్షిణ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ఛార్జ్ గండి బాబ్జి అన్నారు. చంద్రబాబు నాయుడు ప్రారంభించిన భవిష్యత్తుకి గ్యారెంటీ బస్సు యాత్రలో భాగంగా గురువారం దక్షిణ నియోజకవర్గం ఇన్ఛార్జ్ గండి బాబ్జి నేతృత్వంలో జ్ఞానాపురం ఎర్నిమాంబ ఆలయంలో అమ్మవారికి పూజలు చేసి యాత్ర ప్రారంభించారు. ఆలయం వద్ద నుండి వైసీపీ ప్రభుత్వం మూసివేసిన సెంట్ పీటర్ ఎయిడెడ్ పాఠశాల వద్దకు వెళ్లి స్వీయ చిత్రం తీసుకున్నారు. అక్కడి నుండి చెత్త పేరుకుపోయిన ఎర్రి గెడ్డ వద్దకి వెళ్లి స్వీయ చిత్రం తీసుకొవటం జరిగింది. అక్కడి నుండి బయలుదేరి పూర్ణ మార్కెట్ చేరుకొని దుర్గమ్మ అమ్మవారిని దర్శించుకుని జగదాంబ కూడలి మీదుగా జిల్లా పార్టీ కార్యాలయానికి చేరుకోవడం జరిగింది. ఈ సందర్భంగా బాబ్జి మాట్లాడుతూ.. గత నాలుగేళ్లుగా ఈ రాష్ట్ర ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని సంక్షేమం కుంటుపడిందని రాష్ట్ర ప్రజల భవిష్యత్తులో దృష్టిలో పెట్టుకొని వారి సంక్షేమాన్ని కాంక్షిస్తూ, రాష్ట్రవ్యాప్తంగా భవిష్యత్ గ్యారంటీ బస్సు యాత్రను చంద్రబాబునాయుడు ప్రారంభించారని చెప్పారు. బస్సు యాత్రలో మాజీ మంత్రులు గంటా శ్రీనివాసరావు, బండారు సత్యనారాయణ మూర్తి, జిల్లా కొంద్రు మురళీ మోహన్, అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్సీలు దువ్వారపు రామారావు, వేపాడ చిరంజీవి రావు, శాసనసభ మాజీ సభ్యురాలు కోళ్ల లలిత కుమారి, ఇన్చార్జిలు పి.వి.జి కుమార్, కోరాడ రాజబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి పాశర్ల ప్రసాద్, రాష్ట్ర నాయకులు ఎంవీ వి ప్రసాదు, వివిఎస్ఎన్ మూర్తి యాదవ్, కార్పొరేటర్ గొల్లగాని వీరారావు, బుజ్జి, గోడి నరసింహచారి, కేదారి లక్ష్మి, రాజమంద్రి నారాయణ, అప్పలనాయుడు, చిక్కాల విజయబాబు, గండి రవికుమార్, విల్లూరి చక్రవర్తి, పి.వి రమణ రావు, వలిశెట్టి తాతాజీ, ఉరుకూటి డెవిడ్, నక్క లక్ష్మణ్ రావు, గనగళ్ల సత్య, పుక్కల రాజేశ్వరి, పంపని రాజ్యలక్ష్మి, మజ్జి త్రినాధరావు, ఇరోతి చినకుమార్, పొడుగు కుమార్, అనసూరి మధు పెద్దపన, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పాల్గొన్నారు.



చైతన్యరథం

# జూలై 1 నుంచి గుంటూరులో 'భవిష్యత్తు గ్యారెంటీ' చైతన్యరథ బస్సు యాత్ర ప్రారంభం

▼ విజయవంతం చేయాలని పిలుపునిచ్చిన జిల్లా అధ్యక్షుడు తెనాలి శ్రావణ్‌కుమార్



**గుంటూరు (చైతన్యరథం):** భవిష్యత్ గ్యారంటీ బస్సు యాత్ర జూలై ఒకటో తేదీ నుంచి గుంటూరు జిల్లాలో ప్రారంభమవుతుందని, 5వ తేదీ వరకు యాత్ర చేపట్టనున్నారని గుంటూరు జిల్లా టీడీపీ అధ్యక్షుడు తెనాలి శ్రావణ్ కుమార్ వెల్లడించారు. ఈ మేరకు గుంటూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఒకటో తేదీ తాడికొండ, రెండో తేదీ ప్రత్తిపాడు, మూడోవ తేదీ గుంటూరు తూర్పు, నాలుగో తేదీ తెనాలి, ఐదోవ తేదీ మంగళగిరి నియోజకవర్గాలలో బస్సు యాత్ర జరుగుతుందని పేర్కొన్నారు. బస్సు యాత్రలో టీడీపీ అభివృద్ధి చేసిన వాటిని చూపిస్తూ గత నాలుగు సంవత్సరాలుగా అభివృద్ధి లేక నిలిచిపోయిన వాటిని చూపిస్తూ పర్యటన కొనసాగుతుందన్నారు. సీఎం బటన్నొక్కుడు సాధారణ మానవునికి ఉపయోగపడని పరిస్థితి నెలకొందన్నారు. రాష్ట్రంలో విద్యావ్యవస్థను భ్రష్టుపట్టించి సర్వనాశనం చేసిన ఘనత వైసీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డిదేనన్నారు. టిడిపి హయాం లో అమలు చేసిన సంక్షేమ పథకాల పేర్లు మార్చి, మరికొన్ని పథకాలను రద్దు చేసి సంక్షేమానికి నవ రంధ్రాలు పెట్టారని మండిపడ్డారు. రాష్ట్ర వ్యాప్తంగా దళితులపై దాడులు విపరీతంగా పెరిగిపోయాయి.... దాడులు కూడా కొత్తతరహాలో చేయడం విడ్డురంగా ఉంది... దళితులపై ఎస్సీ,ఎస్టీ ఎట్రాసిటీ కేసులు నమోదు కావడం బహుసా ఇదే తొలిసారి అని అన్నారు. టీడీపీ ప్రభుత్వంలో దళితులకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడంతో పాటు వారికి రక్షణగా నిలిచిందని తెలిపారు. టీడీపీ కేంద్ర కార్యాలయంపై వైసీపీ గుండాలు దాడి చేస్తే వారిపై కేసులు నమోదు చేయని పోలీసులు, తిరిగి టీడీపీ నేతలపైనే కేసులు పెట్టడం చూస్తుంటే రాష్ట్రంలో పరిస్థితులు ఏవిధంగా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చున్నారు. అవినీతి, అక్రమ దాడులు, అఘాయిత్యాలే తప్ప ఉపాధి, అభివృద్ధి ఊసేలేని వైసీపీ ప్రభుత్వానికి చరమగీతం పాడితేనే రాష్ట్రానికి భవిష్యత్ ఉంటుందన్నారు. జిల్లా వ్యాప్తంగా జరిగే భవిష్యత్తుకు గ్యారంటీ బస్సు యాత్రలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు వేలాదిగా పాల్గొని బస్సు యాత్రను విజయవంతం చేయాలనీ పిలుపునిచ్చారు.

**టీడీపీతోనే భవిష్యత్తుకు గ్యారెంటీ :** నగర పార్టీ అధ్యక్షుడు డేగల ప్రభాకర్ ప్రజలకు భవిష్యత్తులో తెలుగుదేశం పార్టీ చేయనున్న కార్యక్రమాలను ప్రజలకు తెలియజేసి, వారిని చైతన్యపరచాలనే ముఖ్య ఉద్దేశ్యంతో తెలుగుదేశం పార్టీ బస్సు యాత్ర చేపట్టిందని గుంటూరు నగర పార్టీ అధ్యక్షుడు డేగల ప్రభాకర్ తెలిపారు. వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దింపే కార్యక్రమంలో భాగమైన భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాన్నిటీడీపీ నాయకులు, కార్యకర్తలందరు విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో కంచర్ల శివరామయ్య, గోళ్ళ ప్రభాకర్, దామచర్ల శ్రీనివాసరావు, మేళం సైదయ్య, నాయుడు ఓంకార్, రావిపాటి సాయికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన సమస్యలపై చర్చించకపోవడం దుర్మార్గం

▲ జగన్‌పై మండిపడ్డ శత్రుచర్ల విజయరామరాజు, టీ జగదీశ్వరి



**కురుపాం(చైతన్యరథం):** అమ్మఒడి పథకం ప్రారంభించడానికి విచ్చేసిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి నియోజకవర్గ పరిధిలో పట్టిపీడిస్తున్న ప్రధాన సమస్యలపై ప్రస్తావించకపోవడం శోచనీయమని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ మంత్రి శత్రుచర్ల విజయరామ రాజు, కురుపాం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ టీ.జగదీశ్వరి ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం మండలంలో నిర్వహించిన మీడియా సమావే శంలో నేతలు మాట్లాడుతూ... కురుపాంలో ఏర్పాటు చేసిన ముఖ్యమం త్రి సమావేశంలో గిరిజన సంక్షేమశాఖ మంత్రి కనీసం మాట్లాడక పోవడం విచారకరమన్నారు. గిరిజన ప్రాంతానికి విచ్చేసి గిరిజనుల సమస్యలపై కనీసం మంత్రి ప్రస్తావించక పోవడం అన్యాయం కాదా? అని ప్రశ్నించారు. అమ్మఒడి పథకం గత నాలుగు సంవత్సరాల క్రితమే ప్రారంభించారని ప్రతి సంవత్సరం ఈ పథకం మళ్లీ మళ్లీ ప్రారంభిస్తున్నామని, ప్రజల్ని మభ్యపెట్టడం దారుణమన్నారు. నియోజకవర్గంలో పట్టిపీడిస్తున్న అడవి ఏనుగుల సమస్య కురుపాం ఎమ్మెల్యే పుష్ప శ్రీవాణి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లక పోవడం విచారకరమన్నారు. ఏనుగులు గ్రామాల్లో సంచరించి ప్రజలపై దాడులు చేయడంతో అనేకమంది చనిపోయారని రైతులు కష్టపడి పండించిన పంటలను ఏనుగులు ధ్వంసం చేస్తున్నాయని దీనివలన రైతులు తీవ్రంగా నష్ట పోతున్నారన్న విషయం ప్రస్తావించక పోవడం బాధాకరమన్నారు. గత టీడీపీ ప్రభుత్వం తోటపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటుకు 2019లో 164 జీవో తీసుకువచ్చి 54 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేయడం జరిగింది. జగన్ ముఖ్యమంత్రి అయిన వెంటనే ఆ జీవోను రద్దు చేయడమే కాకుండా పనులు జరగకుండా నిలిపివేశారని విమర్శిం చారు. కురుపాం నియోజకవర్గంలో గిరిజన ప్రాంతంలో వైద్య సౌకర్యం సక్రమంగా అందడం లేదని ఇప్పటికీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు రోగులను డోలీలపై తీసుకువెళ్లే పరిస్థితి ఉందన్నారు. గిరిజన ప్రాంతంలో రహదారులు సక్రమంగా లేకపోవడంతో పండించిన పంటలకు గిట్టుబాటు ధరకు అమ్ముకోలేక రైతులు ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారని నియోజకవర్గం ఇన్‌ఛార్జ్ జగదీశ్వరి మండిపడ్డారు. నిత్యావసర వస్తువులు, గ్యాస్, విద్యుత్ ధరలు విపరీతంగా పెంచడం వలన గిరిజనులు తీవ్రంగా నష్టపోతు న్నారని అన్నారు. జగన్ పథకాలు చంద్రబాబు కాపీ కొట్టారని పుష్పశ్రీవాణి అనడం తీవ్రంగా ఖండిస్తున్నా మన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉండేటప్పుడే అనేక పథకాలు ప్రవేశపెట్టారని ఆ పథకాలు పేర్లు మార్చి జగన్మోహన్ రెడ్డి కొత్త పథకాలుగా ప్రవేశపెట్టినట్లు ప్రచారం చేసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కురుపాం నియోజకవర్గ టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగ్గయ్యపేటలో 360వ రోజు కొనసాగిన అన్న క్యాంటీన్



**జగ్గయ్యపేట(చైతన్యరథం):** జగ్గయ్యపేట పట్టణంలో మాజీ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అధ్వర్యంలో పేదలకు కడుపు నిండా అన్నం పెట్టే భృహత్తర కార్యక్రమమైన అన్న క్యాంటీన్ 360 రోజు నిర్వి రామంగా కొనసాగింది. జగ్గయ్యపేట నియోజకవర్గం పరిధి లో వివిధ గ్రామాల నుండి ప్రభుత్వ కార్యాలయాలకు, కళాశాల విద్యార్థులు, ఆసుపత్రి, బ్యాంకులకు, కార్మికులు, దివ్యాంగులు, అభాగ్యులు, విచ్చేసే పేదలు ఆకలితో తిరిగి వెళ్ళకూడదనే ఉద్దేశంతో ఈ క్యాంటీన్ నిర్వహిస్తున్నామన్నారు. గురువారం అన్న క్యాంటీన్ ద్వారా 692 మంది కడుపునిండా భోజనం చేశారని నిర్వహకులు తెలిపారు. కొడాలి అమర భాస్కర్‌రావు వారి భార్య కొడాలి గాయత్రిల సహకారంతో అన్నక్యాంటీన్ ద్వారా పేదలకు భోజనం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈమని నాగేశ్వరరావు(చిట్టి), కొర్రకూటి సైదులు, రచ్చా శ్రీను, షేక్ షరీఫ్, షేక్ అక్బర్, ప్రసాదపు మురళి, సర్వేపల్లి శ్రీనివాస్, శ్రీకాకుళం హరి, వేట వెంకయ్య, పొట్టబత్తిన రాము, కుంభ కోటి, సూరా సతీష్,మరియు ఎస్.ఎల్.టి స్టాఫ్ కోణాల శేఖర్, మహంకాళి సుధాకర్, నరి, పూర్ణ,పాపారావు తదితరులు పాల్గొన్నారు.

# 2024 ఎన్నికల్లో వైసీపీకీ విస్ఫోటనం తప్పదు

- 13వ డివిజన్‌లో 'భవిష్యత్తు గ్యారెంటీ' కార్యక్రమానికి అనూహ్య స్పందన
- ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌కు స్వాగతం పలికిన డివిజన్ వాసులు



**విజయవాడ తూర్పు (చైతన్యరథం):** 2024 సంవత్సరంలో జరిగే ఎన్నికల్లో వైఎస్సార్సీపీకీ విస్ఫోటనం తప్పదని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు. చంద్రబాబు నాయుడు విడుదల చేసిన మ్యానిఫెస్టోతోనే వైఎస్సార్సీపీలో భయం మొదలైందన్నారు. గురువారం ఉదయం తూర్పు నియోజకవర్గ పరిధిలోని 13వ డివిజన్ జేడీ నగర్లోని జేడీ టవర్స్ ప్రాంతంలో భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ హాజరై ప్రతి ఇంటికి వెళ్ళి టీడీపీ మహానాడులో విడుదల చేసిన మ్యానిఫెస్టోలోని సంక్షేమ పథకాల గురించి వివరించారు. మ్యానిఫెస్టోలోని సంక్షేమ పథకాల వివరాలతో ముద్రించిన కరపత్రా లను ఇంటింటికి పంపిణీ చేశారు. డివిజన్‌లోని నిరుపేద కుటుంబా నికి చెందిన పార్టీ కార్యకర్త సీరందాసు మహేష్‌కు స్వయం ఉపాధి చేసుకునే నిమిత్తం ఇస్త్రీబండిని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ తన సొంత నిధులతో కొనుగోలు చేసి ఆయనకు ఉచితంగా అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడు తూ .. వైఎస్సార్సీపీ ప్రభుత్వం సమా జాన్ని, రాష్ట్రాన్ని విధ్వంసం చేసింద`న్నారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్సీపీకి విస్ఫోటనం, ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్రెడ్డిని రాష్ట్రం నుంచి తరమికొట్టడం ఖాయమన్నారు. మహానాడులో నారా చంద్రబాబు నాయుడు 'భవిష్యత్తుకు గ్యారంటీ' పేరుతో విడుదల చేసిన మినీ మ్యానిఫెస్టోకు ప్రజల నుంచి విశేష స్పందన వస్తోందన్నారు. రాష్ట్రంలో రాక్షసపాలన జరుగుతోందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌రెడ్డి అమలు చేస్తున్న పథకాలు చాలా మంది పేదలకు అందటం లేదన్నారు. కరెంట్ బిల్లు ఎక్కువ వచ్చిందని, కుటుంబంలోని ఒక సభ్యుడు ప్రభుత్వానికి ట్యాక్స్ కడుతున్నాడని, కారు ఉన్నట్లుగా రికార్డుల్లో చూపుతుందని చిన్నపాటి కారణాలు చూపించి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందనివ్వడం లేదన్నారు. కార్పొరేటర్ ముమ్మనేని ప్రసాద్ మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని పేదలకు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ తన సొంత నిధులతో సహాయ కార్యక్రమాలు నిర్వహించడం చాలా అభినంద నీయమన్నారు. అధికారంలో లేనప్పుడు కూడా గద్దె రామ్మోహన్ తన సొంత నిధులతో సహాయ కార్యక్రమాలు చేశారన్నారు. నియోజకవర్గ పరిధిలోని 21 డివిజన్‌లో నిత్యం ఏదోఒక డివిజన్‌లో గద్దె రామ్మోహన్ సహాయ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని చెప్పారు. జగన్‌రెడ్డి విధానాల వల్ల పేదలు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. టిడ్కో ఇళ్ళు పూర్తి అయినా లబ్ధిదారులకు ఇవ్వకుండా వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. అమరావతి పరిధిలోని గ్రామాల్లో పేదలకు సెంటు భూమి ఇచ్చారని, ఆ భూమిల్లో మోకాలి లోతులో నీరు నిలుస్తోందన్నారు. అక్కడ ఇళ్ళు ఎప్పుడు నిర్మాణం పూర్తి అవుతాయో తెలియని పరిస్థితిలో లబ్ధిదారులు ఉన్నారన్నారు. తూర్పు నియోజకవర్గంలో ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు పేద ప్రజల ఆశాజ్యోతి అని అన్నారు. ఈ కార్యక్రమం లో డివిజన్ పార్టీ అధ్యక్షులు గద్దె ప్రసాద్, ఈశ్వర్ పేరేపి, కొర్రపాటి శ్రీనివాస్, చిట్టా నిర్మల, నూతి శ్రీనివాస్, వేములపల్లి శ్రీనివాస్, శొంఠి నాగేశ్వరరావు, కురుముల రాజా, బావిరాజు నాని, సాయిలక్ష్మీ, రాధారపు యల్లబాబు, నాగూర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ముందు రాజకీయాలు మాట్లడటం తగదు !

- గిరిజన సమస్యలు గాలికొదిలేసి ప్రతిపక్ష నేతలపై మాటల దాడి చేస్తారా..?
- ముఖ్యమంత్రి జగన్‌పై మండిపడ్డ గుమ్మడి సంధ్యారాణి



**పార్వతీపురం (చైతన్యరథం):** అమ్మఒడి పథకం ప్రారంభానికి ముఖ్యమంత్రి హోదాలో పార్వతీపురం మన్యం జిల్లా కురుపాంకు విచ్చేసిన జగన్మోహన్‌రెడ్డి విద్యార్థుల ముందు రాజకీయాలు, పవన్ కళ్యాణ్ వ్యక్తిగత వ్యవహారాల గురించి మాట్లాడటం తగదని, మన్యంలో గిరిజనలు ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టి పెట్టాల్సిందిపోయి ప్రతిపక్ష నేతలపై మాటలదాడి చేయదం దారుణమని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు, సాలూరు నియోజకవర్గం టీడీపీ ఇన్‌ఛార్జ్ గుమ్మిడి సంధ్యారాణి ఆగ్రహం వ్యక్తం చేశారు. మన్యం జిల్లా పరిధిలో పట్టిపీడిస్తున్న ప్రధాన సమస్యలపై ప్రస్తావించకపోవడం శోచనీయమని, ముఖ్యమంత్రి సమావేశంలో గిరిజన సంక్షేమ శాఖ మంత్రికి కనీసం మాట్లాడటానికి అవకాశం కల్పించకపోవడం విచారకమన్నారు. అమ్మఒడి పథకం గత నాలుగు సంవత్సరాల క్రితమే ప్రారంభించి, మళ్ళీ ప్రతి సంవత్సరం ఈ పథకం ప్రారంభిస్తుండడం ప్రజలను మోసం చేయడమే అవుతుందన్నారు. ఒకే పథకాన్ని ఐదేళ్లలో ఎన్ని సార్లు ప్రారంభిస్తారో అని ప్రజలు హేళనగా మాట్లాడుతున్నారు. జిల్లాలో పట్టిపీడిస్తున్న అడవి ఏనుగుల సమస్య పరిష్కారం గూర్చి మాట్లాడకపోవడం విచారకరమన్నారు. ఏనుగులు గ్రామాల్లో సంచరించి ప్రజలపై దాడులు చేయడంతో అనేకమంది చనిపోయారు. రైతులు కష్టపడి పండించిన పంటలను ఏనుగులు ధ్వంసం చేస్తున్నాయి. ఫలితంగా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఈ విషయాలపై జగన్ స్పందిస్తారని, పూర్ణపాడు లాభేసు వంతెనపై అభివృద్ధి పనులు గురించి మాట్లాడతారని గిరిజనం ఎంతో ఆశగా ఎదురు చూసినప్పటికి జగన్ మాత్రం ఈ విషయాలపైకాకుండా రాజకీయ ప్రసంగానికే ప్రాధాన్యత ఇవ్వడం దారుణమన్నారు. ఇప్పటికే సరైన వసతులు లేక గిరిజనలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని, కనీస వైద్య సదుపాయాలు లేక ప్రజల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. కురుపాం సమస్యలపై వెంటనే సీఎం స్పందించాలని గుమ్మడి సంధ్యారాణి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణం, నాలుగు మండలాల అధ్యక్షులు సీనియర్ నాయకులు, క్లస్టర్ ఇన్‌చార్జిలు, యూనిట్ ఇన్చార్జిలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాసు మహేష్ రెడ్డి అక్రమాలపై చర్యలు తీసుకోవాలి

- మాజీ ఎమ్మెల్యే యరపతినేని డిమాండ్



**గురజాల (చైతన్యరథం):** గురజాల నియోజకవర్గంలో వైసీపీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అక్రమాలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయని, దాచేపల్లి మండలం బుట్రుపాలెం అటవీ ప్రాంతంలో మహేష్‌రెడ్డి ఆధ్వర్యంలో అతని అనుచరులు పెద్ద ఎత్తున రంగు రాళ్లు తరలించి వందల కోట్ల రూపాయలు సొమ్ము చేసుకుంటున్నారని టీడీపీ మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. రంగు రాళ్ల తరలించే ముఠాను అడ్డుపెట్టుకుని అటవీ అధికారులపైనే కాసు మహేష్‌రెడ్డి అతని అనుచరులు దాడులకు పాల్పడటం దుర్మార్గమన్నారు. మితిమీరిన ధనార్జనతో ఎంత బరితెగించి వ్యవహరిస్తున్నారో ప్రజలు అర్థం చేసుకోవా లన్నారు. అటవీ అధికారులపై దాడులకు పాల్పడిన వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాసు మహేష్‌రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ రంగురాళ్ల ముఠా దందాని నిరోధించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నియో జకవర్గంలో అటవీ ప్రాంతంలో గ్రావెల్, రాళ్లు, రంగు రాళ్లు తర లిస్తూ అక్రమ మైనింగ్ చేస్తున్నవారిపై కఠినంగా శిక్షించాల న్నారు. వైసీపీ అకృత్యాలను ప్రశ్నిస్తున్న వారిపైనే కాసు మహేష్ రెడ్డి అనచరులు దాడులకు తెగబడుతూ తాలిబన్లు కంటే ఘోరం గా వ్యవహరిస్తున్నారని అన్నారు. మహేష్‌రెడ్డి తన అక్ర మార్జన తో ఇప్పటికే 11 మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు లకు చెందిన నాయకుల్ని పొట్టనబెట్టుకున్నారని, ఇష్టారీతిన మైనింగ్‌కు పాల్పడటంతో ఇటీల పలువురు చిన్నారులు నీటి గుంతల్లో పడి చనిపోవడం బాధాకరమన్నారు. వైసీపీ నాలుగేళ్ల పాలన లో రాష్ట్రం రావణాకాష్టంలా మారిపోయిందని, సైకో పాలన పోయి సైకిల్ పాలన రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

# ఉదయగిరి నియోజకవర్గ వాసులతో 'బొల్లినేని' ఆత్మీయ సమావేశం

▲ వచ్చే ఎన్నికల్లో పార్టీ గెలుపుకు సహకరించాలని విజ్ఞప్తి



**విజయవాడ(చైతన్యరథం):** నగరంలో నివసిస్తున్న ఉదయగిరి ప్రాంత వాసులతో మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకట రామారావు బుధవారం స్థానిక భవానీపురంలోని కాస్రోల్ హొటల్లో విజయవాడ మాజీ కార్పొరేటర్ యేదుపాటి రామయ్య అధ్వర్యంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బొల్లినేని వెంకట రామారావు మాట్లాడుతూ... మన రాష్ట్రం, నియోజకవర్గ భవిష్యత్తు బాగుండాలంటే చంద్రబాబు తిరిగి ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందన్నారు. టీడీపీ హయంలో ఉదయగిరి నియోజకవర్గంలో రూ.3,600 కోట్ల మేర అభివృద్ధి పనులు జరిగాయన్నారు. మన ప్రాంతం నుంచి వలసలు అగిపోతాయనుకున్న సమయంలో వైసీపీ ప్రభుత్వం అదికారంలోకి రావడంతో ఇంకా వలసల పెరిగాయన్నారు. ఈసారి అదికారంలోకి రాగానే మన ప్రాంతంలో స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలను ఏర్పాటు చేసి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా కృషి చేస్తామని రామారావు హామీ ఇచ్చారు. రాబోమే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ మన ప్రాంతానికి వచ్చి పార్టీ విజయంలో భాగస్వామ్యం కావాలని కోరారు. వివిధ ప్రాంతాల్లో నివసిస్తున్న ఉదయగిరి ప్రాంత ప్రజలకు అక్కడి టీడీపీ నాయకులు సహకరిస్తూ వారి ఎదుగుదలకు తోడ్పాటు అందిస్తున్నారని, అయితే సొంత నియోజకవర్గం అభివృద్ధిపై కూడా దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని విజయవాడ మాజీ కార్పొరేటర్ యేదుపాటి రామయ్య వ్యాఖ్యానించారు. ఉదయగిరి నియోజకవర్గ అభివృద్ధికి బొల్లినేని వెంకట రామారావు సహకరిస్తారని, వచ్చే ఎన్నికల్లో పార్టీ గెలుపుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి లింగమనేని శివ రామ ప్రసాద్, ఎన్టీఆర్ జిల్లా తెలుగు దేశం పార్టీ కార్యాలయ కార్యదర్శి సారేపల్లి రాధాకృష్ణ , ఎన్టీఆర్ జిల్లా మీడియా కోఆర్డినేటర్ స్థానిక మాజీ కార్పొరేటర్ యేదుపాటి రామయ్య, రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యవర్గం కార్యదర్శి ధనేకుల సుబ్బారావు, పోనుగు పాటి చిన్న సుబ్బయ్య, కుంకు నాగేశ్వర రావు, నేలకుర్తి వెంకటరావు, బాబ్బురి శ్రీనివాస్, పత్తి సుధాకర్, గుండపనేని బాబురావు చౌదరీ, మైనంపాటి వెంకటేశ్వరరావు, గద్దం ప్రసన్నాంజనేయులు, మాల్యాద్రి, మలినేని వెంకటేశ్వర్లు, రవెళ్ళ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల జీవితాల్లో బక్రీద్ సుఖసంతోషాలు నింపాలి

▲ ముస్లిం సోదరులతో మసీదులో ప్రార్థనలు చేసిన వర్ల కుమార్ రాజా



**పామర్రు(చైతన్యరథం):** త్యాగానికి ప్రతీక అయిన బక్రీద్ సందర్భంగా ముస్లిం సోదరులంతా సంతోషంగా పండుగ చేసుకోవాలని పామర్రు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. పామర్రు నియోజకవర్గం పమిడిముక్కల మండలం మేడూరు మసీదులో ముస్లిం సోదరులతో కలిసి ప్రార్ధనలు చేసి... శుభాకాంక్షలు తెలియజేశారు. సమాజ హితం కోసం అల్లాహ్ ఆజ్ఞ మేరకు మహ్మద్ ప్రకవక్త తన ప్రియ కుమారుల్లో ఒకరిని త్యాగం చేయడానికి సిద్ధపడగా.. ఆ త్యాగాన్ని స్మరిస్తూ జరుపుకునే పండుగే ఈద్- అల్- అదా. జీవితంలో ఎదురయ్యే ఎలాంటి సమస్యలకు వెరవకుండా దేవునిపై విశ్వాసాన్ని కలిగి, సన్మార్గంలో జీవనాన్ని సాగించాలనే గొప్ప సందేశాన్ని బక్రీద్ పండుగ చాటుతుంది.

తమకు ఉన్న దాంట్లో నుంచే ఇతరులకు కొంత పంచిపెట్టడాన్ని మించిన దాతృత్వం మరొకటి లేదు అనే స్ఫూర్తి సూత్రంతో సంతోషకరంగా నా ముస్లిం సోదరులంతా కుటుంబ సమేతంగా పండుగ జరుపుకోవాలని కోరుకుంటున్నానని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ పామర్రు నియోజకవర్గ ఇంచార్జ్ వర్ల కుమార్ రాజాతోపాటు గుళ్ళపల్లి సురేష్ బాబు, స్వామి, తలకటూరి కొండలరావు, ఎస్.కె నాగుల, చోరగుడి నవీన్, కొండవీటి ఈశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలకు బూత్ కమిటీలు సిద్ధంగా ఉండాలి

▲ జగ్గంపేట పద్మనాభ నగర్ బూత్ కమిటీ సమావేశంలో జ్యోతుల నెహ్రూ



**జగ్గంపేట (చైతన్యరథం) :** రావులమ్మనగర్‌లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ అధ్యక్షతన పద్మనాభనగర్ బూత్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ ఎన్నికలు ఎప్పుడు వచ్చిన బూత్ కమిటీలు సిద్ధంగా ఉండాలని ముఖ్యంగా ఈ వైసీపీ ప్రభుత్వం లక్షల్లో దొంగ ఓట్లు చేర్పించారని వాటిని వెలికి తీసే బాధ్యత బూత్ కమిటీల దేనని ప్రజల్లోకి తెలుగుదేశంపార్టీ మినీ మేనిఫెస్టో మీ భవిష్యత్తుకు గ్యారెంటీ ఎన్నికల హామీలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ప్రతి 100 మందికి కుటుంబ సాధికారక సారధులను నియమించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, పాలచర్ల సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## మినీ మేనిఫెస్టోపై ప్రజల్లో సానుకూల దృక్పథం

▲ రామచంద్రపురంలో ఇంటింటికి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం చేపట్టిన రెడ్డి సుబ్రహ్మణ్యం

**రామచంద్రపురం (చైతన్యరథం) :** టీడీపీ మహానాడు వేదికగా ప్రవేశపెట్టిన మినీ మ్యానిఫెస్టోలోని పథకాల పట్ల ప్రజల్లో ఇప్పుడిప్పుడే సానుకూల దృక్పథం ఏర్పడుతుందని, వచ్చే దసరా నాటికి పూర్తిస్థాయి మ్యానిఫెస్టో అంశాలను ప్రజల ముందుకు తీసుకొచ్చేందుకు పార్టీ అధినాయకత్వం సిద్ధమౌతుందని రామచంద్రపురం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ రెడ్డి సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. మినీ-మ్యానిఫెస్టోలో ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలపై రామచంద్రపురం పట్టణ 1వ వార్డు కొత్తూరు నందు కరపత్రాలు పంపిణీ చేస్తూ ఇంటింటి ప్రచారం చేపట్టారు. మహాశక్తి పథకం ద్వారా ఆడబిడ్డ నిధి, తల్లికి వందనం, దీపం పథకం, ఉచిత బస్సు ప్రయాణం, ఇంటింటికి ఉచిత మంచినీటి సౌకర్యం, అన్నదాత పెట్టుబడిసాయం, యువతకు ఉద్యోగాలు, నిరుద్యోగభృతి, బీసీలకు రక్షణ చట్టం వంటి అంశాలను వివరించారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి సామాన్యులపై మోయలేని భారాలు మోపి ప్రజల్ని పీక్కుతింటున్నారని మండిపడ్డారు. చెత్తపై పన్ను వేసిన చెత్త ముఖ్యమంత్రిగా జగన్ చరిత్రలో నిలిచిపోతారని మండిపడ్డారు. నాలుగేళ్లలో



రాష్ట్రం సర్వనాశమైందని, పెట్టుబడులు లేక ఉద్యోగాలు ఇవ్వలేక, ఉపాధి లభించక యువత ఇతర ప్రాంతాలకు వలసపోతున్నారని అన్నారు. టీడీపీతో భవిష్యత్తుకు గ్యారెంటీ అని వచ్చే ఎన్నికల్లో పార్టీ గెలుపుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చైతన్యరథం

# అబద్ధాలు చెప్పడం..మోసం చేయడం జగన్ నైజం

▼ ప్రభుత్వంపై మండిపడ్డ బీసీ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి సింహాద్రి కనకాచారి



**విజయవాడ (చైతన్యరథం) :** అబద్ధాలు చెప్పడం, మోసం చేయడం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నైజమని, అధికారం కోసం అడ్డగోలు హామీలు ఇచ్చిన జగన్‌రెడ్డి... అధికారంలోకి వచ్చాక ప్రజల్ని నిండా మోసం చేశారని టీడీపీ రాష్ట్ర బీసీ ఫెడరేషన్ ప్రధానకార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి, రాష్ట్ర పార్టీ కార్యదర్శి సింహాద్రి కనకాచారిలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు విజయవాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ... ఎన్నికలకు ముందు జగన్ మాటలు కోటలు దాటాయని, అధికారంలోకి రాగానే జగన్‌రెడ్డి మోసం బయటపడిందన్నారు. అమ్మఒడి పథకం గురించి జగన్ ప్రభుత్వం చెబుతున్నవన్నీ పచ్చి అబద్దాలేనని, 83 లక్షల మంది లబ్ధిదారులుంటే.. కేవలం 42 లక్షల మందికి మాత్రమే అమ్మఒడి ఇవ్వడం మోసం కాదా? అని ప్రశ్నించారు. ఒక ఇంట్లో ఎంతమంది విద్యార్థులుంటే అంతమందికి రూ.15 వేలు ఇస్తానని ఎన్నికలు ముందు చెప్పిన జగన్ ఇప్పుడు ఒక్క బిడ్డకే నిధులు ఇవ్వడం వివక్ష కాదా? అని ప్రశ్నించారు. అమ్మ ఒడికి అనేక అంక్షలు పెట్టిన జగన్ రెడ్డి ప్రభుత్వం లబ్ధిదారుల్ని తగ్గించే ప్రయత్నం చేయడం దుర్మార్గమన్నారు. దొంగ బటన్‌లు నొక్కే కార్యక్రమాలకు ప్రజాధనాన్ని దుబారా చేస్తూ ప్రచార అర్భాటాలతో ప్రజల్ని మోసం చేయడం దారుణమన్నారు. విద్యా రంగంపై జగన్ చేసిన వ్యాఖ్యలు కోటలు దాటుతుంటే... విద్యా ప్రమాణాలు మాత్రం గడప దాటడం లేదన్నారు. అమ్మఒడి అనే పథకం నాటకమని నాన్న బుడ్డి వాస్తమన్నారు. విద్యతోనే బతుకు మారుతుందని బలంగా నమ్మే టీడీపీ అధికారంలోకి రాగానే తల్లికి వందనం పేరుతో ఇంట్లో చదువుకునే పిల్లలందరికీ రూ.15 వేల చొప్పున ఇస్తామని చంద్రబాబునాయుడు మినీ మ్యానిఫెస్టోలో హామీ ఇవ్వడం హర్షణీయమన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు పూర్తిగా తగ్గిపోవడానికి ప్రధాన కారణం జగన్‌రెడ్డి చేతగానితనమేనన్నారు. జగన్‌రెడ్డికి ఎంతసేపు సొంత ఖజానాన్ని నింపుకోవడం, దోషులను కాపాడడం, అవినీతిపరులకు అండగా నిలబడటం తప్ప... పాలన చేతకాదన్నారు. రాష్ట్రాన్ని గాడిలో పెట్టాలంటే చంద్రబాబు తిరిగి ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

---

## పాలన చేతకాదని ప్రజలకు
# క్షమాపణ చెప్పాలి : ముద్దరబోయిన

▼ ప్రజలకు త్రాగునీరు, రహదారులు ఏర్పాటు చేయలేని చేతకాని ప్రభుత్వం

▼ అధికార పార్టీకి భజన చేయడం తప్ప, ప్రజా సమస్యలు పట్టవు

▼ మాజీ ఎమ్మెల్యే ముద్దరబోయిన వెంకటేశ్వరరావు



**నూజివీడు(చైతన్యరథం):** కనీసం త్రాగునీరు రహదారులు కూడా ఏర్పాటు చేయలేదు దద్దమ్మ ప్రభుత్వం స్థానిక సంస్థల ప్రతినిధులు రాజీనామాలు చేసి తమకు పాలన చేతకాదని ప్రజలను క్షమాపణ కోరాలని నూజివీడు నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి మాజీ శాసనసభ్యులు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. ముసునూరు మండలం రమణక్కపేట గ్రామంలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రమణక్కపేట గ్రామస్తులు కనీసం త్రాగునీరు కూడా పంచాయతీ వారు అందించలేకపోతున్నారని వేసవిలో సైతం తమ బాధలు వర్ణనాతీతంగా ఉన్నాయని గ్రామస్థాయి ప్రజా ప్రతినిధులకు అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన కనీసం తమను పట్టించుకున్న దాకల లేదని చుట్టూ ఉన్న రైతుల దయా దాక్షిణాలపై తెచ్చుకోవాల్సిన పరిస్థితి వచ్చిందని ముద్దరబోయిన వెంకటేశ్వర రావుకి గ్రామస్తులు విన్నవించారు. ఈ సందర్భంగా ముద్దరబోయిన స్థానిక ప్రజా ప్రతినిధుల వ్యవహార శైలిపై అసంతృప్తి వ్యక్తం చేశారు. వేసవికాలంలో తాగునీటి ఎద్దడి లేకుండా చూడాల్సిన ప్రభుత్వం నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరించడం తగదన్నారు. ఇప్పటివరకు తాగునీరు సరఫరా చేయలేకపోవడం పై ప్రజలకు వివరణ సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు ఏమి చేస్తున్నారు వాళ్ల అధికార పార్టీ వారికి భజన చేయడం తప్ప. తమను ఎన్నుకున్న వారి యోగక్షేమాలు చూడటం ఇదేనా అధికార పార్టీ వారికి చేతనైనది తమకు చేతకాదు అంటే రాజీనామా చేసి వెళ్లాలని ముద్దరబోయిన ఘాటుగా స్పందించారు. అయినా పంచాయతీనిధులను రాష్ట్రం తీసుకుపోతుంటే గ్రామస్థా యిలో ఏ పనులు చేయాలని పిస్తుందని జగన్ రెడ్డి మీ పాలన అమోఘం అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. పాలన చేతకాకపోతే రాజీనామా చేసి తప్పుకుంటానని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి స్థానిక ప్రజాప్రతినిధులను నిలబెట్టుకుంటారా అంటూ ప్రశ్నించారు.ఈ సందర్భంగా స్థానిక ప్రజలు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు దగ్గరికి తీసుకు వచ్చిన సమస్యలు పై అక్కడికక్కడే ఎండిఓతో మాట్లాడటం జరిగింది. రెండు మూడు రోజుల్లో ఈ సమస్యలను అధికారులు స్పందించి పరిష్కరించకపోతే కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి తీవ్రంగా స్పందిస్తామని ముద్దరబోయిన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ముసునూరు మండల పార్టీ అధ్యక్షులు దేవినేని డేలరామ్, మండల ప్రధాన కార్యదర్శి కందుల పిచ్చయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు రంగు అంజనేయులు,గ్రామ ప్రధాన కార్యదర్శి ఉప్పే సత్యనారాయణ , యూనిట్ ఇంచార్జ్ రంగు వాసు, గ్రామ నాయకులు అరుమూళ్ళ వెంకటేశ్వరావు, కంటే సత్యనారాయణ, రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వాణ కార్యదర్శి గద్దె రఘు బాబు, నూజివీడు మండల పార్టీ అధ్యక్షులు ముసునూరు రాజా,నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు హరికోటి సంగీత రావు, మేదరమెట్ల సురేంద్రరావు ,నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు యనమదల సత్యనారాయణ (వాని) ,మరియు తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

---

## వైసీపీ నుంచి టీడీపీలోకి
## 100 మంది చేరికలు

▼ శృంగవరంలో వైసీపీకి షాక్

▼ వరుపుల సత్య ప్రభ రాజా సమక్షంలో టీడీపీలో చేరిన పలువురు

**కాకినాడ(చైతన్యరథం) :** రౌతుల పూడి మండలం, శృంగవరంలో నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి శ్రీ వరుపుల సత్య ప్రభ రాజా సమక్షంలో టీడీపీలో చేరిన 100 మంది వైస్సార్సీపీ శ్రేణులను పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించిన సత్య ప్రభ రాజా పార్టీలో చేరిన వారికి భవిష్యత్‌లో అండగా ఉంటామని ధైర్యంగా పార్టీ కోసం పని చేయాలని అమె ఈ సందర్భంగా వారిని కోరారు. పార్టీ చేరిన వారందరికీ అమె కృతజ్ఞతలు తెలిపారు. **పార్టీ లో చేరిన వారు.** ఈగల సీతయ్య, పల్లా దేవుళ్ళు,దార్ల మరకయ్య, బర్ల నాగరాజు, ఉప్పలపాటి సూరిబాబు, అల్లు శ్రీను, పల్లా శ్రీను, తేలు బాబ్జి, పల్లా రమణ, ఈపు బాబూరావు, బర్ల రాజు, ఈగల వీరబాబు, దేవాది నాగరాజు, ఈగల రాంబాబు, బడే సింహాచలం, బడే చంటిబాబు, బడే రాజు, కాపారపు రాజు, వడ్డి వీరబాబు, శివకోటి సింహాచలం లాండా నూకరాజు, బడే ఏసుబాబు, ఎమ్మిరి అప్పన్న, నడిపల్లి పెద్దోడు అనే సత్యనారాయణ, బైపా దేవుళ్ళు, కొల్లాబత్తుల సూరిబాబు, బడే తలుపులియ్య, దేవుళ్ళు..ఈ కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు, శృంగవరం గ్రామ టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..



# యుసీసీపై ఆప్ ప్రకటనతో కొత్త ఊహాగానాలు

న్యూఢిల్లీ: దేశంలో ఉమ్మడి పౌర స్మృతి - యూనిఫామ్ సివిల్ కోడ్ (యుసీసీ)కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పట్టుదలగా ఉన్న నేపథ్యంలో పార్లమెంటులో సంఖ్యాబలంపై కొత్త లెక్కలు,అంచనాలు వస్తున్నాయి. 2024 సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని దీన్ని అమలు చేయడానికి చట్టాన్ని తీసుకురావడానికి బిజెపి ప్రయత్నిస్తుందనే ఊహాగానాలు బలంగా వినపడుతున్నాయి. పార్లమెంటు ద్వారా చట్టాన్ని తీసుకురావడానికి అధికారపార్టీకి అవసరమైన సంఖ్యాబలం ఉందా అనేదే ఇక్కడ పెద్ద ప్రశ్న. స్పష్టమైన మెజారిటీ ఉన్న లోకసభ వరకూ బీజేపీకి ఇబ్బంది లేదు. అయితే రాజ్యసభ విషయంలోనే ఇబ్బందులన్నీ. అక్కడ బీజేపీకి మెజారిటీ లేకపోవడమే దీనికి కారణం.



ఇప్పుడు, బీజేపీ ప్రత్యర్థుల్లో ఒకటైన ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్) చేసిన ప్రకటన కొత్త ఆలోచనకు తెరతీసింది. అరవింద్ కేజ్రీవాల్ నేతృత్వంలోని ఆప్ అగ్రనేత బుధవారం "సూత్రప్రాయంగా" యూనిఫాం సివిల్ కోడ్ డిమాండ్‌కు మద్దతు ఇస్తున్నట్లు చెప్పారు. అయితే ఈ విషయంపై ఏకాభిప్రాయానికి ప్రయత్నించాలన్నారు. కేజ్రీవాల్ ప్రకటనతో పలు ఊహాగానాలు మొదలయ్యాయి. ఢిల్లీలో అధికార యంత్రాంగం ఎన్నికైన ప్రజా ప్రభుత్వనియంత్రణలోనే ఉండాలంటూ ఇటీవల సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. దీనిపై కేంద్రం స్పందించి ఢిల్లీలో అధికార యంత్రాంగం కేంద్రం నియంత్రణలోనే ఉంటుందంటూ ఆర్డినెన్స్ తీసువచ్చింది. ఈ ఆర్డినెన్స్‌కు వ్యతిరేకంగా పోరాడుతున్న ఆప్ తనకు మద్దతుఇవ్వాలంటూ వివిధపార్టీలను కోరింది.కొన్నిపార్టీలు మద్దతు తెలిపాయి. కాంగ్రెస్ మాత్రం ఇంకా ఎటూ తేల్చకుండా ఉంది.దీనిపై ఆప్ ఆగ్రహంగా ఉంది. ఈ నేపథ్యంలో యూనిఫామ్ సివిల్ కోడ్‌పై ఆప్ తాజా ప్రకటనతో కొత్త ఊహాగానాలు మొదల య్యాయి. అయితే తన బద్ధ శత్రువైన బీజేపీకి ఆప్ ఎంత వరకూ మద్దతిస్తుందనే దానిపై సందేహాలున్నప్పటికీ అధికార బీజేపీని తక్కువగా అంచనా వేయలేని పరిస్థితి.

రాజ్యసభలో ప్రస్తుతం 237మంది సభ్యులుఉండగా ఎనిమిదిస్థానాలు ఖాళీగా ఉన్నాయి. కాబట్టి 119 మెజారిటీ మార్క్‌గా ఉంది. బీజేపీకి 92మంది ఎంపీలు, దాని మిత్రపక్షమైన ఏఐఏడీఎంకేకు నలుగురు, బీజేపీకి మద్దతు ఇచ్చే మరో ఏడు చిన్న పార్టీలకు ఒక్కొక్కరు చొప్పున ఉన్నారు. అన్నీ కలిపితే 103.ఇప్పుడు దీనికి ఒక ఇండిపెండెంట్ ఎంపీ, ఐదుగురు నామినేటెడ్ సభ్యుల మద్దతు కూడా కలిపితే బీజేపీ మెజారిటీ మార్కుకు ఇంకా పది తక్కువగా ఉంది. నవీన్ పట్నాయక్ నేతృత్వంలోని బిజూ జనతాదళ్‌కు చెందిన 9మంది ఎంపీలు, బిల్లుకు మద్దతు ఇస్తామని చెప్పినప్పటికీ, బిజెపి ఇంకా మెజారిటీ మార్కు దాటలేదు. ఇప్పటి వరకూ అన్ని బిల్లుల విషయంలోనూ అధికార పార్టీకి మద్దతిచ్చిన జగన్ మోహన్‌రెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ యూనిఫాం సివిల్ కోడ్‌కు మాత్రం మద్దతివ్వబోమని పలు సందర్భాల్లో చెప్పింది. ఆప్ మద్దతు ఉంటే రాజ్యసభ లో బీజేపీ సులభంగా గట్టెక్కుతుంది. రాజకీయాలు ఎలా మారతాయో చూడాలి.

# మణిపూర్‌లో రాహుల్ కాన్వాయ్ నిలిపివేత



బాధిత ప్రాంతాలకు హెలీకాప్టర్‌లో కాంగ్రెస్ నేత

ఇంఫాల్: జాతుల వైరంతో చెలరేగిన హింసతో రగిలిపోతున్న మణిపూర్‌లో రెండు రోజుల పర్యటన నిమిత్తం ఆ రాష్ట్రానికి చేరుకున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కాన్వాయ్‌ని చురాచంద్‌పూర్‌కు వెళ్లే మార్గంలో పోలీసులు గురువారం అడ్డుకున్నారు. భద్రతా కారణాల దృష్ట్యా రాహుల్ గాంధీ కాన్వాయ్‌ను ఇంఫాల్‌కు 20కిలోమీటర్ల దూరంలోని బిష్ణుపూర్ వద్ద నిలిపివేసినట్లు పోలీసులు తెలిపారు. దీంతో రాహుల్ ఇంఫాల్‌కు తిరిగి వెళ్లారు. అక్కడి నుండి రోడ్డు మార్గం బదులుగా హెలికాప్టర్‌లో చురచంద్‌పూర్‌కు వెళతారు. రాహుల్ గాంధీ ప్రయాణించే మార్గంలో పెద్దఎత్తున మహిళా నిరసనకారులు ఉండడంతో ఈ చర్య తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. రాహుల్ పర్యటనలో హింసాత్మక సంఘటనలు జరుగుతాయనే అనుమానంతో ముందుజాగ్రత్తగా, బిష్ణుపూర్‌లో కాన్వాయ్‌ని ఆపివేయమని అభ్యర్థించాము"అని ఒక పోలీసు అధికారి తెలిపారు. రాహుల్ చురచంద్‌పూర్‌కు వెళ్లి సహాయ శిబిరాలను సందర్శించి జాతి కలహాల కారణంగా నిరాశ్రయులైన ప్రజలను పరామర్శిస్తారు. ఈ ఏడాది మేలో జాతి కలహాలు ప్రారంభమైనప్పటి నుండి దాదాపు 50, 000 మంది ప్రజలు ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా 300 పైగా సహాయక శిబిరాల్లో తలదాచుకుంటున్నారు. మైతేయి తెగవారికి షెడ్యూల్డ్ తెగ(ఎస్టీ)హోదా ఇస్తున్నారనే ప్రకటనకు నిరసనగా మే 3న కొండ జిల్లాల్లో 'గిరిజన సంఘీభావ యాత్ర' నిర్వహించిన తర్వాత మణిపూర్‌లో ఘర్షణలు ప్రారంభమయ్యాయి. మణిపూర్‌లో తాజా హింసాకాండకు ముందుకుకి జాతీయులను రిజర్వ్ ఫారెస్ట్ భూములనుండి ఖాళీ చేయించే విషయంపై ఉద్రిక్తత ఏర్పడింది, ఇది చిన్న ఆందోళనలకు దారితీసింది.రాష్ట్ర రాజధాని ఇంఫాల్ లోయలో, చుట్టుపక్కల నివసించే మైటీ జాతీయులకు, కొండలలో స్థిరపడిన కుకీ తెగల మధ్య జరిగిన ఘర్షణల్లో ఇప్పటివరకు 100మందికి పైగా మరణించారు. మణిపూర్ జనాభాలో మెయిటీలు దాదాపు 53శాతం ఉన్నారు. వీరు ఇంఫాల్ లోయలో ఎక్కువగా నివసిస్తున్నారు. గిరిజనులైన నాగాలు, కుకీలు జనాభాలో మరో 40శాతం ఉన్నారు.వీరంతా కొండ ప్రాంతాల్లో నివసిస్తున్నారు.

# మణిపూర్‌లో కాల్పులు, తిప్పికొట్టిన సైన్యం



ఇంఫాల్: మణిపూర్‌లోని కాంగ్‌పోక్పి జిల్లాలో గురువారం తెల్లవారుజామున ఘర్షణ జరిగినట్లు భారత సైన్యం నివేదించింది, హరాథేల్ గ్రామంలో సాయుధ దుండగులు కాల్పులకు తెగబడ్డారు. అయితే సైన్యం వెంటనే స్పందించి వాటిని అడ్డుకుని, పరిస్థితి చేయిదాటకుండా నిరోధించింది. సమీపంలోని దళాలను సమీకరించినట్లు పరిస్థితి అదుపు సేసినట్టు సైన్యం తెలిపింది.

ఈ క్రమంలో, సైనిక బలగాలపైనా సాయుధ దుండగులు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో ప్రాణ నష్టం జరిగినట్లు తెలుస్తోంది. అయితే సైనిక అధికారులు ప్రాణ నష్టాన్ని ధృవీకరించటం లేదు. కాల్పులు జరిగిన ప్రాంతంలో పెద్దసంఖ్యలో జనాలు ఉన్నారని మాత్రం తెలిపింది.



## విరిగిపడిన కొండచరియలు

# చిక్కుకుపోయిన పర్యాటకులు

న్యూఢిల్లీ: భారీ వర్షం కారణంగా కొండచరియలు విరిగిపడటంతో ఉత్తరాఖండ్‌లోని చమోలీలో గురువారం కీలకమైన హైవేలో కొంత భాగం కొట్టుకుపోయి పదుల సంఖ్యలో పర్యాటకులు చిక్కుకుపోయారు. బద్రీనాథ్‌కు వెళ్లే జాతీయ రహదారి 7లోని కొంత భాగం చమోలి జిల్లాలోని చింకా సమీపంలో శిథిలాలతో నిండిపోయింది. దీంతో వాహనాలు ఎక్కడివి అక్కడే నిలిచిపోయాయి. ఉత్తరాఖండ్‌లోని కొన్ని ప్రాంతాల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ ప్రకటించింది. ఇలా ఉంటే రెండు రోజుల క్రితం ఆకస్మిక వరదల కారణంగా పొరుగున ఉన్న హిమాచల్ ప్రదేశ్‌లోని మండి - కులులను కలిపే జాతీయ రహదారిపై కొండచరియలు విరిగిపడి 15 కిలోమీటర్ల పొడవున ట్రాఫిక్ నిలిచిపోయింది. దీని కారణంగా 200 మంది ప్రజలు, వారిలో ఎక్కువ మంది పర్యాటకులు చిక్కుకుపోయారు. ఈ ఏడాది ఇప్పటి వరకు హిమాచల్ ప్రదేశ్‌లో వర్షాలకు సంబంధించిన సంఘటనల కారణంగా 19 మంది మరణించగా, 34 మందికి గాయపడ్డారు. మరో ముగ్గురు గల్లంతయ్యారు. కాగా నైరుతి రుతుపవనాలు ఈ సంవత్సరం కొత్త నమూనాలో దేశంలోని వివిధ ప్రాంతాలకు చేరుకున్నాయి. భారతదేశంలోని 80 శాతానికి పైగా ప్రాంతాలకు విస్తరించాయి. జూన్ 25న ఒకే రోజు ఢిల్లీ , ముంబైని రుతుపవనాలు తాకటం 62 సంవత్సరాల్లో ఇదే మొదటిసారి కావటం విశేషం. సాధారణంగా, రుతుపవనాలు జూన్ 1 నాటికి కేరళకు, జూన్ 11 నాటికి ముంబైకి, జూన్ 27 నాటికి ఢిల్లీకి చేరుకుంటాయి.

# ఉక్రెయిన్‌కు ఈయూ మరింత సాయం

బ్రస్సెల్స్: రష్యాతో యుద్ధంతో అతలాకుతలమవుతున్న ఉక్రెయిన్‌కు మరింత సాయం అందించడానికి యూరోపియన్ యూనియన్ (ఈయూ) నిర్ణయించింది.బ్రస్సెల్స్‌లో జరిగే రెండు రోజుల ఈయూశిఖరాగ్ర సమావేశంలో మొత్తం 27 మంది నాయకులు ఉక్రెయిన్‌కు భద్రతా సాయాన్ని ఆమోదించనున్నారు. లిథువేనియాలో నాటో శిఖరాగ్ర సమావేశం జరగటానికి రెండు వారాల ముందు ఈయూ శిఖరాగ్ర సమావేశం జరుగుతోంది, అది కూడా యుద్ధంలో దెబ్బ తిన్న ఉక్రెయిన్‌పైనే ప్రధానంగా దృష్టి సారించనుంది. ఉక్రెయిన్‌కు భవిష్యత్ భద్రతా సాయానికి భాగస్వాములతో కలిసి సహకరించడానికి ఈయూ సిద్ధంగా ఉంది,ఇది ఉక్రెయిన్ దీర్ఘకాలికంగా తననుతాను రక్షించుకోవడానికి, ఇతర దేశాల దూకుడు చర్యలను, అస్థిరతా ప్రయత్నాలను నిరోధించడానికి సహాయపడుతుందని ఈయూ ప్రతినిధులు తెలిపారు.



అయితే ఎంత మొత్తంలో సాయం అందించాలనేది ఇంకా నిర్ణయించ లేదు. వరాలు ఇంకా నిర్ణయించబడ లేదు,అయితే ఉక్రెయిన్‌కుమద్దతుగా చాలా బలమైనరాజకీయ సందేశం ఇచ్చేలా సాయం ఉంటుందని మాత్రం చెప్పారు.

గత సంవత్సరం యుద్ధం ప్రారంభమైనప్పటి నుండి ఉక్రెయిన్‌కు ఈయూ అందించిన తక్షణసహాయంతో పోలిస్తే, దీర్ఘకాలిక సైనిక మద్దతు ఇక్కడ ప్రధాన అంశం అని వారు చెప్పారు. ఉక్రెయిన్ భద్రతా హామీలుఇవ్వడం అనేది ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ బలంగా ముందుకు తెచ్చిన ఆలోచన. ఉక్రెయిన్ నేడు ఐరోపాను రక్షిస్తోంది, ఐరోపాకు భద్రతా హామీలను అందిస్తోందని మే 31న బ్రాటిస్లావాలో చేసిన ప్రసంగంలో మాక్రాన్ పేర్కొన్నారు. నాటోలో వీలైనంత త్వరగా చేరాలనే ఉక్రెయిన్ ఒత్తిడిని శాంతింపజేసే మార్గంగా కూడా ఇది పరిగణించబడుతుంది.రష్యాతో యుద్ధంముగిసే వరకు ఉక్రెయిన్ నాటోలో చేరలేదని అన్ని మిత్ర దేశాలు అంగీకరిస్తున్నాయి. అయితే ఈ ప్రక్రియ వేగంగా జరగాలని అందరూ కోరుకుంటున్నారు. త్వరగా లేదా తరువాత,మాకు నాటోలో ఉక్రెయిన్ అవసరం.. అని ఎస్టోనియా ప్రధాన మంత్రి కాజా కల్లాస్ బుధవారం బ్రస్సెల్స్‌లో విలేకరులతో అన్నారు.ఇది ఉక్రెయిన్‌తో పాటు,యూరప్‌కు కూడా మంచిది. ఎందుకంటే ఐరోపా ఒక సంపన్న ప్రాంతంగా ఉండాలని మేము కోరుకుంటున్నాము. మన గడ్డపై యుద్ధాలు లేనప్పుడే మేము సంపన్నంగా ఉండగలమన్నారు. బాల్టిక్ దేశాలు కూడా నాటోలో ఉక్రెయిన్ చేరికకు బలమైన మద్దతుదారులుగా ఉన్నాయి. ఇప్పటివరకు ఉక్రెయిన్‌కు ఈయూ 2 వేల కోట్ల డాలర్లకు పైగా సైనిక సహాయాన్ని అందించింది. యురోపియన్ పార్లమెంట్, సభ్యదేశాలు తమ సొంత నిల్వలను తిరిగి నింపుకుంటూ ఉక్రెయిన్ కోసం సంయుక్తంగా ఆయుధాలను సేకరించేందుకు 300 మిలియన్ల డాలర్ల నిధులు ఉచ్చేందుకు సిద్ధంగా ఉన్నాయి. ఈయూ లోని పలుదేశాలు స్వతంత్రంగా ఉక్రెయిన్‌కు ట్యాంకులు, యుద్ధ విమానాలను పంపాయి.



## టైటానిక్ సబ్‌లో మృతుల అవశేషాలు లభ్యం

వాషింగ్టన్: అట్లాంటిక్ మహా సముద్రంలో ఇటీవల టైటానిక్ శిథిలాల సందర్శనకు ఐదుగురితో వెళుతూ విచ్ఛిన్నమై పేలిపోయిన మిని జలాంతర్గామి (టైటానిక్ సబ్)లో మృతి చెందినవారి అవశేషాలను నిపుణులు కనుగొని స్వాధీనం చేసుకున్నారు. సముద్ర గర్భంలో అత్యంత క్లిష్టతరమైన అన్వేషణ తరువాత లభ్యమైన మానవ అవశేషాలను అమెరికాకు చెందిన వైద్యనిపుణులు జాగ్రత్తగా అధికారికంగా విశ్లేషిస్తున్నారు. టైటానిక్ సబ్‌లో వెళ్లి ప్రాణాలు కోల్పోయాన వారిలో బ్రిటీష్ అన్వేష కుడు హమీష్ హార్డింగ్, ఫ్రెంచ్ జలాంతర్గామి నిపుణుడు పాల్-హెన్రీ నార్గోలెట్, పాకిస్తానీ-బ్రిటీష్ వ్యాపారవేత్త షాజాదా దావూద్, అతని కుమారుడు సులేమాన్ మరియు సబ్ అపరేటర్ ఓషన్ గేట్ ఎక్స్‌పెడిషన్స్ సంస్థ అధిపతి స్టాక్‌టన్ రష్ ఉన్నారు. ఒక పెద్ద కారు పరిమాణంలో ఉన్న టైటాన్‌సబ్ రెండుమైళ్ల కంటే ఎక్కువ లోతులో ఉత్తర అట్లాంటిక్ సముద్ర పీడనానికి గురై అంతర్గత ఒత్తిడితో పేలిపోయిన ప్రమాదంలో అందులో ఉన్న ఐదుగురూ అక్కడికక్కడే మరణించారు. సబ్‌మెర్సిబుల్ నుండి వెలికితీసిన శిథిలాలు తూర్పు కెనడాలో భద్రపరిచారు. దీంతో ఎంతో కష్టమైన అన్వేషణ, పునరుద్ధరణ ఆపరేషన్‌ను ముగించారు. ఆ శిథిలాలను మరింత విశ్లేషణ కోసం అమెరికా కోస్ట్ గార్డ్ వాహనంలో తీసుకువెళతామని సంస్థ తెలిపింది. "టైటాన్‌సబ్ విపత్తుకు దారితీసిన పరిస్థితులను అర్థం చేసుకోవడానికి ఇంకా చాలా పరిశోధన చేయాల్సి ఉంది. ఇలాంటి విషాదం మళ్లీ జరగకుండా చూసుకోవడంలో ఈ పరిశోధన ఉపకరిస్తుందని ఈ విషాదంపై అమెరికా దర్యాప్తు నాయకుడు కెప్టెన్ జాసన్ అన్నారు.

## స్మగ్లింగ్ ముఠాల మధ్య కాల్పులు: 8 మంది మృతి



మెక్సికో: మాదక ద్రవ్యాల అక్రమ రవాణా ముఠాల మధ్య జరిగిన కాల్పుల్లో కనీసం ఎనిమిది మంది మరణించిన సంఘటన మెక్సికోలో జరిగింది. జాతీయ ప్రాసిక్యూటర్ కార్యాలయం తెలిపిన వివరాల ప్రకారం.. ఉత్తర మెక్సికన్ రాష్ట్రం చివావాలోని పర్వత ప్రాంతమైన గ్వాచోచిలో కాల్పులు జరిగాయి. ఎనిమిది మృతదేహాలు కనుగొన్నారు. వాటిలో మూడు మృత దేహాలు పూర్తిగా కాలిపోయాయి. అలాగే గాయపడిన ఒక వ్యక్తిని వైద్య చికిత్స కోసం పంపించారు. ఆ ప్రాంతంలో కాలిపోయిన రెండు వ్యాన్‌లను గుర్తించినట్లు అధికారులు తెలిపారు. పర్వత ప్రాంతంలోని అతిపెద్ద పట్టణాలలో గ్వాచోచి ఒకటి. తారాహుమారా జాతి సమూహం ప్రజలు ఇక్కడ ఎక్కువగా ఉంటారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణాలో అత్యంత కిరాతకంగా వ్యవహరించే సినాలోవా సంస్థలో ప్రత్యర్థి వర్గాల మధ్య ఈ కాల్పులు జరిగాయి. బాధితులలో క్రిమినల్‌సంస్థ స్థానిక అధిపతి కూడా ఉన్నారని అధికారులు తెలిపారు. అమెరికాకు డ్రగ్స్ స్మగ్లింగ్ మార్గాలలో తారాహుమారా పర్వత ప్రాంతంఒకటి.మాదకద్రవ్యాల అక్రమ రవాణాతో ముడిపడి ఉన్న హింసతో ఈ ప్రాంతం సంవత్సరాలుగా అతలాకుతలమవుతోంది. కొన్ని వారాల క్రితం, దక్షిణ చివావాలో రెండు ప్రత్యర్థి ముఠాలమధ్య జరిగిన కాల్పుల్లో ఐదుగురు వ్యక్తులు మరణించగా, ఒకరు గాయపడ్డారు. ఈ సందర్భంగా ఏడు వాహనాలను, నాలుగు ఏకే 47 తరహా రైఫిళ్లను, ఒక గ్రెనేడ్‌ను స్వాధీనం చేసుకున్నారని పోలీసులు తెలిపారు. సాయుధ గ్రూపుల మధ్య ఘర్షణ జరిగిందని, అయితే వారిని గుర్తించలేదని కార్యాలయం తెలిపింది. మెక్సికోలోని చియాపాస్‌లో సాయుధ బృందం 14మంది రాష్ట్ర భద్రతా మంత్రిత్వశాఖ ఉద్యోగులను కిడ్నాప్ చేసిన మరుసటి రోజునే గ్వాచోచిలో కాల్పులు జరిగాయి.

## ఫ్రాన్స్‌లో ఆగని నిరసన జ్వాలలు



పారిస్: ట్రాఫిక్ సిగ్నల్ వద్ద 17 ఏళ్ల బాలుడిని పోలీసులు కాల్చి చంపడంపై చెలరేగిన నిరసనలు ఫ్రాన్స్‌లో అశాంతి రేపుతున్నాయి. దేశమంతటా వ్యాపిస్తున్నాయి. నాన్‌టెర్ పట్టణంలో ట్రాఫిక్ సిగ్నల్ వద్ద 17 ఏళ్ల బాలుడు నహెల్‌ను మంగళవారం పోలీసులు కాల్చి చంపారు. ఈ సంఘటనకు సంబంధించి గురించి పోలీసులు మొదట అబద్ధం చెప్పారు. దీనిపై ప్రజలు ఆగ్రహించి నిరసనలకు దిగారు. ఈ నిరసనలు క్రమంగా దేశమంతటా విస్తరిస్తున్నాయి. పారిస్ చుట్టుపక్కల శివార్లలోని పట్టణాలలో, అలాగే నైరుతిలోని టౌలౌస్ నగరంలో, ఉత్తరాన ఉన్న పట్టణాలలో కార్లను తగులబెట్టారు. ప్రభుత్వ భవనాలను తగులబెట్టారు. అమియన్స్, డిజోన్, సెయింట్-ఎటిఎన్నే, లియోన్ నగరాల్లోనూ నిరసనలు జరుగుతున్నాయి. లియోన్ చుట్టుపక్కల, విల్లూర్‌బాన్, వెనిసియక్స్, బ్రోన్‌లలో, మండుతున్న డబ్బాలు, అద్దె స్కూటర్‌లతో చేసిన బారికేడ్‌లను కాల్చినట్లు స్థానిక మీడియా నివేదించింది. పారిస్ వెలుపల గార్జెస్-లేస్-గోనెస్సేలోని టౌన్‌హాల్‌ను తగులమెట్టారు. ఉత్తర ఫ్రాన్స్‌లోని మోన్స్-ఎన్-బరోల్‌లోని టౌన్‌హాల్‌కు కూడా నిప్పంటించారు. అనేకసేవలు పూర్తిగా ధ్వంసమయ్యాయని మేయర్ చెప్పారు. ప్యారిస్ వెలుపల ఉన్న క్లామార్ట్‌లో, ఒక ట్రామ్‌ను కాల్చివేశారు. ట్రాపెస్, జెన్నెవిలియర్స్, మీడాన్‌లతో సహా పారిస్ చుట్టుపక్కల పట్టణాలలో అనేక పోలీసు స్టేషన్‌లపై నిరసనకారులు దాడి చేశారు. బుధవారం రాత్రి పారిస్, చుట్టుపక్కల 2,000మంది పోలీసులను మోహరించారు. నిరసనకారులు పోలీసులపై బాణాసంచా కాల్చారు. రాజధాని వెలుపల ఉన్న నాన్‌టెర్ పట్టణంలో కార్లకు నిప్పు పెట్టారు. ఈ సంక్షోభ నివారణకు దేశాధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ఇప్పటి వరకు కనీసం 150 మందిని పోలీసులు అరెస్టు చేశారని అంతర్గత వ్యవహారాల మంత్రి గెరాల్డ్ దర్మానిన్ తెలిపారు.


భారీగా పెరిగిన గ్యాస్ ధరల నుంచి ఉపశమనం ఇస్తూ
ప్రతి పేద కుటుంబానికి ఏడాదికి
3 గ్యాస్ సిలిండర్లు
ఉచితంగా ఇస్తుంది టిడిపి
భవిష్యత్తుకు గ్యారెంటీ
సంక్షేమం
అభివృద్ధి
ఇది బాబు గ్యారెంటీ
₹.0
₹.0
₹.0
₹1200